PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 350 | విజయవాడ, మంగళవారం 23 జులై 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 23 July 2024 | Rs

నీట్ పేపర్ లీక్‌పై దద్దరిల్లిన పార్లమెంటు

- ప్రతిపక్షాల నినాదాల హోరు

7

అగ్రస్థానంపై హర్మన్‌ప్రీత్ సేన చూపు

- నేడు నేపాల్ మహిళలతో చివరి లీగ్ మ్యాచ్
- రాత్రి 7.00గం॥లకు

8

వృద్ధి రేటు నేల చూపులు

- 2024-25లో 1.7 శాతం మేర తగ్గొచ్చు
- బహిరంగంగా అంగీకరించిన కేంద్రం
- ధరల పెరుగుదలపై అశక్తత
- వ్యవసాయ రంగం కార్పొరేటీకరణకు సంకేతాలు
- భారీగా పెరిగిన విదేశీ రుణం
- కేంద్ర ఆర్థిక సర్వే వెల్లడి



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వృద్ధి రేటు 1.2 నుండి 1.7 శాతం దాకా తగ్గొచ్చని కేంద్ర ప్రభుత్వం బాహాటంగా అంగీకరించింది. గడచిన ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతంగా ఉన్న స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)వృద్ధి రేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం నుంచి 7 శాతం మధ్య ఉండొచ్చనికేంద్ర ఆర్థిక సర్వే అంచనా వేసింది. 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఈ సర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో ఆహార ఉత్పత్తుల ధరలు విపరీతంగా పెరిగిన మాట నిజమేనని సర్వే డేటా స్పష్టం చేస్తోంది. 2023-24లో ఆహార ఉత్పత్తుల ధరలు 6.6 శాతం నుంచి 7.5 శాతానికి పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ విదేశీ రుణం 62,401 కోట్ల డాలర్ల నుంచి 66,380 కోట్ల డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం భారత విదేశీ అప్పులు జిడిపిలో 18.7 శాతానికి పెరిగాయని సర్వే తేల్చింది. . దేశ ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేసే ఈ సర్వే, వ్యవసాయ రంగం కార్పొరేటీకరణకు ప్రభుత్వం మొండిగా ముందుకెళ్తుందన్న సంకేతాలిచ్చింది. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు గత అయిదేళ్లలో సగటున 4.18 శాతం వృద్ధి రేట్లు మాత్రమే సాధించింది. సేవల రంగం పరిస్థితి కూడా ఏమంత మెరుగ్గా లేదు.

ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశపెట్టిన అనంతరం కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్ మీడియాతో మాట్లాడుతూ, భారత ఆర్థిక వ్యవస్థ కోలుకుంటూ, ఒక క్రమ పద్ధతిలో విస్తరిస్తోందని అన్నారు. వ్యవసాయ రంగంలో పెద్ద గంతు వేసేందుకు సంస్కరణలు తప్పనిసరి అన్నారు. ఆయన మాటలను బట్టి చూస్తుంటే గతంలో రైతుల పోరాటం ఫలితంగా వెనక్కి తీసుకున్న మూడు నల్ల చట్టాలను మరో రూపంలో తీసుకొచ్చే ప్రమాదం లేకపోలేదు. కీలకమైన ఉద్యోగ కల్పన విషయంలో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకునే యత్నం చేస్తోంది. ప్రైవేట్ రంగంలో పెట్టుబడులు పెంచడం ద్వారా ఉపాధికి మెరుగైన అవకాశాలు ఏర్పడతాయని సర్వే పాత పాటే పాడింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగతా తొమ్మిది మాసాల కాలానికి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. పద్దెనిమిదో లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మెజార్టీ కోల్పోయి ఎన్డీయే మిత్రులపై ఆధారపడిన మోడీ 3.0 ప్రభుత్వ విధానాల దశ, దిశను నిర్దేశించే ఈ ఆర్థిక సర్వే కార్పొరేట్ అనుకూల విధానాలను ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పింది.

సర్వే ఇంకా ఏం చెప్పిందంటే...

ఈ సంవత్సరం సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున పంటలు బాగా పండుతాయని, గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని తెలిపింది. ప్రభుత్వం అనుసరిస్తున్న ధరల స్థిరీకరణ విధానం కారణంగా ద్రవ్యోల్బణం అదుపులో ఉంటుందని చెప్పుకొచ్చింది. కార్పొరేట్ సంస్థల ఆర్థిక పరిస్థితి బాగుందని, కాబట్టి ప్రైవేటు పెట్టుబడులు పెరుగుతాయని అంచనా వేసింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, పంట నష్టాల కారణంగా గత రెండు సంవత్సరాలలో ఆహార ధరలు పెరిగాయని తెలిపింది. చైనా నుంచి భారత్‌లోకి విదేశీ సంస్థాగత పెట్టుబడులు పెరుగుతున్నందున దేశీయ ఎగుమతులు వృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని, ఫలితంగా అంతర్జాతీయ సరఫరాల వ్యవస్థలో మనకు మరిన్ని అవకాశాలు మిగతా 7లో

నేడు కేంద్ర బడ్జెట్

- ఎపి వైపు చూసేనా?
- ఆంధ్ర ప్రజల ఆశలు నెరవేరేనా?

7

కనీస చెల్లింపులూ కష్టమే

ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోండి

- ప్రభుత్వానికి సహకరించండి
- ఉభయ సభలనుద్దేశించి ప్రసంగిస్తూ గవర్నర్
- హోదా, విభజన హామీల ఊసేలేదు
- ప్రస్తావనకు నోచుకోని విశాఖ ఉక్కు, పోలవరం నిర్వాసితులు
- వైసిపి సభ్యుల వాకౌట్

ఉభయ సభల సంయుక్త సమావేశానికి హాజరైన గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు నమస్కరిస్తున్న సిఎం, సభ్యులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ఆదాయం తగ్గడం వల్ల అత్యవసరమైన కనీస చెల్లింపులు చేయడం కూడా కష్టంగా మారిందని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. 16వ అసెంబ్లీ రెండో సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభల సంయుక్త సమావేశంలో గవర్నర్ ప్రసంగిస్తూ రాష్ట్ర ఆర్థికస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'ప్రస్తుతమున్న ఆందోళనకరమైన ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని, రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వానికి సహకరించాలి'. అని ఆయన రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పునర్‌నిర్మాణ ప్రక్రియ కూడా చాల్లా కష్టతరమైందని ఆయన చెప్పారు. అదే సమయంలో రాష్ట్రం ఆర్థికంగా కోలుకోవడానికి అత్యవసరమైన ప్రత్యేకహోదా అంశాని, విభజన హామీల అమలును తన ప్రసంగంలో గవర్నర్ ప్రస్తావించలేదు. దీర్ఘ కాలంగా రాష్ట్ర ప్రజానీకం ఆందోళన చేస్తున్న విశాఖ ఉక్కు, పోలవరం నిర్వాసితుల పునరావాసం తదితర సమస్యలు కూడా గవర్నర్ ప్రసంగంలో చోటుచేసుకోలేదు. అంతకుముందు గవర్నర్‌కు అసెంబ్లీ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, స్పీకర్ చింతకాయల అయ్యనపాత్రుడు సాదరంగా స్వాగతం పలికారు. ప్రధాన ద్వారం నుండి అసెంబ్లీలోకి తీసుకెళ్లారు. అనంతరం ఉభయలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. ఈ సమయంలో వైసిపి సభ్యులు జగన్మోహన్‌రెడ్డి తదితరులు లేని వుయ్‌వాంట్ జస్టిస్, రాక్షస రాజ్యం పోవాలంటూ అంటూ నినాదాలు చేశారు. గవర్నర్ ప్రసంగ కాపీలను చించి విసిరేసి నినాదాలు చేసుకుంటూ బయటకు వెళ్లిపోయారు. నిరసనలు, అరుపులు, కేకల మధ్యనే గవర్నర్ ప్రసంగాన్ని కొనసాగించారు. సహజ వనరులు, మానవ విలువల వ్యవస్థను భారీగా కోల్పోవడానికి దారితీసిన ఐదేళ్ల పాలన తీవ్ర విధ్వంసం 'నిజంగా పునర్నిర్మాణ ప్రక్రియను కష్టతరం చేస్తోంది' అని గవర్నర్ అన్నారు. పూర్తి నష్టాన్ని అంచనా వేయడం, వనరుల సమీకరణ, అభివృద్ధి కోసం ప్రణాళిక రూపొందించడం చాలా క్లిష్టమైన పనని తెలిపారు.

. గత ఐదేళ్లలో మొత్తం అప్పులు రెట్టింపుకంటే మించిపోయాయని వివరించారు. 2019-24 మధ్య పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రజలు భయాందోళనలకు గురయ్యారని, జీవించే స్వేచ్ఛనూ కోల్పోయారని, పాలన ప్రతీకార రాజకీయాలు రాష్ట్ర శ్రేయస్సును దెబ్బతీశాయని చెప్పారు. రాష్ట్రంలో రాజ్యాంగపరమైన విచ్ఛిన్నం జరిగిందా అనే అంశంపై విచారణ జరిపించాలని హైకోర్టు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఎపి బ్రాండ్ దెబ్బతిని చెప్పుకోదగ్గ కంపెనీలు పెట్టుబడులు పెట్టలేదని వివరించారు. చెక్స్ అండ్ బ్యాలెన్స్ దెబ్బతినడం వల్ల పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. చేసిన పనులకు బిల్లుల చెల్లింపు కోసం 25వేల కేసులు దాఖలు అయ్యాయని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావాన్ని చూపిందని చెప్పారు. గత ఐదేళ్లలో నీటి పారుదల ప్రాజెక్టులు, కొత్త పరిశ్రమలు, రోడ్లు, భవనాలు, ఆసుపత్రులు, తాగునీటికి సంబంధించి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చేపట్టలేదని తెలిపారు. ఇంధన రంగంలో చేసుకున్న ఒప్పందాలనూ రద్దు చేశారని చెప్పారు. ఈ రంగంలో రూ.1.29 లక్షల కోట్ల భారీ నష్టం ఏర్పడిందని వివరించారు. విధ్వంసకర విధానాలతో యువత మత్తు పదార్థాలకు బానిసలు అయ్యారని, మాదక ద్రవ్యాల ముప్పు ఏర్పడిందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, వ్యవస్థల వైఫల్యంపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని, దీనిలో భాగంగానే ప్రభుత్వశ్వేతపత్రాలు విడుదల చేస్తోందని చెప్పారు.

పోలవరం పూర్తి

ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరాన్ని పూర్తి చేయడమనేది అత్యంత ప్రాముఖ్యమని, గతంలో ఈప్రాజెక్టు పూర్తిగా పట్టాలు తప్పిందని, రివర్స్ టెండరింగ్ ప్రవేశపెట్టి అంగీకరించిన కాంట్రాక్టులను రద్దు చేయడం వల్ల ప్రాజెక్టు నష్టం వాటిల్లిందని తెలిపారు. అలాగే నదులను అనుసంధానం చేసి, ప్రతి ఎకరం భూమికి నీటిని అందించాలనే ప్రభుత్వ భావనకు తీవ్ర నష్టం వాటిల్లిందని మిగతా 7లో

ప్రజల ఆకాంక్షలపై నీళ్లు చల్లింది

- గవర్నర్ ప్రసంగంపై సిపిఎం

స్పష్టత లేని గవర్నరు ప్రసంగం

- పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్, ఐవి

50 రోజుల్లోనే అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం : జగన్

• లోపలి పేజీలో..•

పెరుగుతున్న ముంపు

- గోదావరి ఉగ్రరూపం
- భద్రాచలం వద్ద 2వ, ధవళేశ్వరం వద్ద 1వ ప్రమాద హెచ్చరిక
- వణికిపోతున్న పోలవరం విలీన మండలాల ప్రజలు
- లంక గ్రామాలను తాకుతున్న వరద నీరు

రాజమండ్రిలో పునరావాస కేంద్రాలకు పడవలపై వస్తున్న బ్రిడ్జిలంక వాసులు

ప్రజాశక్తి- యంత్రాంగం

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడం, ఉప నదులు పొంగిపొర్లుతుండడంతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. దీంతో, ముంపు పెరుగుతుండడంతో పోలవరం విలీన మండలాల ప్రజలు వణికిపోతున్నారు. తమ సొంత ఖర్చులతో సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలిపోతున్నారు. ఎత్తైన ప్రాంతాల్లో తాత్కాలిక నివాసాలను ఏర్పాటు చేసుకొని తలదాచుకుంటున్నారు. తమకు నిత్యావసరాలు, తార్పాలిన్లు వంటి సహాయం ప్రభుత్వం నుంచి అందడం లేదని ఆవేదన చెందుతున్నారు. భద్రాచలం వద్ద సోమవారం రాత్రి తొమ్మిది గంటలకు 49.70 అడుగుల నీటిమట్టం నమోదైంది. మధ్యాహ్నం రెండు గంటలకు 48 అడుగులకు నీటిమట్టం చేరుకోవడంతో అధికారులు 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. అక్కడి నుంచి దిగువకు 11.87 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం కొనసాగుతోంది. పైనుంచి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో బుధవారం ఉదయం మూడో ప్రమాద హెచ్చరిక (53 అడుగులు) జారీ చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ వద్ద బ్యారేజీ వద్ద 13.30 అడుగుల నీటిమట్టం నమోదైంది. ఇక్కడ మొదటి ప్రమాద మిగతా 7లో

ఈ ఏడాదికి ఇంతే...!

- కొత్త పథకాలకు అవకాశం లేదు
- ఇప్పటికే చిన్నాభిన్నమైన వ్యవస్థ
- ఆర్థికశాఖపై సిద్ధమైన నివేదిక
- బుధ లేదా గురువారాల్లో సభ ముందుకు

2

తక్షణమే ఆపండి!

- యుపి, ఉత్తరాఖండ్ విద్వేష ఉత్తర్వులపై సుప్రీంకోర్టు నిషేధం
- స్వాగతించిన సిపిఎం

న్యూఢిల్లీ : కన్వర్ యాత్ర నేపథ్యంగా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని బిజెపి ప్రభుత్వాలు జారీ చేసిన విద్వేష ఉత్తర్వులను సుప్రీంకోర్టు సోమవారం నిషేధించింది. కన్వర్‌యాత్ర మార్గంలో ఆహార పదార్థాల దుకాణదారులు, ఉద్యోగులు తమ పేర్లు, ఇతర గుర్తింపు వివరాలు ప్రముఖంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఉత్తర్వులను సోమవారం రద్దు చేసిన జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టీలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం, కన్వర్ యాత్ర సాగే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. ఇలాంటి విద్వేష ఉత్తర్వులను అమలు చేస్తే సుమోటోగా విచారణ చేస్తామని స్పష్టం చేసింది. కన్వర్ యాత్ర సాగే మార్గంలో తినుబండారాల స్టాళ్లు, వ్యాపారులు, కూరగాయలు అమ్మేవారు, దాబా మిగతా 7లో

26 వరకే అసెంబ్లీ

- బిఎసి నిర్ణయం
- వైసిపి గైర్హాజరు

బిఎసి సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, వివిధ శాఖల మంత్రులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభా సమావేశాలను ఈ నెల 26వ తేది వరకు నిర్వహించాలని బిజినెస్ అడ్వయిజరీ కమిటి(బిఎసి) నిర్ణయించింది. స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధ్యక్షతన ఆయన ఛాంబర్‌లో సోమవారం జరిగిన ఈ సమావేశానికి వైసిపి గైర్హాజర య్యింది. ఈ సమావేశంలో ఐదు రోజుల పాటు (26వ తేది) వరకు సభను నిర్వహించాలని నిర్ణయించారు. సభలో ఏయే అంశాలు చర్చించాలి, ఏ బిల్లులు ప్రవేశపెట్టాలన్న అంశంపై చర్చిం చారు. మంగళవారం నాడు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ప్రారంభం కానుంది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తూ ఉపసంహరణ బిల్లును కూడా ప్రభుత్వం మంగళవారం నాడే సభలో ప్రవేశ పెట్టనుంది. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు, ఎక్సైజ్ విధానం, రాష్ట్ర అప్పులు - ఆర్థిక స్థితికి సంబంధించి శ్వేతపత్రాలను ఆ తరువాత రోజుల్లో ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఆరోగ్య యూనివర్శిటీ పేరుమార్పు బిల్లుకూడా సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జనసేన నుండి నాదేండ్ల మనోహర్, బిజెపి నుండి విష్ణుకుమార్ రాజు హాజరయ్యారు. సమావేశానంతరం మీడియాతో మాట్లాడిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు వచ్చే సమావేశాలనాటికి కొత్తగా అసెంబ్లీకి ఎన్నికైన ఎమ్మెల్యేలకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. సభా నిర్వహణ కోసం నలుగురు ప్యానల్ స్పీకర్లను నియమించనున్నట్లు చెప్పారు. అమరావతి లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవనాలు 80 శాతం పూర్తయ్యాయని, తొమ్మిది నెలల్లో అవి అందుబాటులోకి వస్తాయని అన్నారు.

మండలిలో ప్రతిపక్షనేతగా లేళ్ల అప్పిరెడ్డి



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనమండలిలో ప్రతిపక్షనేతగా లేళ్ల అప్పిరెడ్డిని నియమించారు. ఈ మేరకు ఎపి లెజిస్లేటివ్ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ఆదివారం నుండే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. శాసనమండలిలో మొత్తం 53 మంది సభ్యులకు గానూ వైసిపికి 41 మంది సభ్యులు వున్నారు. టిడిపికి తొమ్మిది మంది, పిడిఎఫ్‌కు ఇద్దరు, జనసేనకు ఒకరు ఎమ్మెల్సీలుగా వున్నారు. మూడు స్థానాలు ఖాళీగా వున్నాయి. అసెంబ్లీలో 175 స్థానాలకుగానూ 164 స్థానాలతో బలంగా వున్న టిడిపి కూటమి ప్రభుత్వం శాసనమండలికి వచ్చేసరికి బిల్లులు ముందుకు వెళ్లాలంటే వైసిపి మద్దతు కీలకం కానుంది. ప్రస్తుతం మండలి ఛైర్మన్‌గా కూడా వైసిపికి చెందిన మోషేన్‌రాజు వున్నారు. ఈ నేపథ్యంలో లేళ్ల అప్పిరెడ్డిని మండలిలో ప్రతిపక్షనేతగా ఆ పార్టీ ఎన్నుకోవడం చర్చనీయాంశమైంది.

మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో కీలక రికార్డులు దగ్ధం

- పెద్దిరెడ్డి హస్తం ఉందన్న అనుమానాలు
- సిఎం సీరియస్, విచారణకు ఆదేశం
- ప్రత్యేక హెలికాప్టర్‌లో సంఘటన స్థలానికి డిజిపి, సిఐడి చీఫ్
- యాక్సిడెంట్ కాదు... ఇన్సిడెంట్ అని వ్యాఖ్య

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నికి ఆహుతైన రికార్డులు

ప్రజాశక్తి- మదనపల్లె అర్బన్, అమరావతి బ్యూరో

అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో భూములకు సంబంధించిన కీలక రికార్డులు దగ్ధమయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి ఈ సంఘటన జరిగింది. విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి రికార్డులకు వ్యాపించినట్లు ఉద్యోగులు చెబుతున్నారు. వైసిపికి చెందిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి ప్రమేయం ఈ వ్యవహారంలో ఉందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ దిశలో అనుమానాలు వ్యక్తం చేయగా, పెద్దిరెడ్డిపైనే తమకు అనుమానం ఉందని రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించారు. చుక్కల భూములు, నిషేధిత భూములు, అసైన్డ్ భూములు 986 ఎకరాలు ఆక్రమించినట్లు పెద్దిరెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఆ రికార్డులున్న సెక్షన్‌లోని ఈ సంఘటన చోటుచేసుకోవడం, ఆదవారమైనా కొందరు ఉద్యోగులు రాత్రి పొద్దుపోయేంత వరకు పనిచేయడం, సంఘటన జరిగిన తరవాత కూడా ఉన్నతాధికారులకు తెలియచేయకపోవడంతోఅనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూతన సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించడానికి కొన్ని గంటల ముందు మంటలు చెలరేగి, రికార్డులు తగలబడటం గమనార్హం. ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నా సోమవారం నాడు ఈవిషయమై రెండుసార్లు సమీక్షించారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు. డిజిపి ద్వారకా తిరుమలరావుతో సమావేశమయ్యారు. తక్షణమే మదనపల్లికి వెళ్లాలని ఆదేశించారు. దీంతో సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌తో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆయన మదనపల్లికి చేరుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిజిపి 'ఇది యాక్సిడెంట్ కాదు... ఇన్సిడెంట్' మిగతా 7లో

ప్రమాణ స్వీకారం చేస్తున్న సి రామచంద్రయ్య, పి హరిప్రసాద్

ఇద్దరు ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన సి రామచంద్రయ్య, పి హరిప్రసాద్‌తో శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తన కార్యాలయంలో సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారికి అభినందనలు తెలుపుతూ శాసన పరిషత్తు నియమ నిబంధనల పుస్తకాలను నూతన ఎమ్మెల్సీలకు ఛైర్మన్ అందజేశారు. సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర కార్యక్రమం నిర్వహించగా, శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనూరాధ, జాయింట్ సెక్రటరీ ఎం విజయరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జనసేన డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా 'నాదెండ్ల'

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనసభలో జనసేన పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సోమవారం ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అసెంబ్లీ స్పీకరుకు ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ సమాచారం అందించారు. అదే విధంగా పార్టీ చీఫ్ విప్‌గా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, కోశాధికారిగా భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, కార్యదర్శులుగా విశాఖ దక్షిణ ఎమ్మెల్యే చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌ను నియమించినట్లు జనసేన పార్టీ అధ్యక్షులకు రాజకీయ కార్యదర్శి పి హరి ప్రసాద్ తెలిపారు.

కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-గుత్తి (అనంతపురం)

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అనంతపురం జిల్లా గుత్తి మండలంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... ఊబిచర్ల గ్రామానికి చెందిన కాయల నారాయణ స్వామి (48) తొమ్మిది ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వేరుశనగ, ఇతర పంటలను సాగు చేస్తున్నారు. సాగు నిమిత్తం రూ. ఎనిమిది లక్షలు అప్పులు చేశారు. వర్షాభావం, చీడపీడల ద్వారా పంటలు దక్కకపోవడంతో అప్పుల భారం అధికమైంది. అప్పులు తీర్చే దారిలేక తన ఇంట్లోనే ఇంటి పైకప్పుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించి, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరుచోట్ల ఇద్దరు విద్యార్థినులు అదృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ, జంగారెడ్డిగూడెం టౌన్

ఇద్దరు విద్యార్థినిలు సోమవారం అదృశ్యమయ్యారు. కృష్ణా జిల్లాలో ఒకరు, ఏలూరు జిల్లాలో మరొకరి ఆచూకీ లభ్యం కాలేదు. పోలీసుల వివరాల మేరకు... కృష్ణా జిల్లా గుడివాడలో ఓ ప్రయివేట్ ఒకేషనల్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని స్థానికంగా ఉండే ఎస్‌సి హాస్టల్‌లో ఉంటున్నారు. ఆదివారం అర్థరాత్రి హాస్టల్ నుంచి బయటకు వచ్చిన విద్యార్థిని తిరిగి లోపలికి వెళ్లలేదు. తోటివారు విద్యార్థిని కోసం గాలించారు. ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు వార్డెన్ ఫిర్యాదు చేశారు. ఏలూరు జిల్లా కొయ్యలగూడెంకు చెందిన విద్యార్థి ఇంటర్ పూర్తయిన తర్వాత స్థానికంగా ఓ కంప్యూటర్ సెంటర్‌లో చేరారు. శనివారం సాయంత్రం కిరాణ షాపుకు వెళ్లొస్తానని తల్లిదండ్రులతో చెప్పి బయటకు వెళ్లిన విద్యార్థిని తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబసభ్యులు చుట్టుపక్కలా, బంధువుల ఇళ్ల వద్ద తల్లిదండ్రులు వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ జ్యోతిబసు తెలిపారు.

ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు

- ట్రాన్స్‌కో జెఎమ్‌డి కీర్తి

ప్రజాశక్తి-అమరావతి బూరో

ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి కృషి చేస్తానని ట్రాన్స్‌కో జెఎమ్‌డి కీర్తి చేకూరి అన్నారు. ట్రాన్స్‌కో జెఎమ్‌డిగా విజయవాడలోని విద్యుత్‌సౌదలో సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ట్రాన్స్‌కో సిఎమ్‌డి కె విజయానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు విద్యుత్ సరఫరాలో సిబ్బంది జవాబుదారీగా ఉండేలా, మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తామని అన్నారు.

అనేక సవాళ్లు, సమస్యలు

- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి
- డొక్కా సీతమ్మ క్యాంటీన్ ఏర్పాటు
- టిడిపి కూటమి సమావేశంలో సిఎం చంద్రబాబు

అసెంబ్లీ సమావేశ మందిరంలో టిడిపి కూటమి ఎమ్మెల్యేలనుద్దేశించి మాట్లాడుతున్న చంద్రబాబు, చిత్రంలో పవన్‌కల్యాణ్ తదితరులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'మన ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు, సమస్యలు ఉన్నాయి, అవన్నీ పరిష్కరించుకుంటూ సంక్షేమం, అభివృద్ధి అందించాలి. ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకుని అధికారం మన చేతిలో పెట్టారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేలా పాలన అందించాలి, నడుచుకోవాలి. మనది ప్రజాప్రభుత్వం. డాబు దర్పం అహంకారం వద్దు, సింపుల్‌గా ఉందాం. ప్రజలతో కలిసి పనిచేద్దాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అసెంబ్లీలోని సమావేశ మందిరంలో టిడిపి కూటమి ఎమ్మెల్యేల సమావేశం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి సత్యకుమార్‌తో కలిసి నిర్వహించారు. అసెంబ్లీలో జరిగే ప్రశ్నోత్తరాల సమయాన్ని ఎమ్మెల్యేలంతా సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు ఈ సందర్భంగా అన్నారు. ఎమ్మెల్యేల నుంచి ప్రభుత్వానికి సూచనలు రావాలని, క్షేత్రస్థాయి పరిస్థితులు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో చాలా గట్టిగా ఉంటానని, ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానం లేదని అన్నారు. మనవైపు నుంచి ఎవరైనా చిన్న తప్పు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతినేలా ఎవరూ వ్యవహరించొద్దన్నారు. ఎవరి సెంటిమెంట్ దెబ్బతినకుండా మూడు పార్టీల ఎమ్మెల్యేలు, నేతలు ఈ విషయంలో స్పష్టంగా ఉండాలని సూచించారు. నెల రోజుల పాలనలోనే సంక్షేమ పథకాలు ప్రారంభించామని, చేసిన పనులు ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రతినెలా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు పింఛన్ల పంపిణీలో పాల్గొనాలని చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కోరినట్లుగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రోడ్లు దారుణంగా ఉన్నాయని, పెద్దయెత్తున మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పాత గుంతలు పూడ్చే పనిచేపట్టాల్సిన అవసరం ఉందని, దీనికి రూ.250 కోట్ల నుంచి రూ.300 కోట్ల ఖర్చు అవుతుందని అన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే దీనిపై దృష్టిపెడతామని తెలిపారు. ఢిల్లీ పర్యటనలో రాష్ట్ర పరిస్థితులు కేంద్రానికి వివరించామని, రాష్ట్రానికి సాయం చేసే విషయంలో వాళ్లు సానుకూలంగా ఉన్నారని వెల్లడించారు. నా కోసం ట్రాఫిక్‌ను ఆపొద్దని అధికారులకు చెప్పానని, మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా ఇది పాటించాలని ఆదేశించారు. సైరన్లు, భారీ కాన్వాయ్‌ల హడావుడితో ప్రజలకు అసౌకర్యం కలగకూడదని తెలిపారు.

ప్రభుత్వ వ్యవస్థలు నాశనం

గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తిగా నాశనం చేసిందని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్యం అనేది లేకుండా పాలన చేశారని, పవన్ కల్యాణ్ విశాఖ వెళితే అక్కడ అడ్డుకున్నారని గుర్తు చేశారు. అక్రమంగా తనను జైల్లో పెట్టిన సందర్భంలో పరామర్శకు వస్తుంటే అడ్డుకున్నారని చెప్పారు. ప్రతిపక్షనేతగా తాను ఎక్కడికి వెళితే అక్కడ ఆటంకాలు సృష్టించారని పేర్కొన్నారు. ఆర్థికశాఖ పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, ఏ రాష్ట్రంలోనూ ఈ పరిస్థితి ఉండదని చెప్పారు. జగన్ చేసినట్లు మనం చేయకూడదన్నారు. వాళ్లు రాష్ట్రాన్ని దోచుకోవడానికి వచ్చి దోచుకుని వెళ్లిపోయారని ఆరోపించారు. మనం రాష్ట్రాన్ని నిలబెట్టడానికి, ప్రజలకు మంచి చేయడానికి వచ్చామన్నారు. తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిద్దామని, రాజకీయ కక్ష సాధింపులు వద్దన్నారు. కక్ష సాధింపు చర్యలకు దిగాలనుకుంటే తానే ముందు బాధితుడినని చెప్పారు. 53 రోజులు జైల్లో ఉన్న తనకెంత బాధ ఉండాలని అన్నారు. వివేకా హత్యపై ఎన్ని డ్రామాలు ఆడారో చూశామని తెలిపారు. మదనపల్లి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అసైన్డ్ భూములు, 22ఎ భూముల వివరాలు తగలబడ్డాయని, దీనిని అగ్ని ప్రమాదం అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

పాత ధరకే ఇసుక

- సవరించాలని చర్చ
- ఇసుక జోలికెళ్లొద్దని చంద్రబాబు హెచ్చరిక

'ఇసుక ఉచితం అంటున్నాం, కానీ గతంలో అయిన ఖర్చే అవుతోంది. వైసిపి హయాంలో దొరికిన ధరకే ఇంచుమించుగా ఇప్పుడు కూడా ఇసుక దొరుకుతోంది. ఇసుక బుక్ చేసుకున్నవారికి ఇంటికి చేరేలోపు పాత రేటుకే వస్తుంది. ఈ అంశంపై ప్రజలు అసంతృప్తిలో ఉన్నారు. ఉచిత ఇసుక విధానంపై సమీక్ష నిర్వహించాలి' అని గోదావరి జిల్లాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు టిడిపి కూటమి సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొచ్చారు. ఇసుక ధరలు తగ్గించేలా చూడాలని సిఎంను కోరారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌రావుతో పాటు పలువురు ఈ ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇసుక రీచ్‌లను ఇంకా తెరవలేదన్నారు. స్టాక్ యార్డులలో ఉన్న ఇసుకనే అందిస్తున్నామని, వీటికి రవాణా ఖర్చులు, సీనరేజ్ ఖర్చులు మాత్రమే వసూలు చేస్తున్నారని చెప్పారు. ఇసుక రీచ్‌లు తెరుచుకున్న తరువాత ధరలు తగ్గుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాలసీ కంటే మెరుగైన పాలసీ రూపొందిస్తామని, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలందరూ సలహాలు, సూచనలు ఇవ్వాలని, వచ్చిన అంశాలను బట్టి మార్పులు చేద్దామని అన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు ఇసుక అంశంలో చేతులు పెట్టొద్దని ఆదేశించారు. ఈ అంశంపై చిన్న విమర్శ కూడా రాకూండా ఉండాలని, ఎవరు వేలు పెట్టినా అంగీకరించేది లేదని హెచ్చరించారు. ఉచిత ఇసుక ఇస్తున్నామని, దీనిని సక్రమంగా అమలయ్యేలా చూడాలని చెప్పారు. వర్షాలు, వరదలపై ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ప్రాంతాల్లో పర్యటించాలని తెలిపారు. అవసరమైతే అసెంబ్లీలో వరదలపై చర్చ జరుపుతామని చెప్పారు. వినుకొండలో జరిగిన రషీద్ హత్యపై చంద్రబాబు ప్రస్తావించగా.. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యకు జగన్ రాజకీయ రంగు పులిమారని, దీనిని అందరూ ఖండించాలని అన్నారు. శాంతి భద్రతలు, రాష్ట్రాభివృద్ధి విషయాల్లో చంద్రబాబు తీసుకునే నిర్ణయాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని పవన్ అన్నారు. మూడు పార్టీల మధ్య సమన్వయంపై మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు.

ఈ ఏడాదికి ఇంతే...!

- కొత్త పథకాలకు అవకాశం లేదు
- ఇప్పటికే చిన్నాభిన్నమైన వ్యవస్థ
- ఆర్థికశాఖపై సిద్ధమైన నివేదిక
- బుధ లేదా గురువారాల్లో సభ ముందుకు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

సామాజిక పెన్షన్లను ఇప్పటికే పెంచినందున ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్త సంక్షేమ పథకాలకు అవకాశం లేదని ఆర్థికశాఖ తేల్చిచెప్పినట్లు తెలిసింది. ఆర్థిక వ్యవహారాలపై శ్వేతపత్రాన్ని రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో ఈ మేరకు రూపొందించిన నివేదికను ఆ శాఖ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందచేసినట్లు సమాచారం. దీనిని పరిశీలించిన ముఖ్యమంత్రి బుధ లేదా గురువారాల్లో శాసనసభలో శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం 2024-25 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా చేయాల్సిన వివిధ రకాల చెల్లింపులు రాష్ట్ర సొంత ఆదాయంలో 119.3 శాతానికి చేరినట్లు ఈ నివేదికలో అధికారులు పేర్కొన్నారు. తప్పనిసరిగా చేయాల్సిన ఖర్చులు, ఆదాయం మధ్య అంతరం 19,107 కోట్లరూపాయలుగా ఉందని, వివిధ రకాల బకాయిలను కూడా కలుపుకుంటే వనరుల మధ్య అంతరం 1.53 లక్షల రూపాయలకు చేరుతుందని నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మెరుగైన పెన్షన్ల విధానాన్ని అమలులోకి తెచ్చిన నేపథ్యంలో 2024-25 సంవంత్సరంలో మరిన్ని కొత్త పథకాల అమలుకు ఆర్థికంగా అవకాశం లేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమై పోవడమే ఈ పరిస్థితికి కారణమని అధికారులు తేల్చినట్లు సమాచారం. జీతాలు, పెన్షన్లు, పవర్ సబ్సిడి, పిడిఎస్ సబ్సిడీ, సామాజిక పెన్షన్లకు అవసరమైన నిధులను సర్దుబాటు చేయడం కూడా ప్రభుత్వానికి సవాల్‌గా మారే ప్రమాదం ఉందని నివేదికలో హెచ్చరించినట్లు తెలిసింది.

అత్యధిక పన్నుల కారణంగా ప్రజలపై భారం పెరిగి ద్రవ్యోల్బణానికి కారణమైందని ఆ నివేదికలో ఆర్థికశాఖ పేర్కొంది. 2014 నుంచి 2019 మధ్య కాలంలో 4.5 శాతంగా సగటు ద్రవ్యోల్బణం ఉండగా, గడచిన ఐదేళ్ల కాలంలో ఇది 6.2 శాతానికి పెరిగినట్లు అధికారులు తేల్చారు.

పెరిగిన భారాలు...

దాదాపు అన్ని రంగాల్లోనూ పన్నుల భారం పెరిగినట్లు నివేదికలో అధికారులు పేర్కొన్నట్లు తెలిసింది. తెలుగుదేశం పాలనలో విద్యుత్ యూనిట్‌కు రూ. 5.15గా ఉండగా, గడచిన ఐదేళ్లలో 6.5 కు పెరిగిందని, పరిశ్రమలకు నీటి ఛార్జీలు కిలో లీటర్‌కు 40 నుంచి 50 పైసలుగా ఉండగా, తరువాత రూ1.20 కు పెంచారని పేర్కొన్నారు. ఇసుక, ఆర్టీసీ బస్సు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ వంటి ధరలు కూడా భారీగా పెంచేసారని వివరించారు.

అప్పుల్లో ఇంధన రంగం

కీలకమైన ఇంధన రంగం కూడా అప్పుల ఊబిలో చిక్కుకుపోయిందని నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. 2014-19 మధ్య కాలంలో ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు 9,735 కోట్ల వరకు ఉండగా, తరువాత ఐదేళ్లలో ఈ బకాయిలు 34,267 కోట్లకు చేరుకున్నట్లు అధికారులు పేర్కొన్నట్లు తెలిసింది.

ఆదాయానికి మించి ఖర్చులు

2019-20 నుంచి ఇప్పటివరకు ప్రతియేటా ఆదాయం కన్నా వ్యయం ఎంతో అధికంగా ఉందని నివేదికలో పేర్కొనడం గమనార్హం. 2023-24లో కూడారూ 1.39 లక్షల కోట్లు ఆదాయం రాగా, వ్యయం మాత్రం 1.99 లక్షల కోట్లకు చేరిందని, అందుకే 60 వేల కోట్ల వరకు లోటు ఏర్పడిందని అందులో పేర్కొన్నారు.

పెట్టుబడి వ్యయం ఎక్కడ?

కీలక రంగాల్లో పెట్టుబడి వ్యయంలోనూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించదని నివేదికలో పొందుపరిచినట్లు తెలిసింది. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం 61 వేల కోట్ల వరకు పెట్టుబడి వ్యయం చేయగా, గడచిన ఐదేళ్లలో కేవలం 24 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు ఆ నివేదికలో వివరించారు.అన్ని కీలక రంగాలూ నిర్వీర్యమయ్యాయని పేర్కొన్నట్లు సమాచారం, మౌళికాభివృద్ధికి సంబంధించి విమానాశ్రయాలు, రోడ్లు, ఓడరేవులు, విద్యుత్ రంగాలతోపాటు, పరిశ్రమలు, సంక్షేమం, అమరావతి రాజధాని, నీటి పారుదల పథకాలు వంటి రంగాలు నిస్తేజం కావడంతో ఆర్థిక పురోగతి జరగలేదని ఆ నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది.

మూడు గేట్లు ద్వారా తుంగభద్ర నుంచి దిగవకు విడుదల అయిన వరద నీరు

శ్రీశైలానికి పోటెత్తుతున్న వరద

ప్రజాశక్తి -శ్రీశైలం ప్రాజెక్టు, రాయదుర్గం

కృష్ణ పరివాహక ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయాలకు భారీగా వరద నీటి ఉధృతి పోటెత్తింది. సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి ఎగువ జూరాల నుండి 1,74,717 క్యూసెక్కుల నీరు వచ్చి చేరింది. జలాశయం నీటి మట్టం క్రమంగా పెరుగుతూ 832.50 అడుగులకు చేరింది. నీటి నిలువ సామర్థ్యం 215 టిఎంసిలకు గాను ప్రస్తుతం 52.1476 టిఎంసిలుగా నమోదయింది. సిడబ్ల్యుసి సమాచారం మేరకు కృష్ణా, గోదావరి ప్రాజెక్టులలోకి భారీగా వరద నీరు చేరుతుండడంతో ఆయా నదుల పరివాహక ప్రాంత ప్రాజెక్టులకు వరద నీరు పోటెత్తుతోంది. కృష్ణా బేసిన్‌లో ముఖ్యమైన ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్ల నుండి లక్ష క్యూసెక్కులకు పైగా దిగువకు అధికారులు నీటిని విడుదల చేశారు. ఆల్మట్టి డ్యామ్‌కు 1.24 లక్షల ఇన్‌ఫ్లో ఉండగా లక్షన్నర క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. నారాయణపూర్ 1.25 లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో 1.4 5 లక్షల క్యూసెక్కు ల నీటిని విడుదల చేశారు. జూరాలకు 1.11లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 1.19 లక్షల క్యూసెక్కులు నీరు దిగువకు వదులుతున్నారు. రెండు విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు.

తుంగభద్ర నుంచి 40వేల క్యూసెక్కులు విడుదల

తుంగభద్ర నుంచి 40 వేల క్యూసెక్కుల నీటిని బోర్డు కార్యదర్శి ఒఆర్‌కె. రెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీకాంత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవిచంద్ర దిగువకు విడుదల చేశారు. రిజర్వాయర్‌లోకి 1,01,993 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. సోమవారం మూడు గేట్లను ఒక అడుగుమేర పైకెత్తి 40వేల క్యూసెక్కులను విడుదల చేశారు. రిజర్వాయర్ పూర్తిస్థాయి మట్టం 1633 అడుగులు కాగా ప్రస్తుతం1628.09 అడుగులు ఉంది. అనంతపురం జిల్లా బొమ్మనహాల్ వద్ద బుధవారం అనంతపురం జిల్లాలోకి వరద నీరు ప్రవహిస్తుందని, నదికి ఇరువైపులా ఉన్న గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

వాగ్దానాలు అమలు చేయాల్సి వస్తుందనే ఓటాన్ అకౌంట్ బడ్జెట్ : వైసిపి ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాలను ఎగ్గొట్టేందుకే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో కాలం గడుపుతుందని వైసిపి ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ విమర్శించారు. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టకుండా ఏడు నెలలపాటు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌తో ప్రభుత్వాన్ని నడపడం సిగ్గుచేటన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. శాసనసభలో చంద్రబాబు ప్రభుత్వం.. గవర్నరుతో అబద్ధాలను చెప్పించిందన్నారు. గవర్నరు అబ్దుల్ నజీర్ ప్రసంగమంతా చంద్రబాబు భజనేనని విమర్శించారు. తాము ఏమి చేస్తామో చెప్పకుండా ప్రతిపక్ష పార్టీపై దుమ్మెత్తిపోయటానికే అన్నట్లుగా గవర్నరు ప్రసంగం సాగిందన్నారు. గవర్నరు ప్రసంగంలో పోలవరం ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పలేదన్నారు.

అలాగే అమరావతి రాజధాని, ప్రత్యేక హోదా ప్రస్తావన లేదన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ అమలు గురించి కూడా లేదన్నారు. రాష్ట్రంలోని అరాచక పాలన గురించి గవర్నరు మాట్లాడకపోవడం దారుణమన్నారు. పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల అధికార పార్టీని విమర్శించడం మాని ప్రతిపక్షాన్ని విమర్శించడం తగదని అన్నారు. మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా.. షర్మిల నోరెందుకు మెదపటం లేదని ప్రశ్నించారు.

అందరి దృష్టి వీరిపైనే...

- జగన్‌ను పలకరించిన 'రఘురామ'

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నరసాపురం మాజీ ఎంపి, ఉండి టిడిపి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శాసనసభలో సోమవారం పలకరించడం ఆసక్తికరంగా మారింది. గత మూడేళ్లుగా ఉప్పు, నిప్పులా ఉన్న వీరిద్దరూ అందరూ చూస్తుండగా ఒక్కసారిగా పలకరించుకోవడంతో శాసనసభలోని ఎమ్మెల్యేల చూపు అటువైపు తిరిగింది. శాసనసభ ప్రారంభ సమయంలో జగన్ సభలోకి వచ్చిన వెంటనే ఆయన కూర్చునే సీటు వద్దకు వెళ్లే క్రమంలో రఘురామ సీటును దాటుకుని వెళ్లాల్సి వచ్చింది. ఇదే సమయంలో జగన్‌కు రఘురామ కరచాలనం చేసి పలకరించారు. దీంతో వీరిద్దరూ ఏమి మాట్లాడుకుని ఉంటారోననే చర్చ నడిచింది. ఇది జరిగిన కొద్దిసేపటి తర్వాత వైసిపి ఎమ్మెల్యేలు స్పీకరు పోడియం వద్ద సేవ్ డెమొక్రసీ అంటూ నినాదాలు చేస్తున్న సమయంలో మరోసారి జగన్ వద్దకు రఘురామ వెళ్లి మాట్లాడారు. ఇదే విషయంపై గ్యాలరీలో రఘురామను మీడియా పలకరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్‌ను అసెంబ్లీకి ప్రతిరోజూ రావాలని అడిగానని, అందుకు ఆయన స్పందిస్తూ.. 'రెగ్యులర్‌గా వస్తాను. మీరే చూస్తారుగా' అని అన్నారని చెప్పారు. వైసిపి ఎంపిగా ఉన్న సమయంలో సిఐడితో ఓ కేసు పెట్టించి తనను హత్య చేసేందుకు టార్చర్ చేశారంటూ వైఎస్ జగన్‌పై గుంటూరు పోలీస్ స్టేషన్‌లో రఘురామ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.

స్మితా సభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి : ఎన్‌పిఆర్‌డి

ప్రజాశక్తి - విజయవాడ

వికలాంగులను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన ఐఎఎస్ అధికారి స్మితా సభర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) రాష్ట్ర అధ్యక్షులు కోడూరు అప్పలనాయుడు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్‌పిడి యాక్ట్ - 2016 ప్రకారం కేసు నమోదు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సర్వీసుల్లో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించడం ఆమె అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఆ ఉద్యోగ నియామకాల్లో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టు తీర్పులు ఉన్నాయనే విషయం తెలుసుకోవాలని హితవుపలికారు. ప్రతిభ ఎవరి సొత్తూ కాదని గుర్తుచేశారు. తక్షణం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజల ఆకాంక్షలపై నీళ్లు చల్లింది

- గవర్నర్ ప్రసంగంపై సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గవర్నర్ ప్రసంగం గత ప్రభుత్వాల వైఫల్యాలను ఏకరువు పెట్టడానికే పరిమితమైంది తప్ప ప్రజల ఆకాంక్షలను ఎలా నెరవేరుస్తారన్న అంశంపై ఎటువంటి ప్రకటనా చేయలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో కొత్త ప్రభుత్వానికి భారీ మెజారిటీ సమకూర్చి ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజల ఆశలపై నీళ్లు చల్లేదిగా ఉందని వ్యాఖ్యానించారు. విభజనతో తీవ్రంగా నష్టపోయిందన్న గవర్నర్ ప్రసంగం ఆలోటును పూడ్చేందుకు అవసరమైన ప్రత్యేక హోదా ప్రస్తావన గానీ, విభజన హామీల అమలు ప్రసక్తిగానీ చేయకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల గురించిగానీ, దాన్ని కాపాడుకునే దానికి నిర్దిష్టమైన హామీగానీ లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు గత పరిపాలనలోనే 72 శాతం పూర్తయిందని చెప్పడం తప్ప నిర్వాసితుల ప్రస్తావన లేకపోవడం విస్మయానికి గురిచేస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ప్రభుత్వ ఖజానా ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని చెబుతూ దీనిపై చర్చించాలని కోరారని, ఇది రానున్న రోజుల్లో ప్రజలపై అదనపు భారాలు మోపేందుకు అవసరమైన నేపథ్యాన్ని సృష్టించేదిగా ఉందని వివరించారు. ఈ రాష్ట్ర అభివృద్ధి బాధ్యతను తీసుకుంటానన్న ప్రధానిని కలిసిన ముఖ్యమంత్రికి ఏమి హామీ ఇచ్చారో ఇందులో ప్రస్తావించలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఉన్న గవర్నర్ కేంద్ర సహాయం ఎలా ఉంటుందో కనీసం ప్రస్తావించలేదని విమర్శించారు. ప్రజలపై భారాలు మోపకుండా కేంద్రం నుండి నిధులు రాబట్టేందుకు అన్ని పక్షాలను కలుపుకుని కేంద్రంతో పోరాడాలని శ్రీనివాసరావు కోరారు.

స్పష్టత లేని గవర్నరు ప్రసంగం

- పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్, ఐవి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన టిడిపి కూటమి ప్రభుత్వం ఎలా ఉండబోతుందనే స్పష్టత గవర్నరు ప్రసంగంలో లేదని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు అన్నారు. గవర్నరు ప్రసంగం అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాన్ని ఏ దిశగా పరిపాలిస్తుందో, ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందో, మార్పులు ఎలా ఉంటాయో అనే అంశాలపై స్పష్టత లేదన్నారు. గత ఐదేళ్లలో కలిగిన ఇబ్బందులు, నష్టాలు మాత్రమే వివరించారని తెలిపారు. అమరావతి, పోలవరం నిర్మాణాలు భవిష్యత్‌లో ఎలా ఉంటాయో స్పష్టత లేదన్నారు. రాష్ట్రంలో విద్యారంగం అనేక సమస్యలు ఎదుర్కొంటుందని చెప్పారు. జిఒ 117ను రద్దు చేస్తారని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, దీనిపై కూడా స్పష్టత లేదన్నారు. గత ప్రభుత్వం పాఠశాల విద్యలో ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, ఉన్నవాటినే మాయం చేసిందన్నారు. దీంతో ఉపాధ్యాయులు లేక పాఠశాల విద్యకు తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. 4,600 పాఠశాలలను విలీనం చేయడం వల్ల 7,200 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా కొత్తగా చేరలేదన్నారు. విద్యార్థుల సంఖ్య 15లోపు ఉన్న పాఠశాలలు 20 వేలు ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం విద్యారంగంలో చేసిన విధ్వంసాన్ని సరిచేయాలని కోరారు. అనేక ఆలోచనలు, దృక్పథంతో కొత్త ప్రభుత్వం ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తీసుకునే ప్రజా అనుకూల విధానాలకు తమ మద్దతు ఉంటుందని, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలో కూడా అనేక అంశాలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి అరెస్టు అయినట్లు చెప్పారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటి సరఫరా

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎడతెరిపి లేకుండా పడిన వర్షాలతోపాటు వరద ప్రభావం ఉన్న గ్రామాల్లోని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. రక్షిత తాగునీరు సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. నీటి కాలుష్యం లేకుండా చూసుకోవాలని, క్లోరినేషన్‌పై ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని సూచించారు. వరద ప్రభావం పడిన గ్రామాల్లో తాగునీటి సరఫరాతోపాటు అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో జనసేన పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో వర్షాలు, వరదల ప్రభావంపై ఎమ్మెల్యేలతో సోమవారం చర్చించారు. వరద ప్రభావిత ప్రాంతాల ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయి పరిస్థితులు వివరించారు. పోలవరం నియోజకవర్గంలోని వేలూరుపాడు మండలంలోని 12 గ్రామాలు పూర్తిగా నీట మునిగి ఉన్న పరిస్థితి గురించి పవన్ ఆరా తీశారు. పెద్దవాగు ప్రాజెక్టు ప్రభావంతో అక్కడి గ్రామాలు వరదబారిన పడుతున్న విషయం చర్చకు వచ్చింది. వేలేరుపాడుతోపాటు కుకునూరు మండలంలోని గ్రామాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గోదావరి జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో వరద ప్రభావాన్ని పవన్‌కు ఎమ్మెల్యేలు వివరించారు. గ్రామాల్లో రహదారులకు ఈ వర్షాల వల్ల ఏ మేరకు నష్టం వాటిల్లిందో నివేదిక ఇవ్వాలని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. తక్షణమే మరమ్మతులు చేయాల్సిన రహదారులను గుర్తించాలని సూచించారు.

సమీక్షా సమావేశంలో పాల్గొన్న అచ్చెన్నాయుడు, పయ్యావుల, నాదెండ్ల మనోహర్

రైతులందరికీ బీమా

- మంత్రులు అచ్చెన్న, పయ్యావుల, నాదెండ్ల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతులందరికీ బీమా వర్తింపజేయాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ, ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. విపత్తుల సమయాల్లో వారికి న్యాయం జరగాలన్నారు. సచివాలయంలో సోమవారం వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన విధానాల్లో ఉత్తమ విధానం బీమాకు అమలు చేయాలని ఆదేశించారు. గత వైసిపి హయాంలో బీమా వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, ప్రీమియం చెల్లింపులు జరగలేదని మంత్రులు తెలిపారు. దిగుబడి, వాతావరణ పరిస్థితులను బట్టి బీమా అమలులో ఉన్న అవకాశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. బీమా అమలు, క్లైమ్ అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నివేదికను ముఖ్యమంత్రికి పంపినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో మామిడి రైతులకు బీమా అమలు చేయలేదని, తిరిగి ఈ ప్రభుత్వంలో మామిడి రైతులకు బీమా అమలు చేసే అవకాశాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఉద్యాన, మత్స్యశాఖల కార్యదర్శి అహ్మద్‌బాబు, వ్యవసాయశాఖ కమిషనరు ఢిల్లీరావు, ఉద్యానశాఖ కమిషనరు కె శ్రీనివాసులు పాల్గొన్నారు.

కళాకారుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి

- ప్రజానాట్యమండలి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అర్హులైన కళాకారులందరికీ పెన్షన్ ఇవ్వాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కళాకారుల పెన్షన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచాలని కోరింది. ఈ మేరకు ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్ అనిల్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి, నాయకులు షేక్ ఖాసీమ్, పి అప్పన్న, కె కొండలబాబు, జివి రంగారెడ్డి తదితరులు ఎపి సృజనాత్మకత, సాంస్కృతిక సమితి సహ సంచాలకులు పెంచలయ్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల కోసం బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని కోరారు. అలాగే కళాకారులకు వాయిద్య పరికరాలను సబ్సిడీతో ఇప్పించాలని, ఆర్‌టిసి బస్సులో ప్రయాణానికి రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రతియేటా నంది నాటకోత్సవాలు నిర్వహించి కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్రంలో కళాకారులకు, కళా సంస్థలకు తదితర వాటికి ఇవ్వాల్సిన పారితోషక బకాయిలను తక్షణం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదాల్లో రాష్ట్రం 8వ స్థానం

- ఒకే ఏడాది 8,293 మంది మృతి
- హైకోర్టులో పిల్ దాఖలు

ప్రజాశక్తి-అమరావతి

రోడ్ల భద్రతపై సుప్రీంకోర్టు కమిటీ 2023లో ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను రాష్ట్రంలో అమలు చేయడం లేదంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు లేకుండా, గుంతలు లేని రోడ్లు, ప్రయాణానికి అవరోధం లేని విధంగా రోడ్లు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలంటూ హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కీతినీడి అఖిల్ శ్రీగురు తేజ పిల్ వేశారు. రాష్ట్రంలో రోడ్లపై భారీ గుంతల వల్ల వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని తేజ తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. 'రోడ్డు ప్రమాదాల్లో దేశంలోనే రాష్ట్రం 8వ స్థానంలో ఉంది. కేంద్రం వెల్లడించిన లెక్కల ప్రకారం 2022లో రాష్ట్రంలో 8,293 మంది రోడ్డు ప్రమాదాల కారణంగా మృతిచెందారు' అని పిల్‌లో తెలిపారు. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రవాణాశాఖ కమిషనర్‌ను ప్రతివాదులుగా చేర్చారు.

శివశంకర్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు శివశంకర్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ సెప్టెంబరు రెండో వారానికి వాయిదా పడింది. శివశంకర్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని వైఎస్ వివేకా కుమార్తె సునీతారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజీవ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో తాము ఇంకా కౌంటర్ దాఖలు చేయలేదని, కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలని కోరిన సిబిఐ తరపున న్యాయవాది కోరారు. రెండు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సిబిఐకి ధర్మాసనం ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేసిన రెండువారాల్లో రిజాయిండర్ దాఖలు చేయాలని పిటిషనర్ సునీతా రెడ్డికి ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్‌లో చేపట్టనున్నట్లు తెలిపింది. సెప్టెంబర్ 9 నుంచి మొదలయ్యే వారంలో జాబితా చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

విఆర్.పురం మండలంలోని రేఖపల్లిలో ప్రభుత్వం అందరికీ పునరావాస కేంద్రాల్లో చోటు కల్పించకపోవడంతో ప్రభుత్వ స్థలంలో పాకలు వేసుకుంటున్న ముంపు బాధితులు

కుక్కునూరు ఏబ్లాక్ నుంచి వరద భయంతో కిష్టాక పునరావాస కాలనీకు తరలివెళ్తున్న జనం

బతుకులు అతలాకుతలం

- జల దిగ్బంధంలో పోలవరం నిర్వాసిత మండలాలు
- కొండలు, పునరావాస కేంద్రాలకు సొంత ఖర్చులతో పయనం
- ముంపు బాధితులకు ప్రభుత్వ సాయం కరువు

ప్రజాశక్తి - యంత్రాంగం

భారీ వర్షాలు, వరదలతో పోలవరం నిర్వాసిత మండలాలైన విఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక, కుక్కునూరు మండలాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గోదావరి, శబరి నదులకుతోడు ఉప నదులు, వాగులు పొంగి ప్రవహిస్తుండటంతో చాలా గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. కొంతమంది సమీపంలోని గుట్టలపైకి, మరికొందరు పునరావాస కేంద్రాలకు సొంత ఖర్చులు పెట్టుకుని వెళ్తున్నారు. ప్రభుత్వం నుంచి వారికి ఎటువంటి సదుపాయమూ అందలేదు. కనీసం మంచినీటి సదుపాయం కూడా అధికారులు కల్పించలేదని బాధితులు వాపోతున్నారు. ప్రతి ఏడాది గోదావరి పోటెత్తుతున్న అధికారుల్లో మాత్రం అందుకు తగ్గ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం లేదని పలువురు గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

చింతూరు మండలంలో దాదాపు 60 గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలోనే ఉన్నారు. మండలంలో 20 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 121 కుటుంబాలకు సంబంధించిన వస్తు సామగ్రిని తరలించారు. ప్రభుత్వం తరపున ఇంతవరకూ చింతూరు మండలానికి ఎటువంటి ఆహార పదార్థాలుగానీ, బరకాలుగానీ పంపిణీ చేయలేదు. గుండాల, రాయనపేట, వెంకటరెడ్డిపేట, నెల్లిపాక గ్రామాలవారు భయం గుప్పిట బతుకుతున్నారు. విఆర్.పురం మండలంలోని తుమ్మిలేరు పంచాయతీలోగల కొల్లూరు, గొందూరు, తుమ్మిలేరు, కొండెపూడి, శ్రీరామగిరి పంచాయతీ చొక్కానపల్లి, కల్తునూరు, శ్రీరామగిరి గ్రామాల వారు కొండలపైన నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. రామవరం పంచాయతీ రామవరం, చొప్పల్లి, రామవరంపాడు, అడవి వెంకన్నగూడెం, చిన్న మట్టపల్లి పంచాయతీల్లోని వారు అడవిలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు.

ఒడ్డుగూడెం పంచాయతీలోగల ఒడ్డుగూడెం, ఒడ్డుగూడెం కాలనీ, ధర్మతాలగూడెం గ్రామవాసులు రేఖపల్లి గ్రామంలోని తహశీల్దార్ కార్యాలయం చుట్టూ పాకలు వేసుకుని అందులో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. కూనవరం, టేకులబోరు, టేకుబాక, కొండ్రాజుపేట, శబరికొత్తగూడెం గ్రామాల్లోకి వరద నీరు చేరడంతో సురక్షిత ప్రాంతాలకు ప్రజలు పరుగులు తీశారు. గొమ్ము అయ్యవారిగూడెం, పెద్దఆర్కూర్ సహా పలు గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.

కుక్కునూరు మండలం గొమ్ముగూడెం గ్రామానికి చెందిన 170 కుటుంబాలకు చెందిన 520 మందిని రావికుంట పునరావాస కాలనీకి, కౌండిన్యముక్తి గ్రామానికి చెందిన 35 కుటుంబాల్లోని 118 మందిని మర్రిపాడు పునరావాస కాలనీకి, లచ్చిగూడెం గ్రామానికి చెందిన 40 కుటుంబాలను, కుక్కునూరు-ఎ బ్లాక్‌కు చెందిన పది కుటుంబాలు రావికుంట పునరావాస కాలనీకి, రాపాకగొమ్మి గ్రామానికి చెందిన 148 కుటుంబాలను దాచారం కాలనీకి తరలించారు. వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామానికి చెందిన 450 కుటుంబాలు కొండపైన గుడారాలు వేసుకున్నాయి. కొయిదా, కట్కూరు వంటి గ్రామాలకు చెందిన వారు కొండలపైకి తరలివెళ్తున్నారు.

నిత్యావసర వస్తువులు, టార్పాలిన్ కోసం ఎదురుచూపు

రాజమండ్రిలోని బ్రిడ్జి లంక, ఎదుర్లమ్మ లంక, కేతావారి లంక గ్రామాల నుంచి 180 మందిని 130 బోట్లలో రాజమండ్రిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించారు. నగరంలో చందా సత్రంలో 120 మందికి, ఆల్కన్ గార్డెన్ మున్సిపల్ కల్యాణ మండపంలో 60 మందికి పునరావాసం కల్పించారు. పునరావాస కేంద్రాలకు తరలివెళ్తున్న వరద బాధితులకు కూరగాయలు, కందిపప్పు, వంటనూనె వంటి నిత్యావసర వస్తువులు ఇప్పటి వరకూ అందించలేదు. గడిచిన పది రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో పనులు లేక చేతిలో చిల్లగవ్వలేకుండా పోవడంతో ప్రభుత్వం ఇచ్చే నిత్యావసర సరుకులపైనే ఆధారపడాల్సి వచ్చిందని ఓ నిర్వాసితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కొండలపైకి వెళ్లే గ్రామాల ప్రజలు టార్పలిన్ల కోసం ఎదురు చూస్తున్నారు.

టార్పలిన్లు, నిత్యావసర వస్తువుల కోసం ఎదురుచూస్తున్నాం

మా గ్రామం చుట్టూ వరద నీరు చేరింది. బయటకు వెళ్లడానికి అవకాశం లేదు. దీంతో కొండపైకి వెళ్లేందుకు సిద్ధమయ్యాం. వెదురుగడలతో గుడారాలు ఏర్పాటు చేసుకున్నాం. దానిపై టార్పలిన్లు లేక ఎదురుచూస్తున్నాం. టార్పలిన్లు, నిత్యావసర వస్తువులు అందించాలని కోరుతున్నాం.

రవీంద్ర, రుద్రంకోట గ్రామం, వేలేరుపాడు మండలం

సామాన్లు తరలించడానికి రూ.మూడు వేలు ఖర్చు

అధికారులు మావైపు కన్నెత్తి చూడలేదు. ముంపు బారిన పడ్డ గ్రామాల నుంచి సామాన్లు తరలించడానికి ధర్మతాలగూడెం నుంచి రేఖపల్లి వరకు రూ.మూడు వేలు ఖర్చవుతోంది. ఆటోలు, ట్రాక్టర్లు పెట్టి సామగ్రిని మేమే తరలించుకుంటున్నాం. రేఖపల్లిలో పాకలు వేసుకుని ఉన్నాం. వాటిపైన కప్పుకోవడానికి బరకాలు కూడా ప్రభుత్వం ఇవ్వలేదు. బియ్యం, కూరగాయలనూ అందించలేదు.

సున్నం రాజు,
ధర్మతాలగూడెం, విఆర్.పురం మండలం

రోడ్డు పక్కన గుడారాలు వేసుకున్నాం

మా గ్రామం ముంపునకు గురైంది. అధికారులు రేఖపల్లికి తరలించారు. ఇక్కడ ఉండటానికి స్థలం కూడా లేదు. రోడ్డు పక్కన గుడారాలు వేసుకున్నాం. దోమలు ఎక్కువగా ఉన్నాయి. కంటిమీద కునుకు ఉండటం లేదు. మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలి.

పులిందల సహేష్,
ఒడ్డుగూడెం, విఆర్.పురం మండలం

ఏటా కన్నీరే..

మాది కూనవరం. ఏటా వచ్చే వరదలకు సర్వం కోల్పోతున్నాం. ఇప్పుడు మళ్లీ వరదలు వచ్చాయి. సామాన్లు తరలించడానికి, మేం ఉండటానికి ఇబ్బంది పడుతున్నాం. ఈ రెండు నెలలూ వేరొకచోట ఇల్లు అద్దెకు తీసుకుంటే రూ.20 వేల వరకూ ఖర్చవుతుంది. చిన్నపాటి వ్యాపారం చేస్తున్నాను. అంత ఖర్చులు భరించాలంటే ఇబ్బంది. ప్రభుత్వాలు ఆలోచించి త్వరగా మా ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పిస్తే అక్కడకు వెళ్లిపోతాం.

కాలేపు చెన్నకేశ్వరరావు, కూనవరం

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వలంటీర్లు

వలంటీర్లను కొనసాగించాలని ధర్నా

- సిఐటియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ మద్దతు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రాజీనామా చేయని తమను కొనసాగించాలని కోరుతూ విజయనగరం అర్బన్ సచివాలయాల వలంటీర్లు విజయనగరం కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేశారు. వలంటీర్ల పోరాటానికి సిఐటియు నగర అధ్యక్షులు ఎ జగన్‌మోహన్‌రావు మద్దతు తెలిపి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు వలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని, రూ.10వేలు వేతనం ఇస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. ఆ హామీ మేరకు రాజీనామా చేయని వారందర్నీ కొనసాగిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వలంటీర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. వలంటీర్లు గోవింద్, సాయి కుమారీ, ఆదిత్య, కవిత, శివ, పవన్ మాట్లాడుతూ గత ఐదేళ్లగా ప్రజలకు సేవలందించామని, కరోనా సమయంలో ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పని చేశామని తెలిపారు. సంక్షేమ పథకాలకు ప్రజలకు చేరవేశామన్నారు. ఈ వ్యవస్థను కొనసాగిస్తామని టిడిపి కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి గత 45 రోజులుగా తమను గాల్లో ఉంచి జూన్ నెల వేతనం కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు సిహెచ్ వెంకటేష్, హరీష్ మద్దతు తెలిపారు.

రాజకీయ వేధింపులపై రాష్ట్రవ్యాప్త ఉద్యమం

- స్కీం వర్కర్ల ధర్నాలో కందారపు మురళి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు ఆపాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం స్కీం వర్కర్లు ధర్నా చేశారు. ఈ వేధింపుల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ జిల్లాలోని 34 మండలాల్లో చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు రోజురోజుకూ తీవ్రతరం అయ్యాయని, అధికార టిడిపి నాయకులు గ్రామస్థాయి నుంచి ఈ వేధింపులకు పాల్పడుతూ మహిళలన్న విచక్షణ మరచి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడు గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌పై టిడిపి నాయకుడు పి ఈశ్వర్ రెడ్డి దాడి చేసి, లైంగిక వేధింపులకు గురిచేశారని, పైగా ఆమెపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా రాజీనామా చేయాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వివరించారు. వెంకటగిరి మండలం సుబ్రహ్మణ్యం గ్రామంలో ఆశా వర్కర్ కస్తూరి కృష్ణవేణి ఒంటరి మహిళ అని స్థానిక గ్రామ పెత్తందారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం, కోశాధికారి కెఎన్ఎన్ ప్రసాదరావు మాట్లాడుతూ తక్షణం మహిళలకు న్యాయం చేయకుంటే పెద్ద ఎత్తున పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జయచంద్ర, కార్యదర్శి ఆర్. లక్ష్మి, టి. సుబ్రమణ్యం, ఆర్ వెంకటేశ్, గురవయ్య, వడ్డిపల్లి చెంగయ్య, కె వేణుగోపాల్, మాధవ్, మునిరాజ, బుజ్జి, రాజేశ్వరి, ధనమ్మ, మురగేశు తదితరులు ప్రసంగించారు.

వేధింపులను సహించం: కలెక్టర్ వెంకటేశ్వర్

ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌కు సిఐటియు నేతలు, బాధితులు వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన కలెక్టర్ గ్రామాలలో చిరుద్యోగులపై వేధింపులకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామీణ, మండల స్థాయిలో అధికారులకు గానీ, పార్టీ నాయకులకు గానీ ఉద్యోగులను తొలగించే అధికారం లేదని వివరించారు. సమస్యలు ఏమున్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రాష్ట్ర అప్పు రూ.4,85,490 కోట్లు

- కేంద్ర ప్రభుత్వం వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ అప్పు రూ.4,85,490.80 కోట్లు, తెలంగాణ అప్పు రూ.3,89,672.50 కోట్లు అని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2024లో బడ్జెట్ అంచనాలకు ఆంధ్రప్రదేశ్ అప్పు రూ.4,85,490.80 కోట్లు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 2022లో రూ.3,80,548.50 కోట్లు, 2023లో రూ.4,28,715.70 కోట్ల అప్పు ఉంది. తెలంగాణలో 2022లో రూ.3,14,852.90 కోట్లు, 2023లో రూ.3,52,061 కోట్లు అప్పు ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కంటే ముందు తమిళనాడు అప్పు రూ.8,34,543.50 కోట్లు, ఉత్తరప్రదేశ్ అప్పు రూ.7,69,245.30 కోట్లు, మహారాష్ట్ర అప్పు రూ.7,22,887.30 కోట్లు, పశ్చిమ బెంగాల్ అప్పు రూ.6,58,426.20 కోట్లు, కర్ణాటక అప్పు రూ.5,97,618.40 కోట్లు, రాజస్థాన్ అప్పు రూ.5,62,494.90 కోట్లతో ఉన్నాయి. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల అప్పు 2022లో రూ.67,79,970.80 కోట్లు, 2023లో రూ.73,96,354.90 కోట్లు, 2024లో రూ.82,22,065.30 కోట్లు ఉంది.

1,593 హెక్టార్ల అటవీ భూమి బదిలీ

ఆంధ్రప్రదేశ్‌లో 1,593.97 హెక్టార్ల అటవీ భూమి ఇతర అవసరాలకు బదిలీ చేసినట్లు కేంద్ర అటవీ, పర్యావరణశాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. సోమవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2019 ఏప్రిల్ ఒకటి నుంచి 2024 మార్చి 31 వరకు ఆంధ్రప్రదేశ్‌లో 47 ప్రతిపాదనలకు గానూ 1,593.97 హెక్టార్ల అటవీ భూమి బదిలీ చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 33 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 8,731 ప్రతిపాదనలకు గానూ, 95,724.99 హెక్టార్ల అటవీ భూమిని బదిలీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర స్థానిక సంస్థలకు రూ.7,800 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్

రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు రూ.7,800 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు రావాల్సి ఉంది. ఈ విషయాన్ని లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థలకు రూ.18,063 కోట్లు 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు చేసిందని, అందులో 2024 జులై 15 నాటికి రూ.10,263 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిధులు రూ.6,183 కోట్లు సిఫార్సు చేయగా, రూ.3,398 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. అంటే ఈ నిధుల్లో ఇంకా రూ.2,785 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద నిధులు రూ.45,743 కోట్లు సిఫార్సు చేస్తే, రూ.44,158 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. అంటే రూ.10,585 కోట్లు ఇంకా పెండింగ్‌లో ఉంది.

'చితి'పై చివరి కోరిక

- అంతర్మథనంతో దగ్ధమైన సనాతనం

ఆసక్తి రేపుతున్న 'పైడిమర్రి' చివరి లేఖ

ప్రజాశక్తి-హైదరాబాద్‌బ్యూరో

'యద్భావం తద్భవతి'... మనసులో ఏదైనా చేయాలని గట్టిగా అనుకుంటే అది కచ్చితంగా నెరవేరుతుందనేది గీతాచార్యుడి ఉద్బోధ. కానీ మనుసులో అనుకున్నవన్నీ అచరణలో చూపించలేని భౌతిక పరిస్థితులు అనేకం ఉంటాయి. సనాతన ధర్మాన్ని ఆచరించే వారంతా దానికి కట్టుబడి ఉన్నారనుకోవడానికీ వీల్లేదు. పరిస్థితులు, సంప్రదాయాలు, వంశపారంపర్య ఆచార, కుటుంబ వ్యవహారాలతో కూడిన బ్రాహ్మణ్యం వదిలించుకోవడానికి అందర్లోనూ ఆ తెగువ ఉండొద్దూ..! మనసుని దహిస్తున్న అనేక సమాజ చైతన్య ప్రశ్నలకు సమాధానాలు వెతుక్కుంటూ బ్రాహ్మణత్వాన్ని భారంగా భరిస్తున్న కుటుంబాలు అనేకం. వారంతా పైకి సనాతనులే. కానీ అంతర్మథనంలో కరడుగట్టిన కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులయ్యే వారే. ఆ కోవకు చెందినవారే పైడిమర్రి వెంకట సుబ్బయ్య. 89 ఏండ్ల వయసు వరకు సనాతనవాదిగా జీవించినా, తన మరణంలో మాత్రం ఆత్మ, కర్మఫలం, అంతిమ సంస్కారాల భావజాలాన్ని వదిలేసి, భౌతికవాదాన్నే ఆశ్రయించారు. తన చివరి కోరికను సీల్డ్ కవర్లో పెట్టి 2009లోనే నలుగురు సంతానానికి ఇచ్చారు. దాన్ని తన మరణానంతరమే విప్పాలని షరతు విధించారు. వారం క్రితం ఆయన మరణించాక సంతానం ఆ లెటర్ విప్పి చదివి ఆశ్చర్యపోయారు. సనాతన కుటుంబంలో పుట్టి, పెరిగి, జీవించిన తన తండ్రి మనసులో ఇంతటి భౌతికవాద చైతన్యం ఉందా? అని ఆశ్చర్యపోయారు. అంతిమకోర్కె రూపంలో పైడిమర్రి వెంకట సుబ్బయ్య తన మరణవాంగ్మూలాన్ని తానే రాసుకున్నారు. ఆ లేఖలో ఇలా ఉంది. "నా మరణానంతరం పార్థివ శరీరానికి ఎలాంటి సంస్కారాలు చేయవద్దు. దగ్గర్లోని ఎలక్ట్రిక్ క్రిమెటోరియం ఉంటే దానిలో దహనం చేయాలి. బూడిదను కూడా అలాగే వదిలేయాలి. ఎక్కడా కలపవద్దు. ఎలక్ట్రిక్‌ది అందుబాటులో లేకుంటే, మామూలు దహనం చేయాలి. బూడిదను అలా వదిలేయాలి. ఎలాంటి మంత్రతంత్రాలు వద్దు. శరీరానికి స్నానం కూడా చేయించొద్దు. ఇది నా గాఢమైన కోర్కె. తీరుస్తారని ఆశిస్తున్నాను. మాసికాలు, తద్దినాల ప్రసక్తే లేదు" అని తన చివరి వాంగ్మూలాన్ని రాసిపెట్టుకున్నారు. ఇప్పుడాయన దహనసంస్కారాలు ఎలా చేయాలనే దానిపై ఆయన నలుగురు సంతానంలో పెద్ద చర్చనే రేపింది. అభ్యుదయభావాలు, కమ్యూనిస్టు సహచర్యంతో విజయవాడలో నివసిస్తున్న కుమార్తె పి అరుణ ఇంట్లోనే ఆయన తుది శ్వాస విడిచారు. దహన సంస్కారాలపై చర్చోపచర్చలు జరిగాక, కుమార్తె తన నిర్ణయాన్ని కుండబద్దలు కొట్టారు. 'నాన్న చివరి కోరిక మేరకు దహనం చేసేట్లయితే ఇక్కడే చేయండి. లేదంటే ఆయన భౌతికదేహాన్ని మీ ఇండ్లకు తీసుకెళ్లండి' అని తేల్చిచెప్పారు. ఎట్టకేలకు కుమారులు, బంధువులు దానికి ఒప్పుకోక తప్పలేదు. ఆయన చివరి కోరిక ప్రకారమే దహన సంస్కారాలు జరిగాయి. సనాతన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి పెరిగిన పైడిమర్రి వెంకట సుబ్బయ్య చివర్లో తనలోని అభ్యుదయ చైతన్యాన్ని ఇలా వెల్లడించారు. మరెందరో సనాతనులకు ఆదర్శంగా నిలిచారు. 'మరణం నా చివరి చరణం కాదు...మౌనం నా చితాభస్మం కాదు'... అంటూ అలిశెట్టి ప్రభాకర్ రాసిన కవిత్వం యాధృచ్ఛికం మాత్రం కాదు!!

మార్కెట్లపై మితిమీరిన విశ్వాసం..!

- పెరిగిన రిటైల్ ఇన్వెస్టర్లు
- పొంతన లేని రాబడులు
- ఆర్థిక సర్వే 2024లో వెల్లడి

న్యూఢిల్లీ : అత్యంత వేగంగా పెరుగుతోన్న దేశీయ స్టాక్ మార్కెట్లపై కేంద్ర ఆర్థిక సర్వే ఆందోళన వ్యక్తం చేసింది. మార్కెట్ల పెట్టుబడుల జూదంలో అధిక రాబడులు వస్తాయనే మితిమీరిన విశ్వాసం ఆందోళన కలిగించే అంశమని తెలిపింది. సోమవారం పార్లమెంట్‌లో ఆర్థిక సర్వే 2024ను ప్రవేశపెట్టారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రకాశవంతంగా కనిపిస్తున్నప్పటికీ కొన్ని రంగాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించడం అవసరం అని పేర్కొంది. "స్టాక్ మార్కెట్‌లో రిటైల్ ఇన్వెస్టర్లలో భారీ పెరుగుదలను జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. వాస్తవ మార్కెట్ పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా పొంతన లేని మరింత ఎక్కువ రాబడిని ఆశించడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది." అని ఆర్థిక సర్వే పేర్కొంది.

ఆర్థిక సంవత్సరం 2023-24లో ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 సూచీ 26.8 శాతం పెరిగింది. ఇంతక్రితం 2022-23లో 8.2 శాతం నష్టపోయింది. ప్రస్తుతం అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న మార్కెట్‌లలో ఒకటిగా భారతీయ స్టాక్ మార్కెట్ ఉందని సర్వే పేర్కొంది. బిఎస్ఇలో ప్రస్తుతం 18.2 కోట్ల పైగా మంది రిజిస్టర్డ్ ఇన్వెస్టర్లు ఉన్నారు. గత ఏడాదిలో కొత్తగా 4.5 కోట్ల (33.4 శాతం మంది) వినియోగదారులు చేరారు. 2024లో ఇప్పటి వరకు సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు 10 శాతం పెరిగాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 25 శాతం చొప్పున ర్యాలీ చేశాయి.

"మునుపెన్నడూ లేనివిధంగా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లలోకి వస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా పెట్టుబడుల్లో ఎక్కువ భాగం ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్ఒ) విభాగంలోని ఊహాజనిత కార్యకలాపాల్లోకి వస్తోంది. దీన్ని తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది." అని ఈక్వినామిక్స్ రీసెర్చ్ వ్యవస్థాపకుడు, రీసెర్చ్ హెడ్ జి చొక్కలింగం అన్నారు. 'భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్ రంగానికి మద్దతు ఇవ్వాలి. ఆర్థిక వ్యవస్థ వృద్ధికి అవసరమైన మూలధనంలో అంతరాన్ని పూరించాల్సిన అవసరం ఉంది. బ్యాంకింగ్, బీమా, క్యాపిటల్ మార్కెట్‌లలో పనిచేసే సంస్థలు వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సరసమైన అమ్మకాలు, పారదర్శకత, విశ్వసనీయత, నాణ్యత సేవలను మెరుగుపరచాలి.' అని ఆర్థిక సర్వే పేర్కొంది.

శ్రీవారి అక్టోబర్ కోటా ఆర్జితసేవలు విడుదల

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారిని అన్ని సేవలలో దర్శించుకునే భాగ్యం టిటిడి కల్పిస్తోంది. దీనిలో భాగంగానే సోమవారం అనేక సేవా టికెట్లను ఆన్‌లైన్లో అందుబాటులో ఉంచింది. అక్టోబర్ కోటాకు సంబంధించిన శ్రీవారి కల్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత సేవ, బ్రహ్మోత్సవం టికెట్లతో పాటు, సహస్ర దీపాలంకరణ, శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లను ఆన్‌లైన్ వెబ్ పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయని టిటిడి తెలిపింది. అంగప్రదక్షిణ టికెట్ల కోటాను జులై 23న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు టికెట్ల కోటా ఉదయం 11 గంటలకు విడుదల చేయనుంది. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా అక్టోబర్ నెల ఫ్రీ స్పెషల్ దర్శనం టికెట్లకోటాను జులై 23వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు టిటిడి వెబ్‌సైట్ ద్వారా సందర్శకులు బుక్ చేసుకోవాలని టిటిడి కోరింది.

భాకరాపేట ఘాట్‌లో లోయలో పడ్డ లారీ

- క్లీనర్ మృతి- డ్రైవర్ పరిస్థితి విషమం

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి)

లారీ అదుపు తప్పి 20 అడుగుల లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన తిరుపతి జిల్లా భాకరాపేట ఘాట్ రోడ్డులో సోమవారం చోటు చేసుకుంది. చంద్రగిరి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ నుంచి ఓ లారీ ముగ్గుపిండి లోడుతో తిరుపతికి బయలుదేరింది. మార్గమధ్యలో భాకరాపేట ఘాట్ రోడ్డులోకి రాగానే లారీ అదుపు తప్పి ముందు వెళుతున్న లగేజీ ఆటో, ఇన్నోవా కారును ఢీ కొట్టింది. దీంతో లారీ 20 అడుగులు, కారు 30 అడుగులు దూరంలో లోయలో పడిపోయాయి. లారీ నుజ్జు నుజ్జు అయింది. లారీ క్లీనర్ అల్తాఫ్ (30) అక్కడికక్కడే మృతి చెందారు. డ్రైవర్ అబ్దుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అబ్దుల్‌ను చికిత్స నిమిత్తం రుయాకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉంది. కారులో ఉన్న ముగ్గురికి, లగేజీ ఆటోలో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. చంద్రగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అల్తాఫ్ మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చంద్రగిరి పోలీసులు తెలిపారు.

కొత్తగా 4జి వెయ్యి టవర్ల ఏర్పాటు

- బిఎస్ఎన్ఎల్ వెల్లడి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని బిఎస్ఎన్ఎల్ ప్రయివేటు టెల్కోలకు ధీటైన పోటీని ఇవ్వడానికి సిద్ధం అవుతోంది. పెద్ద ఎత్తున 4జి టవర్లను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వారంలో వెయ్యి 4జి టవర్లను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 12వేల పైగా 4జి టవర్లను ఇన్‌స్టాల్ చేసినట్లు తెలిపింది. దేశ వ్యాప్తంగా 1.12 లక్షల టవర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

SRIKAKULAM MUNICIPAL CORPORATION
REQUEST FOR PROPOSALS

Roc.No.290583/2024/E1 **Dt.22-07-2024**

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో Providing 3rd party quality control services for all Engineering Works executed by Srikakulam Municipal Corporation (Public Works, Civil, electrical, mechanical, Water Supply, Public Health and Horticulture works) including Project works except works covered by PMC's for the year 2024-25 & 2025-26 పని నిమిత్తం ఆసక్తి గల మరియు అనుభవజ్ఞులైన కన్సల్టెన్సీ/ఏజెన్సీల వారి నుండి తేది:05-08-2024, సాయంత్రం 5.00 గంIIల వరకు Request for Proposal (RFP) ప్రతిపాదనలు e-Procurement ద్వారా స్వీకరించబడును.

ఇంకనూ ఇతర ఏవిధమైన సాంకేతిక అంశముల వివరముల కొరకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారిని (సెల్: 9849906968) లేదా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారిని (సెల్: 8555934245) వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

Please visit : https://tender.apeprocurement.gov.in/

Commissioner (FAC), Srikakulam Municipal Corporation

Transworld Furtichem Pvt. Ltd.

NOTICE

In order to make the Indian farming community internationally competitive, TRANSWORLD FURTICHEM PRIVATE LTD., brings the following 100% Water Soluble Mixture Fertilizers as per the Order dated 24.10.2015 issued by the Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi

S.No.	Name of the Fertilizer	Type of Fertilizer
1	NPK 15-15-30-02 TE	100% Water Soluble Mixture Fertilizers
2	NPK 16-08-32-02 TE	100% Water Soluble Mixture Fertilizers
3	NPK 00-09-46-15 TE	100% Water Soluble Mixture Fertilizers
4	NPK 11-44-11-02 TE	100% Water Soluble Mixture Fertilizers
5	NPK 5-55-17 TE	100% Water Soluble Mixture Fertilizers
6	NPK 06-45-06+5S+5Mgo+TE	100% Water Soluble Mixture Fertilizers

Salient features: 1. 100% Water Soluble, **2.** Improves the quality and yield of the produce, **3.** Suitable to use through Drip irrigation and foliar application (Packing : Available in 1 Kg, 5 Kg, 10 Kg, & 25 Kg.)

Transworld Furtichem Pvt. Ltd. Door No.76-2-21A, Bhavanipuram, Iron Yard, VIJAYAWADA – 520 012 (A.P.), INDIA

ప్రత్యేక హోదా సాధించడంలో టిడిపి, వైసిపి దొందూ దొందే

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె (వైఎస్ఆర్ జిల్లా)

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడంలో టిడిపి, వైసిపి దొందూదొందేనని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జిల్లా వేంపల్లెలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి సంజీవని అని పేర్కొన్నారు. ఇది హక్కు, భిక్ష కాదని, దేశంలో పది రాష్ట్రాల్లో హోదా అమలులో ఉందని తెలిపారు. దీంతో ఆయా రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో రాయితీ ఉందని, ఈ రాయితీల కోసం పెట్టుబడి దారులు ఆ రాష్ట్రాలలో పెట్టుబడులు పెడతారని చెప్పారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రయోజిత పథకాలకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు భరిస్తుందన్నారు. విదేశీ ఆర్థిక సంస్థల సహకారంతో రాష్ట్రాలలో అమలయ్యే పథకాలకు వంద శాతం నిధులు కేంద్రం భరిస్తుందని చెప్పారు. ఈ దృష్ట్యా 2014 ఫిబ్రవరి 20న నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్‌కు ఐదు సంవత్సరాలు ప్రత్యేక హోదా ప్రకటించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఈ పాటికి ప్రత్యేక హోదా అమలై వుండేదని తెలిపారు. బిజెపి మోసగారితనం, టిడిపి, వైసిపి చేతగాని తనం వల్ల అమలు కాలేదని చెప్పారు. రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ పార్టీలు టిడిపి, వైసిపి, జనసేనలు బిజెపి చేతిలో కీలుబొమ్మలని, ప్రత్యేక హోదా ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. టిడిపి ప్రత్యేక హోదానైనా సాధించాలని లేదా ప్రభుత్వం నుండైనా వైదొలగాలని డిమాండ్ చేశారు.

సంపాదకీయం

అక్రమాలు బట్టబయలు

దేశ వ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) నిర్వహించిన నీట్‌-యుజి-2024 పరీక్షకు సంబంధించి ఎగ్జామ్‌ సెంటర్లు, నగరాల వారీగా బహిర్గతం చేసిన ఫలితాలు విస్మయం కలిగిస్తున్నాయి. భారీ అక్రమాలు జరిగాయని రూఢీ పరుస్తున్నాయి. సుప్రీం కోర్టు ఆదేశాలతో ఎక్సామ్‌ రిజల్ట్స్‌ను ఎన్‌టిఎ తన వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చింది. గుజరాత్‌లో రాజ్‌కోట్‌లో యూనిట్‌ స్కూల్‌ ఆఫ్‌ ఇంజనీరింగ్‌ పరీక్షా కేంద్రంలో ఏకంగా 85 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించడం అద్భుతాల్లోకెల్ల అద్భుతం. అక్కడ 22 వేలకుపైగా పరీక్ష రాశారు. ఈ కేంద్రంలో 12 మంది 700 పైగా మార్కులు సాధించారు. 115 మంది 650 పైగా, 259 మంది 600 పైగా స్కోర్‌ చేశారు. అలాగే రాజస్థాన్‌లోని విద్యాభారతి శిఖర్‌ సెంటర్‌లో పరీక్ష రాసిన వారిలో చాలా మంది మెరుగైన స్కోర్‌ సాధించారు. హర్యానాలో రోహ్‌తక్‌లో మోడల్‌ స్కూల్‌ సెంటర్‌లో 45 మంది 600 పైగా స్కోర్‌ సాధించారు. ఇవి నీట్‌ సిత్రాల్లో కొన్ని. గతంలో హర్యానాలో ఒక సెంటర్‌లో ఆరుగురికి 720కి 720 మార్కులు రావడంతో అక్రమాలు బయటికొచ్చాయి. గ్రేస్‌ మార్కులు తొలగించి, ఫలితాలను సవరించాక చూస్తే 13 మంది 600 పైన స్కోర్‌ చేయగా ఒకే ఒక్కరు 682 మార్కులు తెచ్చుకున్నారు. అక్రమాల ఆరోపణలొచ్చిన 1,563 మందికి సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రీఎగ్జామ్‌ పెడితే 813 మందే అటెండ్‌ అయ్యారు. ఇవన్నీ నీట్‌లో అక్రమాలు ఏ స్థాయిలో జరిగాయో కళ్లకుకడుతున్నాయి.

ఇప్పటి వరకు 'నీట్‌'లో అక్రమాలపై బుకాయిస్తూ, సన్నాయి నొక్కులు నొక్కుతూ వచ్చిన కేంద్ర బిజెపి సంకీర్ణ ప్రభుత్వం పరిస్థితి శనివారం నాటి రిజల్ట్స్‌తో కుడితిలో పడ్డ ఎలుకలా తయారైంది. మొన్న పార్లమెంట్‌ సమావేశాల తొలి రోజునే 'నీట్‌' అక్రమాలపై యావత్‌ విపక్షం ఎన్‌డిఎ సర్కారును సిబిఐ దర్యాప్తును చూపించి తప్పించుకోబోయింది. ప్రస్తుతం బడ్జెట్‌ సమావేశాలు జరుగుతున్న సమయాన 'నీట్‌' అక్రమాలు మరింతగా వెలుగు చూడటంతో మోడీ సంకీర్ణ ప్రభుత్వం గుక్కతిప్పుకోలేకపోతోంది. కాగా సిబిఐ తన దర్యాప్తులో భాగంగా శనివారం మరో ముగ్గురిని అరెస్ట్‌ చేసింది. వారితో కలిపి ఇప్పటి వరకు 21 మందిని అరెస్ట్‌ చేసినట్లయింది. 'నీట్‌' స్కాం మొత్తం బిజెపి, దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న బీహార్‌, రాజస్థాన్‌, గుజరాత్‌, మధ్యప్రదేశ్‌, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌ రాష్ట్రాల్లోనే పురివిప్పిందని సిబిఐ ఎంక్వయిరీ ద్వారా తెలుస్తుంది. ఇది కూడా కేంద్ర బిజెపి సంకీర్ణ ప్రభుత్వాన్ని చెమటలు పోయిస్తోంది. అందుకే సిబిఐ దర్యాప్తు నత్తకు నడకలు నేర్పుతున్నట్లుంది. దర్యాప్తును సిబిఐకి ఇచ్చినప్పుడే ప్రతిపక్షాలు అనుమానించాయి. గతంలో మధ్యప్రదేశ్‌లో జరిగిన వ్యాపం కుంభకోణం పరిస్థితిని గుర్తుకు తెస్తుంది.

యూనియన్‌ పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌ (యుపిఎస్‌సి) ఛైర్మన్‌ మనోజ్‌ సోనీ అనూహ్య రాజీనామా కలకలం రేపుతోంది. ఇంకా ఐదేళ్ల పదవీ కాలం ఉండగానే సోనీ రాజీనామా చేయడం ఒక ఎత్తయితే, పక్షం రోజుల క్రితమే ఆయన రాజీనామా చేయగా, ఆ విషయాన్ని ఎన్‌డిఎ ప్రభుత్వం రహస్యంగా ఉంచడం మరో ఎత్తు. ట్రైనీ ఐఎఎస్‌ అధికారి పూజా ఖేద్కర్‌ నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం సంపాదించారన్న వివాదంతో యుపిఎస్‌సిలో స్కామ్‌లు జరిగాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే యుపిఎస్‌సి ఛైర్మన్‌ సోనీ రాజీనామా అనుకుంటున్న తరుణంలో అక్రమాలకు నిలయంగా మారిన ఎన్‌టిఎ ఛైర్మన్‌ మాటేమిటన్న ప్రశ్న సహజంగానే ముందుకొస్తుంది. ఇదిలా ఉంటే, బిజెపి అత్యంత ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న 'అగ్నిపథ్‌' నియామకాల్లోనూ అవకతవకలు జరిగాయని తాజాగా బయటకొచ్చింది. సైనిక దళాల్లో, అదీ కాంట్రాక్టు పోస్టుల రిక్రూట్‌మెంట్‌లో అక్రమాలు చోటు చేసుకోవడం బిజెపి జమానా ఎంతగా అవినీతి పంకిలంలో పొర్లాడుతోందో తెలియజేస్తుంది. ఇప్పటికైనా ఎన్‌డిఎ సర్కారు 'నీట్‌' అక్రమాలను అంగీకరించాలి. నిష్పక్షపాతంగా లోతైన విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలి. లక్షలాది మంది అభ్యర్థులకు న్యాయం చేయాలి. నిరంకుశ సంస్థగా, లోపాలకు మారుపేరుగా తయారైన ఎన్‌టిఎను రద్దు చేయాలి.

మహనీయుల మాట



ఓ మర్రి గింజ
మహా వృక్షమైనట్టే,
చిత్తశుద్ధితో చేసే
చిన్న సత్కార్యం సైతం
మహా ఫలితాన్నిస్తుంది.
- స్టాన్‌స్లావిస్కి
రష్యన్‌ నటుడు.

రెండు వలస ప్రాంతాలు-తేడా



> యూరప్‌ నుండి జనాభా వలసలు పోయి స్థిరపడిన సమ శీతోష్ణ దేశాల అభివృద్ధి క్రమం వేరు. యూరప్‌ దేశాలు తమ తంత్రం ద్వారా వలసలుగా మార్చి పెత్తనం చెలాయించిన ఉష్ణ మండల దేశాల అభివృద్ధి క్రమం వేరు. ఈ తేడా ఆడమ్‌ స్మిత్‌కు తెలియదు. అతడి కాలానికి ఈ తేడా స్పష్టంగా కనిపించే పరిస్థితులు లేవు. కాబట్టి ఆడమ్‌ స్మిత్‌ను మనం అర్థం చేసుకోవచ్చు. కాని ఇప్పుడు అన్నీ ఇంత స్పష్టంగా కనిపిస్తున్నా, ఇప్పుడు కూడా మన దేశం సైతం అమెరికా మాదిరిగానో లేదా కెనడా మాదిరిగానో అభివృద్ధి చెందిపోతుందని, కేవలం పెట్టుబడులు వచ్చిపడితే చాలునని నమ్మేవారిని ఎలా అర్థం చేసుకోవాలి? వారి నమ్మకం పూర్తిగా తప్పు అని మాత్రమే చెప్పగలం.

'జాతుల సంపద' గ్రంథాన్ని ఆడమ్‌ స్మిత్‌ 1776లో రచించాడు. అందులో మూడు రకాల ప్రభుత్వాలు ఉంటాయని చెప్పి వాటి మధ్య తేడాలను వివరించాడు. మొదటిది: పురోగమించే రాజ్యం, రెండవది: ఎదుగూ బొదుగూ లేని రాజ్యం, మూడవది: దిగజారుతున్న రాజ్యం. పురోగమించే రాజ్యంలో జనాభా పెరిగే వేగం కన్నా ఎక్కువ వేగంతో పెట్టుబడి పోగుబడుతూ వుంటుంది. దాని వలన వేతనాలు పెరుగుతూ పోతాయి. దిగజారుతున్న రాజ్యంలో దానికి పూర్తి వ్యతిరేక దిశలో జనాభా పెరుగుదల వేగం ఎక్కువగా ఉండి పెట్టుబడి పోగుబడే వేగం తక్కువగా ఉంటుంది. అందువలన వేతనాలు అక్కడ దిగజారిపోతూ వుంటాయి. ఇక ఎదుగూ బొదుగూ లేని రాజ్యంలో పెట్టుబడి నిల్వలు గాని, జనాభా గాని వేతనాలు గాని మార్పు లేకుండా అలాగే ఉండిపోతాయి. ఐతే అక్కడ వేతనాలు పురోగమించే రాజ్యంలోని వేతనాలకన్నా తక్కువ స్థాయిలో ఉంటాయి. "అందుచేత దేశ సంపద ఎంత ఎక్కువగా ఉంది అనేదానిని బట్టి గాక, ఆ సంపద నిరంతరాయంగా ఎంత వేగంగా పెరుగుతూ పోతుంది అన్న దానిని బట్టి అక్కడ వేతనాలు పెరుగుతాయి" అని ఆడమ్‌ స్మిత్‌ వాదించాడు. అంతేగాక, "పురోగమించే రాజ్యం వివిధ తరగతుల ప్రజలందరికీ ఆనందదాయకంగా, సుఖదాయకంగా ఉండే రాజ్యం. ఇక ఎదుగూ బొదుగూ లేని రాజ్యంలో ప్రజలు స్తబ్దుగా ఉండిపోతారు. మరి దిగజారే రాజ్యంలో అన్ని తరగతుల ప్రజలూ విషాదమయమైన జీవితాలను గడుపుతారు" అని అన్నాడు. పురోగామి రాజ్యానికి ఉత్తర అమెరికా ఉదాహరణగా ఉంటుందని, బెంగాల్‌ దిగజారుతున్న రాజ్యానికి, చైనా ఎదుగూ బొదుగూ లేని రాజ్యానికి ఉదాహరణలుగా ఉంటాయని అతడు చెప్పాడు.

ఆడమ్‌స్మిత్‌ బెంగాల్‌కు, ఉత్తర అమెరికాకు మధ్య ఉన్న తేడాను వివరించడం ఆనాటికి చాలా సముచితమైనది. అతడి అవగాహన ఎంత లోతైనదో అది సూచిస్తుంది. వాస్తవానికి ఆడమ్‌ స్మిత్‌ తన గ్రంథం రాసే నాటికి బెంగాల్‌ పరిస్థితి అతడు ఊహించినదానికన్నా ఇంకా ఘోరంగా ఉండేది. మొఘల్‌ చక్రవర్తి షా ఆలం నుండి బెంగాల్‌ రాజ్యంలో పన్నులు వసూలు చేసే హక్కును ఈస్ట్‌ ఇండియా కంపెనీ కొనుక్కుంది. ఆ తర్వాత పన్ను రేట్లు ఎంతగా పెరిగాయంటే 1770-72 మధ్య కాలంలో బెంగాల్‌లో తీవ్రమైన కరువుకు అది దారి తీసింది. అందులో సుమారు 1 కోటి మంది మరణించారు. అప్పటి బెంగాల్‌ జనాభాలో అది మూడో వంతు! ఐతే ఉత్తర అమెరికాను వేగంగా పురోగమిస్తున్న రాజ్యానికి, బెంగాల్‌ను దిగజారుతున్న రాజ్యానికి ఉదాహరణలుగా ఆడమ్‌ స్మిత్‌ ఎంచుకోవడానికి వెనుక కారణం వేరు. అప్పటికి ఉత్తర అమెరికా బ్రిటిష్‌ ప్రభుత్వ పాలనలో ఉంది (ఆడమ్‌ స్మిత్‌ తన గ్రంథం రాసేనాటికి అమెరికా స్వతంత్ర పోరాటం ఇంకా జరగలేదు). బెంగాల్‌ ఈస్ట్‌ ఇండియా కంపెనీ అనే వాణిజ్య సంస్థ పాలనలో ఉంది. ఆడమ్‌ స్మిత్‌ స్వేచ్ఛా, సమన్యాయ సూత్రాల మీద ఆధారపడిన పెట్టుబడిదారీ విధానానికి సమర్థకుడు. గుత్త వాణిజ్య సంస్థలకు వ్యతిరేకి. అందుచేత అతడు ఈస్ట్‌ ఇండియా కంపెనీని తీవ్రంగా ద్వేషించాడు. అందుచేత అతడు బెంగాల్‌కు, ఉత్తర అమెరికాకు తేడా ఎందుకు ఉందో తన అవగాహన ప్రకారం వివరణ ఇచ్చాడు. ఐతే అతడి వివరణ మాత్రం పూర్తిగా తప్పు.



ప్రభాత్‌ పట్నాయక్‌

అప్పటికి ఈస్ట్‌ ఇండియా కంపెనీ పాలనలో ఉన్న బెంగాల్‌, ఇతర భారత భూభాగాలు, 1857 తిరుగుబాటు తర్వాత 1858 నుంచీ బ్రిటిష్‌ ప్రభుత్వ పాలన కిందకు వచ్చాయి. ఆ తర్వాత కూడా బెంగాల్‌ దిగజారుడు ఆగలేదు. కరువు కాటకాలు ఆగలేదు. వలస పాలకుల దోపిడీ దాహం ఏ మాత్రమూ తగ్గలేదు. మరి బెంగాల్‌కు, ఉత్తర అమెరికాకు తేడా ఎక్కడుంది? బెంగాల్‌ బ్రిటన్‌ ఆధీనంలోకి పోయిన వలస రాజ్యం. ఉత్తర అమెరికా బ్రిటిష్‌ ప్రజలే ఆ ప్రాంతానికి వలసలు పోయి అక్కడ స్థిరపడడం ద్వారా ఏర్పడిన రాజ్యం. రెండూ బ్రిటన్‌కు వలసలుగానే ఉన్నా, ఆ రెండింటికీ మధ్య తేడా ఇక్కడే ఉంది.

ఉత్తర అమెరికా లోని సమ శీతోష్ణ మండల భూభాగాలకు యూరప్‌ నుండి జనాభా వలసలు పోయి అక్కడ జీవించే స్థానికులను తరిమివేసి వారి భూములను ఆక్రమించుకున్నారు. ఆ స్థానికులలో ఇంకా జీవించి వున్నవారిని కొద్దిపాటి భూభాగాలకు పరిమితం చేశారు. తక్కిన భూములను తమ మధ్య పంచుకున్నారు. ఆ విధంగా యూరప్‌ నుండి వలసలు వచ్చినవారు ధనవంతులైన రైతులుగానో, ఇతరత్రా ఉన్నతాదాయాలు పొందే వృత్తులు చేసేవారిగానో ఉత్తర అమెరికా ప్రాంతంలో స్థిరపడ్డారు. ఆ విధంగా యూరప్‌ నుండి అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌, దక్షిణాఫ్రికా దేశాలలోని సమ శీతోష్ణ ప్రదేశాలకు వలసలు పోయినవారు 5 కోట్ల మందికి పైనే ఉంటారని పండితులు అంచనా వేశారు. 1815 నుంచి 1914 మధ్య కాలంలో ఈ వలసలు ప్రధానంగా జరిగాయి (అంతకు ముందు నుంచీ కూడా వలసలు ఉన్నా అవి కొద్ది మోతాదులోనే ఉండేవి). అదే కాలంలో ఇవే ప్రాంతాలకు భారత దేశం నుంచి, చైనా నుంచి కూడా ఒప్పంద కార్మికులుగా, కూలీలుగా అనేకులు వలసలు వెళ్ళారు. ఇక్కడ ప్రత్యేకంగా గమనించవలసినది ఏమంటే, భారత్‌, చైనా తదితర ఉష్ణ దేశాల నుండి వలసలు యూరోపియన్‌ వలస ప్రజల అనుమతి మేరకే జరిగాయి తప్ప నిర్నిబంధంగా, ఎటువంటి పరిమితులూ విధించకుండా వీరిని వలస రావడానికి అనుమతించలేదు (యూరప్‌ నుండి వెళ్ళినవారి విషయంలో అటువంటి నిబంధనలు, ఆంక్షలు లేవు). ఇప్పటికీ, ఆ సమశీతోష్ణ ప్రదేశాలకు భారతదేశం, చైనా తదితర ఉష్ణ మండల దేశాల నుండి వలసలు పోడానికి ఆంక్షలు కొనసాగుతూనే వున్నాయి.

యూరప్‌ నుండి ఆ సమ శీతోష్ణ ప్రదేశాలకు వలసలు పోవడం జరుగుతున్నప్పుడే సమాంతరంగా యూరప్‌ నుండి పెట్టుబడికూడా తరలి వెళ్ళింది. ఆ విధంగా యూరప్‌ నుండి పారిశ్రామిక కార్యకలాపాలు ఉత్తర అమెరికాకు, తక్కిన యూరోపియన్‌ సెటిల్మెంట్లకు విస్తరించాయి. దీనికి పూర్తి భిన్నంగా యూరోపియన్‌ దేశాల వలసలుగా ఉన్న ఉష్ణ దేశాలకు (భారత్‌ తదితర ఆసియా, ఆఫ్రికా దేశాలు) యూరప్‌ నుండి ఎటువంటి పారిశ్రామిక కార్యకలాపాలూ విస్తరించలేదు. ఈ వలస దేశాల్లో యూరోపియన్‌ ఆధిపత్య రాజ్యాలు ఏవైనా పెట్టుబడులు పెట్టాయంటే అవి కేవలం ఇక్కడ దొరికే ముడి సరుకులను మరింతగా తయారు చేసుకోడానికి మాత్రమే. ఉదాహరణకు బ్రిటన్‌కి ఉన్న వలసల్లో అతి పెద్దది, అత్యంత కీలకం అయినది భారత ఉపఖండం. అటువంటి ప్రాధాన్యత ఉన్నప్పటికీ, మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యే నాటికి (1914) బ్రిటన్‌ తన మొత్తం విదేశీ పెట్టుబడిలో కేవలం 10 శాతం మాత్రమే భారత ఉప ఖండంలో పెట్టింది. అది కూడా తేయాకు, జనపనార తదితర ఉత్పత్తుల కోసం, వాటి రవాణా కోసం మాత్రమే.

నిజానికి ఇక్కడ జరిగినది బ్రిటన్‌ నుంచి భారత దేశానికి పెట్టుబడులు రావడం కాదు. దానికి విరుద్ధ దిశలో ఇక్కడి నుంచి మిగులును తమ దేశానికి తరలించుకుపోయారు. పన్ను రూపంలో వసూలు చేయడం, ఇక్కడ పండిన పంటలను కొనుగోలు చేయడానికి ఆ పన్నుల ద్వారా సమకూరిన ధనాన్నే ఖర్చు చేయడం బ్రిటిష్‌ వారి విధానం అయింది. అంటే ఇక్కడి నుంచి ముడిసరుకు అంతా ఒక విధంగా "ఉచితంగా" యూరోపియన్‌ దేశాలు పొందాయన్నమాట. బహుశా అటువంటిది జరిగి వుండకపోతే యూరప్‌లో ఆ పారిశ్రామిక విప్లవం సాధ్యపడేది కాదేమో! బ్రిటిష్‌ వారి దోపిడీ అక్కడితో ఆగలేదు. తమ దేశం నుండి పారిశ్రామిక ఉత్పత్తులను ఇక్కడికి తెచ్చి కుమ్మరించారు. ఆ తాకిడికి తట్టుకోలేక ఇక్కడి సాంప్రదాయ వృత్తులు అన్నీ చితికిపోయాయి. చేతివృత్తుల వారు, చిన్న వ్యాపారులు భారీ సంఖ్యలో ఉపాధి కోల్పోయారు. ప్రత్యామ్నాయ జీవనాధారంగా వారంతా వ్యవసాయం వైపు మళ్ళారు. దాంతో భూమి మీద ఒత్తిడి పెరిగింది. భూముల కౌళ్ళు పెరిగిపోయాయి. కూలి రేట్లు తగ్గిపోయాయి. ప్రజా బాహుళ్యం పేదరికంలో కూరుకుపోయింది. బెంగాల్‌లో తగినంత పెట్టుబడి పోగుబడకపోవడం వల్లనే బెంగాల్‌ దిగజారిందని ఆడమ్‌ స్మిత్‌ భావించినది తప్పు. అలాగే ఈస్ట్‌ ఇండియా కంపెనీ వల్లనే బెంగాల్‌ దిగజారిందని అతడు భావించినదీ తప్పు. బ్రిటన్‌లో పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందాలంటే బెంగాల్‌ మీద ఈస్ట్‌ ఇండియా కంపెనీ గుత్తాధిపత్యాన్ని బద్దలుగొట్టి ఇక్కడికి బ్రిటన్‌ నుంచి పారిశ్రామిక సరుకులను గుమ్మరించడానికి మార్గం ఏర్పాటు చేయడం అవసరం అయింది. బెంగాల్‌ పరిస్థితి దిగజారుతున్న కొద్దీ బ్రిటన్‌లో పెట్టుబడి పోగుబడడం పెరుగుతూ వచ్చింది.

ఇంతవరకూ చెప్పిన విషయాలు చాలామట్టుకు అందరికీ తెలిసినవే. ఐతే జనాభా ఒక ప్రాంతం నుండి వలసలు పోయి మరొక ప్రాంతంలో సెటిల్‌ అయినందువలన ఏర్పడిన రాజ్యాలకి, ఒక దేశం మరొక దేశాన్ని లోబరుచుకోవడం వలన వలసలుగా మారిన దేశాలకి మధ్య తేడాను నేటికి కూడా సరిగా గుర్తించడం లేదు. అందుకే ఈ విషయాలను మళ్ళా చెప్పవలసి వచ్చింది. మొదటి తరహా వలస దేశాలను, రెండో తరహా వలస దేశాలను కలిపి ఒకే గాటన కట్టి అంతా 'రవి అస్తమించని బ్రిటిష్‌ సామ్రాజ్యం'లో భాగమే అన్నట్టు వ్యవహరిస్తూంటారు. దీనివలన వాస్తవంగా జరిగిన దోపిడీ కనిపించకుండా పోతుంది.

ఇంకో విషయం కూడా ఉంది. అమెరికా, కెనడా, తదితర సమ శీతోష్ణ దేశాలకు పారిశ్రామిక విస్తరణ ముందు జరిగిందని, ఇప్పుడు నయా ఉదారవాద వ్యవస్థలో గతంలో వలసలుగా ఉండిన ఉష్ణ దేశాలకు (భారత్‌ తదితర ఆసియా, ఆఫ్రికా దేశాలకు) పారిశ్రామిక విస్తరణ జరుగుతోందని, అందుచేత గతంలో అమెరికా, కెనడా వంటి దేశాలు అభివృద్ధి చెందినట్టే ఇప్పుడు ఇండియా, ఇండోనేషియా తదితర దేశాలు అభివృద్ధి చెందుతాయని నమ్మబలుకుతున్నారు.

ఇక్కడ మూడు విషయాలను గుర్తు పెట్టుకోవాలి. మొదటిది: ఇండియా గాని, ఇండోనేషియా గాని సామ్రాజ్యవాద దేశాలకు వలసలుగా చాలా కాలం ఉన్న కారణంగానే అవి బాధిత దేశాలుగా ఉన్నాయి. వీటికి స్వాతంత్ర్యం వచ్చినా, గత వారసత్వంగా పేదరికాన్ని, నిరుద్యోగాన్ని పెద్ద మోతాదులో పొందాయి. ఇది ఆ వలస పాలన పుణ్యమే. అందుచేత అమెరికాలో, కెనడాలో జరిగిన విధంగా ఇక్కడ పారిశ్రామికాభివృద్ధి అదే తరహాలో చేసేయవచ్చునని, అక్కడ వచ్చినట్టుగానే ఇక్కడ కూడా ఫలితాలు వచ్చేస్తాయని అనుకుంటే పొరపాటు. రెండవది: భారత్‌, ఇండోనేషియా వంటి దేశాల్లో ఇప్పటికీ పెద్ద సంఖ్యలో చిన్న, మధ్య తరహా ఉత్పత్తి వ్యవస్థలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఈ దేశాలలోకి విదేశాల నుండి పెట్టుబడుల ప్రవాహం వచ్చిపడితే జరిగేది అభివృద్ధి కాదు, పెద్ద సంఖ్యలో ఈ చిన్న మధ్య తరహా ఉత్పత్తుల వినాశనం మాత్రమే. సంపన్న దేశాల నుండి వచ్చే పెట్టుబడులు ఇక్కడ ఉన్న రిజర్వు సైన్యాన్ని (నిరుద్యోగులను) వినియోగించుకునే బదులు, ఇక్కడ మరింత ఎక్కువ సంఖ్యలో రిజర్వు సైన్యాన్ని తయారు చేస్తాయి. మూడవది: 19వ శతాబ్దంలో సమ శీతోష్ణ దేశాలకు యూరప్‌ నుండి పెట్టుబడులు తరలుతున్నప్పుడు ఆ సమ శీతోష్ణ దేశాలు తమ ప్రయోజనాలను కాపాడుకోగలిగాయి. కాని ఇప్పుడు నయా ఉదారవాద వ్యవస్థలో ఏ దేశమూ ఆ విధంగా రక్షణాత్మక చర్యలు తీసుకోజాలదు.

మరొక విషయం కూడా చూడాలి. మూడవ ప్రపంచ దేశాలలో పారిశ్రామిక విస్తరణ ఫలితంగా ఉత్పత్తి అయిన సరుకులు తమ దేశీయ ఉత్పత్తులను మించిపోయే పరిస్థితే గనుక ఏర్పడితే ఈ సంపన్న దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? దాని వలన తమ తమ దేశాల్లో నిరుద్యోగం పెరిగితే సహిస్తాయా? సంపన్న దేశాల నుండే ఆ పెట్టుబడి మూడవ ప్రపంచ దేశాలకు తరలి వెళ్ళి వుండొచ్చు. కాని తమ దేశీయ మార్కెట్‌ లోకి ఆ మూడవ ప్రపంచ దేశాల సరుకులు వచ్చిపడితే సంపన్న దేశాలు ఊరుకోవు. ఇప్పుడు చైనా నుంచి తమ దేశానికి వచ్చిపడే సరుకుల తాకిడిని నియంత్రిస్తూ అమెరికా ఎటువంటి చర్యలు తీసుకుంటోందో మనం చూస్తూనే వున్నాం.

అందుచేత యూరప్‌ నుండి జనాభా వలసలు పోయి స్థిరపడిన సమ శీతోష్ణ దేశాల అభివృద్ధి క్రమం వేరు. యూరప్‌ దేశాలు తమ తంత్రం ద్వారా వలసలుగా మార్చి పెత్తనం చెలాయించిన ఉష్ణ మండల దేశాల అభివృద్ధి క్రమం వేరు. ఈ తేడా ఆడమ్‌ స్మిత్‌కు తెలియదు. అతడి కాలానికి ఈ తేడా స్పష్టంగా కనిపించే పరిస్థితులు లేవు. కాబట్టి ఆడమ్‌ స్మిత్‌ను మనం అర్థం చేసుకోవచ్చు. కాని ఇప్పుడు అన్నీ ఇంత స్పష్టంగా కనిపిస్తున్నా, ఇప్పుడు కూడా మన దేశం సైతం అమెరికా మాదిరిగానో లేదా కెనడా మాదిరిగానో అభివృద్ధి చెందిపోతుందని, కేవలం పెట్టుబడులు వచ్చిపడితే చాలునని నమ్మేవారిని ఎలా అర్థం చేసుకోవాలి? వారి నమ్మకం పూర్తిగా తప్పు అని మాత్రమే చెప్పగలం.

(స్వేచ్ఛానుసరణ)

సెటైర్

పిచ్చ కిక్కు!

సుబ్రమణ్యం

"అక్కడా చక్రం తిప్పేది మనవాళ్ళే! అది తలుచుకుంటేనే పిచ్చ కిక్కు కదా!" అదుర్స్‌ సినిమాలో బ్రహ్మానందంలా పరవశించిపోతున్నాడు సుబ్బారావ్‌.

"నెక్స్ట్‌ జనవరి రానీ. ఇక అమెరికాలో మనదే సందడి అంతా" అని అతగాడు తెగ ఆనందపడిపోతూంటే వచ్చేడు సత్యం.

"ఏంటోయ్‌! అంత సంబరం, ఏంటి సంగతి?" అనడిగేడు. "నీకింకా తెలీలేదా? అమెరికా ప్రెసిడెంట్‌ ఎలెక్షన్లలో ట్రంప్‌కి రన్నింగ్‌ మేట్‌ ఎవడు?" అని ఎదురడిగేడు సుబ్బారావు.

"అతగాడే, వాన్స్‌ అనీ" అని సత్యం అంటూండగానే అందుకుని "మరదే సంగతి. ఆ వాన్స్‌ భార్య ఎవరనుకున్నావు? మన చిలుకూరి ఉష కాదా?" అని రెట్టించేడు సుబ్బారావు.

"ఎవర్రా బాబూ ఈవిడ..." అని సత్యం బుర్ర గోక్కుంటూండగానే, "ఆవిడేనోయ్‌ సత్యం, చిలుకూరి ఉష వాన్స్‌, వైఫ్‌ ఆఫ్‌ జె.డి వాన్స్‌, రిపబ్లికన్‌ పార్టీ తరపున వైస్‌ ప్రెసిడెంట్‌గా ఎంపికైన అభ్యర్థి. ఆవిడ తండ్రి ఇక్కడివాడే. వాళ్ళ పూర్వీకులు విశాఖపట్నం వాళ్ళేనట. అంటే, మనవాళ్ళు అమెరికాలో కూడా చక్రం తిప్పేస్తున్నారన్నమాట! ఎంత గొప్పగా ఉంది తలుచుకుంటుంటే!" మళ్ళీ పారవశ్యంలోకి జారుకుంటున్నాడు సుబ్బారావు.

ఆ పక్కనున్న హనుమాన్లు తన వంతు జోడించాడు. "ఆ ఉష చిలుకూరి తండ్రి మద్రాసులో ఐఐటి లో చదివి అమెరికా వెళ్ళి అక్కడ సెటిలైపోయేడట. ఉష అక్కడే పుట్టి పెరిగిందట. ఈ జె.డి వాన్స్‌ అనే అమెరికన్‌ని పెళ్ళి చేసుకుందట."

"ఇందులో మనం సంబరపడిపోవడానికి ఏముంది?" అన్నాడు సత్యం.

"ఆ! ఊరుకోవోయ్‌! మనవాళ్ళు ఇప్పుడు ప్రపంచంలో అన్ని చోట్లా డామినేట్‌ చేసేస్తున్నారు తెలుసా! నిన్నటిదాకా బ్రిటన్‌ ప్రధాని రిషి సునాక్‌ ఉన్నాడు కదా. అతగాడి భార్య ఎవరు? మన ఇన్ఫోసిస్‌ నారాయణమూర్తి కూతురు కాదా! అంతెందుకు? ఇప్పుడు అమెరికా వైస్‌ ప్రెసిడెంట్‌ కమలా హారిస్‌ ఎవరు? ఆవిడ మూలాలు మన దేశంలోవే కదా? ఇదంతా మనం గర్వంగా చెప్పుకోవచ్చు." అన్నాడు సుబ్బారావు.

ఉష, జె.డి వాన్స్‌

అక్షత, రిషి సునాక్‌

"అద్సరే కాని, నీ పిల్లలిద్దరూ అమెరికాలోనే ఉన్నారు కదా?" అడిగేడు సత్యం.

"అవునయ్యా, ఒకరు షికాగోలో, మరొకరు న్యూజెర్సీలో. ఇంక అక్కడ సెటిలైపోయినట్టే, మేమే వెళ్ళి వస్తూండాలి ఇక" అన్నాడు సుబ్బారావు ఒకింత గర్వంగా.

"మరి వాళ్ళకి గ్రీన్‌ కార్డులొచ్చేయా?" అడిగేడు సత్యం.

"అప్పుడే ఎక్కడ? ప్రస్తుతం జాబ్‌ వీసా మీద ఉన్నారు. గ్రీన్‌ కార్డు రావడానికి చాలా టైం పడుతుంది." చెప్పాడు సుబ్బారావు.

"నిన్న ట్రంప్‌ స్పీచ్‌ పేపర్లో వచ్చింది చూసేవా?" అడిగేడు సత్యం.

"లేదు గాని, అతగాడే గెలుస్తాడని కదా మీడియా అంతా చెప్తోంది" అన్నాడు సుబ్బారావు.

"ఆ స్పీచ్‌ చూస్తే నువ్వు ఇంత సంబరపడిపోవేమో" అన్నాడు సత్యం.

కొశ్చన్‌ మార్కు ముఖాలతో ఉన్న సుబ్బారావుని, హనుమాన్లుని చూసి సత్యం ఇలా వివరించేడు "ట్రంప్‌ ఎన్నికల హామీల్లో ముఖ్యమైనది డిపోర్టేషన్‌ పాలసీ. బైట దేశాల నుండి వస్తున్నవారి వల్లే అమెరికన్లు ఇబ్బందులు పడుతున్నారని, అందువల్లే నిరుద్యోగం పెరిగిపోయిందని, అందుచేత విదేశీయులందరినీ వెనక్కి పంపడమే పరిష్కారం అని, తాను గెలవగానే ఆ పని మీద ఉంటానని ప్రకటించాడు. ఈ విషయంలో ట్రంప్‌ కన్నా గట్టి వైఖరితో ఉన్నవాడు ఆ వాన్స్‌. అందుచేత ట్రంప్‌ అమెరికన్‌ ఓటర్లలో విదేశీయుల పట్ల శత్రుభావాన్ని రెచ్చగొడుతున్నాడు. ఆ ప్రాతిపదికన ఓట్లు తెచ్చుకోవాలను కుంటున్నాడు. అతగాడు గెలిస్తే మన వాళ్ళకు కొత్తగా వచ్చే వీసాలూ పరిమితం అయిపోతాయి, ఇప్పుడున్న వీసాలను కొనసాగించడమూ పరిమితం అయిపోతుంది. పైగా అక్కడే ఉండే మనవాళ్ళ పట్ల అక్కడి స్థానికుల్లో శత్రుభావం పెరిగితే మనవాళ్ళ భద్రత ఏమౌతుంది? అసలే అక్కడ గన్‌ కల్చర్‌ జాస్తీగా ఉంటుంది" అన్నాడు సత్యం.

"మరి మన ఉషని పెళ్ళి చేసుకున్న వాన్స్‌ని ఎందుకు వైస్‌ ప్రెసిడెంట్‌గా ఎంచుకున్నాడు?" సుబ్బారావు అడిగేడు?

ఆ వాన్స్‌ కరుడుగట్టిన రిపబ్లికన్‌. కార్పొరేట్ల మీద వేసే పన్నుల్ని తగ్గించాలని గట్టిగా పట్టుబడుతున్నాడు. అందుకే అక్కడ కార్పొరేట్లు అతడిని ఎంచుకున్నారు తప్ప ఉష ను పెళ్ళాడినందుకు కాదు" అన్నాడు సత్యం.

"అయినా, మన కులం వాడే ముఖ్యమంత్రి అని, మన ఊరివాడే కేబినెట్‌ మంత్రి అని, మన క్లాస్‌ మేటే డిజిపి అని ఇలా సంబరపడిపోవడమేనా? ఆ మన కులం వాడు, మన ఊరివాడు, మన క్లాస్‌ మేటు ఎవరికోసం పని చేస్తున్నారో, ఎవరి పల్లకీ మోస్తున్నారో చూడొద్దూ? ఇంత సంబరపడి పోతున్నావే, ఆ రిషి సునాక్‌ ఎందుకు చిత్తుగా ఓడిపోయాడు? బ్రిటన్‌ను సంక్షోభంలోకి మరింత దించినందుకే కదా? ఇప్పుడు మన ఉష గారి భర్త గనుక ఆ వాన్స్‌, ట్రంప్‌ కలిసి ఎంతెంత దుర్మార్గపు పనులు చేసినా సంబరపడిపోదామా?" అని సత్యం గట్టిగా కడిగీసేడు.

సుబ్బారావు నోట మాట లేదు. "మన వాళ్ళు, మన వాళ్ళు అంటున్నావు కదా, ఎవరు మనవాళ్ళు? మనకోసం ఆరాటపడేవాళ్ళు, మన బాగోగుల గురించి తాపత్రయపడేవాళ్ళు, మన కోసం త్యాగాలు సైతం చేయడానికి సిద్ధపడేవాళ్ళు, మనకి కష్టం వస్తే తోడుగా నిలబడేవాళ్ళు మనవాళ్లు ఔతారు తప్ప కులం బట్టి, ఊరు బట్టి మనవాళ్ళు అయిపోరు. నిజానికి మనవాళ్ళు అయినవారు మన చుట్టూనే ఉంటారు. మనమే వాళ్ళని చూడలేకపోతున్నాం. తప్పు మనదో, వాళ్ళదో, లేక ఇంకెవరిదో తెలియడం లేదు" అంటూ సత్యం లేచాడు.

సుబ్బారావు ఆలోచనలో పడ్డాడు. దూరంగా పాత సినిమా పాట వినిపిస్తోంది ఇలా: "కళ్ళు తెరిచి కనరా, సత్యం ఒళ్ళు మరిచి వినరా, సర్వం నీకె బోధపడురా".

"మన వాడేనని దగ్గరకెళ్తే కర్రతో మరి నాలుగు వడ్డించాడన్న సామెత ఎందుకొచ్చిందో నాకు బోధపడింది" అన్నాడు హనుమాన్లు.

జనవాక్యం

జిపిఎస్ వద్దు

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతుంటే... దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తానంది. దీంతో తరువాత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు చేసిన వివిధ పోరాటాల ఫలితంగా తాత్కాలికంగా జిపిఎస్ జీవోను విడుదల చేయకుండా నిలిపేసింది. కానీ ఇప్పుడు పాత తేదీతో ప్రస్తుత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమైన చర్య. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్ లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం ఉద్యోగ ఉపాధ్యాయులను మోసగించటమే అవుతుంది. ఈ ప్రభుత్వంపై ఉద్యోగులు చాలా ఆశలు పెట్టుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించారు. కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజ పత్రాన్ని రద్దు చేయాలి, తక్షణం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలి. కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం సందర్భంలోనూ, చాలా సందర్భాల్లో సిపిఎస్ కు ఒక పరిష్కారం చూపిస్తామన్నారు. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్ లోకి పునరుద్ధరించడానికి కూడా చర్యలు తీసుకోవాలి. తక్షణమే జిపిఎస్ రాజపత్రాన్ని వెనక్కు తీసుకోవాలి.

- వాసిలి సురేష్,
నెల్లూరు జిల్లా.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ఖాన్ యూనిస్‌పై మళ్లీ గురి

- తాజా దాడుల్లో 39మంది పాలస్తీనియన్లు మృతి

గాజా : వరుస దాడులతో ఖాన్ యూనిస్ నగరాన్ని శవాల కుప్పగా, శిధిలాల దిబ్బగా మార్చేసిన ఇజ్రాయిల్ ఆర్మీ మళ్లీ ఆ నగరంపైనే గురిపెట్టింది. తూర్పు ప్రాంతంలో కొత్తగా జరిపిన దాడుల్లో 39మంది పాలస్తీనియన్లు మరణించగా, డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. గాజాలోని పాలస్తీనా పౌర రక్షణ దళాలను ఖాళీ చేయాల్సిందిగా మిలటరీ ఆదేశాలు జారీ చేసిన కొద్ది నిముషాలకే ఇజ్రాయిల్ వైమానిక దాడులు జరిపింది. శతఘ్ని గుళ్ల వర్షాన్ని కురిపించింది. హమాస్ అదుపులో వున్న బందీల్లో మరో ఇద్దరు మరణించారని ఇజ్రాయిల్ కేంపైన్ గ్రూపు హోస్టేజెస్ అండ్ మిస్సింగ్ ఫ్యామిలీస్ ఫోరమ్ సోమవారం ప్రకటించింది. 35ఏళ్ల సౌండ్ టెక్నీషియన్ యాగెవ్, వృద్ధుడు, చరిత్రకారుడైన అలెక్స్(76)ల మృతిపై దర్యాప్తు జరుపుతున్నామని మిలటరీ ప్రకటించింది. గతేడాది అక్టోబరు 7న జరిగిన దాడిలో వారిని వారి ఇళ్ల నుండి అదుపులోకి తీసుకున్నారు. చర్చలు ప్రారంభించినా ఎటూ తేల్చకుండా వారాల తరబడి కాలయాపన చేసిన ఫలితమే ఈ బందీల మృతి అని ఫోరమ్ వ్యాఖ్యానించింది. గత తొమ్మిది మాసాలుగా సాగుతున్న దాడుల్లో ఇప్పటివరకు గాజాలో మరణించిన వారి సంఖ్య 39,006కి చేరుకుంది.

గాయపడిన వారి సంఖ్య 89,818కి చేరుకుందని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. వెస్ట్ బ్యాంక్‌లో జరుగుతున్న దాడుల మృతుల్లో పిల్లలే ఎక్కువగా వుంటున్నారని యునిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. సగటున ప్రతి రెండు రోజులకు ఒక పాలస్తీనియన్ ఛైల్డ్ మరణిస్తున్నారని తెలిపింది. ఇప్పటివరకు 143మంది పిల్లలు చనిపోయారని పేర్కొంది. గత 24గంటల్లో 23మంది పాలస్తీనియన్లు మరణించగా, 91మంది గాయపడ్డారని తెలిపింది. సోమవారం ఉదయం గాజాలో మరో మూడు దాడులు జరిగాయని పేర్కొంది. సెంట్రల్ గాజాలో ఇజ్రాయిల్ మిలటరీ ప్రాంతంలో తమ సాయుధ విభాగం ఖసమ్ బ్రిగేడ్స్ స్వల్ప శ్రేణి క్షిపణులతో దాడులు జరిపినట్లు హమాస్ తెలిపింది.

అధికారుల నిర్లక్ష్యంతో పెద్దవాగు గండి

- బాధ్యులకు నోటీసులు : మంత్రి పొంగులేటి

ప్రజాశక్తి – హైదరాబాద్ బ్యూరో

అధికారుల నిర్లక్ష్యంతోనే పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ప్రాజెక్టును పరిశీలించి మాట్లాడారు. ప్రాజెక్టు మూడు గేట్లలో 40 వేల క్యూసెక్కుల వరదనీరు విడుదల అవుతుందని, 70 వేల క్యూసెక్కుల నీరు వచ్చినప్పుడు అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రాజెక్ట్‌కు గండి పడిందని చెప్పారు. సరైన సమయానికి గేట్లు ఎత్తి ఉంటే ఇంతటి ముప్పు జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులైన అధికారులకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు తెలిపారు.న ష్టం జరిగిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. 400 ఎకరాలు ఇసుక మేటతో పూడుకుపోయాయని, ఈ ఇసుక తీసేందుకు కొంత నగదు సాయం చేస్తామని తెలిపారు. ప్రాజెక్టుకు గండిపడిన చోట తక్షణ మరమ్మతుల కోసం సోమవారం ఉదయం ముఖ్యమంత్రితో మాట్లాడి రూ.8 కోట్లు మంజూరు చేయించినట్టు మంత్రి తెలిపారు.

ఐటిలో 14 గంటల పనిదినం అమలు చేస్తే

ఉద్యోగాల తొలగింపు

- కర్ణాటక ప్రతిపాదనను ఖండించిన సిఐటియు

న్యూఢిల్లీ : ఐటి, ఐటిఇఎస్, బిపిఒ సెక్టార్‌లో పని గంటలను రోజుకు 14 గంటలకు పెంచడానికి కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న చర్యలను సిఐటియు తీవ్రంగా ఖండించింది. వ్యక్తిగత జీవితం గడిపే ప్రాథమిక హక్కుపై దాడిగా దీనిని విమర్శించింది. ప్రస్తుతం కంపెనీల్లో ఉన్న మూడు షిఫ్టులకు బదులుగా రోజుకు రెండు షిఫ్టులకు వెళ్లడానికి ఇటువంటి చర్య వీలు కల్పిస్తుందని, ప్రస్తుతం ఉన్న శ్రామిక శక్తిలో మూడింట ఒక వంతు మందిని ఉద్యోగాల నుండి తొలగించడానికి దారితీస్తుందని సిఐటియు విమర్శించింది. ఐటి, ఐటిఇఎస్, బిపిఒ సెక్టార్‌లో పని గంటలను రోజుకు 14 గంటలకు పెంచేవిధంగా కర్ణాటక షాప్స్ అండ్ కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1961కు సవరణకు కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది రాష్ట్రంలోని కార్మిక వర్గంపై కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వం చేస్తున్న మూడో దాడిగా సిఐటియు తెలిపింది. మొదటిది 2023 ఆగస్టులో ఫ్యాక్టరీల చట్టానికి చేసిన సవరణలను అమల్లోకి తీసుకుని రావడం. దీని ద్వారా పనిగంటలను పెంచడం, రాత్రి షిఫ్టులకు మహిళా కార్మికులను అనుమతించడం. ఈ చర్యలను కార్మికులు, కార్మిక సంఘాలు విజయవంతంగా తిప్పికొట్టాయని తెలిపింది. ఇండస్ట్రియల్ ఎంప్లాయ్‌మెంట్ స్టాండింగ్ ఆర్డర్స్ యాక్ట్ నుంచి ఐటి, ఐటిఇఎస్ పరిశ్రమల మినహాయింపును మరో ఐదేళ్లు పొడిగించడాన్ని రెండో దాడిగా పేర్కొంది. ఇక మూడోది తాజాగా ఐటి, ఐటిఇఎస్, బిపిఒ సెక్టార్‌లో పని గంటలను రోజుకు 14 గంటలకు పెంచడానికి చట్ట సవరణల కోసం ప్రతిపాదన. వారానికి 72 గంటలు పనిచేయాలనే ఇన్ఫోసిస్ నారాయణమూర్తి ప్రతిపాదనకు అనుగుణంగా ఈ చర్య వుందని సిఐటియు విమర్శించింది. యజమానులను సంతోషపెట్టడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలకు అనుగుణంగానే ఇదంతా జరుగుతోందని సిఐటియు విమర్శించింది. ఇటువంటి సవరణ ప్రతిపాదనను కర్ణాటక ప్రభుత్వం విరమించుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఇలాంటి క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఐటి, ఐటిఇఎస్ ఉద్యోగులకు సంఘీభావంగా నిలవాలని కార్మికులకు ఈ సందర్భంగా సిఐటియు పిలుపునిచ్చింది.

జగన్‌కు తత్వం బోధపడలేదు

- మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

వైఎస్ జగన్‌కు ఇంకా తత్వం బోధపడినట్లు లేదని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రజలు, రాష్ట్రం పట్ల బాధ్యతతో ఉన్నామని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగన్ మాటలు, చేష్టలు, కుట్రల్లో అడుగడుగునా అధికారం దూరమైందనే బాధ, అక్రమార్జన ఆగిపోయిందనే ఆవేదన, ఫేక్ రాజకీయం పండడం లేదనే ఆవేదన, ఉనికి చాటుకోలేకపోతున్నామనే నిస్పృహ కనిపిస్తోందని విమర్శించారు. ప్రతిపక్ష హోదా కూడా రాని స్థాయి ఓటమి కట్టబెట్టింది ప్రజలు అని, దానికి కారణాలు ఇప్పటికైనా తెలుసుకుని వాస్తవాలు అంగీకరించాలని తెలిపారు.

జగన్ నిరసన తెలపడం విడ్డూరంగా ఉంది : డోలా

ఐదేళ్లపాటు రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన జగన్ మెడలో నల్ల కండువాలు వేసుకుని నిరసన తెలపడం విడ్డూరంగా ఉందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి విలేకరుల సమావేశంలో విమర్శించారు. జగన్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. టిడిపి కార్యాలయంలో టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కావలి ప్రతిభా భారతితో కలిసి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. వైసిపి నేతలకు అబద్ధాలు అడటం వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరి చేసిన వ్యక్తి కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ ప్లకార్డులతో నిరసన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బడ్జెట్‌పై మదుపర్ల భయాలు..!

- సెన్సెక్స్‌కు 102 పాయింట్ల నష్టం

ముంబయి : అమ్మకాల ఒత్తిడితో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. మంగళవారం పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 102 పాయింట్లు కోల్పోయి 80,502 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 22 పాయింట్లు తగ్గి 24,509 వద్ద నమోదయ్యింది. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు కాసేపటికే కోలుకున్నప్పటికీ.. మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 80,800 – 80,100 మధ్య కదలాడింది. దాదాపు 1953 షేర్లు రాణించగా.. 1575 స్టాక్స్ ప్రతికూలతను ఎదుర్కోగా.. మరో 116 షేర్లు యథాతథంగా నమోదయ్యాయి. నిఫ్టీలో విప్రో, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. గ్రాసిమ్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, టాటా కన్స్యూమర్, ఇన్ఫోసిస్ సూచీలు అధికంగా లాభపడ్డాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 1.3 శాతం, 0.85 శాతం చొప్పున లాభపడ్డాయి.

'ఉక్కు' ప్రయివేటీకరణను విరమిస్తున్నట్టు కేంద్రం ప్రకటించాలి

ప్రజాశక్తి – ఉక్కునగరం (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని విరమించుకుంటున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1257వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో కూర్చున్నవారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు డి ఆదినారాయణ, కెఎస్ఎన్ రావు, యు రామస్వామి మాట్లాడారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగ పరిశ్రమగా కొనసాగిస్తామన్న ప్రకటన చేయాలన్నారు. ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, వర్కింగ్ క్యాపిటల్ కేటాయించి పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు వేతన బకాయిలు, పర్మినెంట్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలని కోరారు. దీక్షల్లో నాయకులు మసేన్‌రావు, నరేష్ కుమార్, డొక్కా నర్సింగరావు, కె రాజబాబు, విల్లా రామ్మోహన్‌కుమార్ కె శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

రజకులకు సామాజిక రక్షణ చట్టం

- రజక వృత్తిదారుల సంఘం విజ్ఞప్తి

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

రజకులకు సామాజిక రక్షణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రజకులపై హత్యలు, అత్యాచార ఘటనలు, దాడులు జరుగుతున్నాయని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శ్రమకు తగ్గ వేతనం అడిగితే సాంఘిక గ్రామ బహిష్కరణ చేస్తున్నారని అన్నారు.

నంద్యాల జిల్లా, పాములపాడు మండలం, ఇస్కాల్ గ్రామంలో లింగస్వామి, చెన్నై కొత్తపల్లి మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన సాకలి సూర్యనారాయణ హత్యలు ఒకేరోజు జరిగాయని తెలిపారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంఘటలను అభ్యుదయ, లౌకిక, ప్రజాతంత్రవాదులు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బిసి తరగతులన్నింటికీ సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.

గ్రూమ్ ఇండియా కొత్త సిఇఒగా సంజయ్ ఎనిశెట్టి

హైదరాబాద్ : నేచురల్ సలోన్‌గా గుర్తింపు పొందిన గ్రూమ్ ఇండియా సలోన్ అండ్ స్పా, తమ కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిఇఒగా సంజయ్ ఎనిశెట్టిని నియమించుకున్నట్లు వెల్లడించింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వచ్చిందని ఆ సంస్థ పేర్కొంది. పెట్టుబడులు, స్టార్టప్ రంగంలో ఎనిశెట్టికి 18 సంవత్సరాలకు పైగా విస్తృతమైన పరిజ్ఞానం, అనుభవం ఉందని నేచురల్స్ సెలూన్స్ సహ వ్యవస్థాపకుడు, సిఎండి సి కె కుమారవేల్ పేర్కొన్నారు. ఎనిశెట్టి నాయకత్వంలో వృద్ధి, ఆవిష్కరణ, విజయాల కొత్త అధ్యాయం కోసం తాను ఎదురు చూస్తున్నానని పేర్కొన్నారు.

రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- బాబాయ్ హత్యపై జగన్ ఢిల్లీలో ధర్నా ఎందుకు చేయలేదు : వైఎస్ షర్మిల

ప్రజాశక్తి–అమరావతి బ్యూరో

భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. పొరుగున వున్న తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తరహాలో చంద్రబాబు ప్రభుత్వం కూడా రైతాంగానికి రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సోమవారం ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టానికి తూట్లు పొడుస్తున్నా.. చంద్రబాబు ప్రభుత్వం గానీ, గతంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం గానీ కేంద్రాన్ని నిలదీయలేకపోయాయని విమర్శించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు రైతాంగానికి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతోపాటు ప్రాజెక్టుల నిర్మాణాలన్నింటినీ అటకెక్కించారని విమర్శించారు. వినుకొండలో వ్యక్తిగత కక్షలతో హత్య జరిగితే రాజకీయ హత్యగా జగన్ గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. రాజకీయ హత్యలపై ఢిల్లీలో ధర్నా చేస్తానన్న జగన్... బాబాయ్ వివేకానందరెడ్డి హత్యపై ఎందుకు ఢిల్లీలో ధర్నా చేయలేదని ప్రశ్నించారు.

'ఎయిర్ బ్రీతింగ్ ప్రొపల్షన్' సక్సెస్

ప్రజాశక్తి – సూళ్లూరుపేట

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) సోమవారం ఉదయం ఏడు గంటలకు ఎయిర్ బ్రీతింగ్ ప్రొపల్షన్ టెక్నాలజీ ప్రదర్శనకు సంబంధించి రెండో ప్రయోగాత్మక విమానాన్ని విజయవంతంగా నిర్వహించింది. రాకెట్‌కు ఇరువైపులా ప్రొపల్షన్ సిస్టమ్ ఆర్‌హెచ్ –560 సౌండింగ్ సమరూపంగా అమర్చబడింది. ఎయిర్ బ్రీతింగ్ ప్రొపల్షన్ సిస్టమ్ విజయవంతమైన ఇగ్నిషన్‌తో పాటు సౌండింగ్ రాకెట్ యొక్క ఫ్లైట్ టెస్ట్ సంతృప్తికరమైన పనితీరును సాధించింది. విమానంలో దాని పనితీరును అంచనా వేయడానికి దాదాపు 110 పారామీటర్‌లు పర్యవేక్షించబడ్డాయి. ఎయిర్ బ్రీతింగ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ యొక్క తదుపరి దశ అభివృద్ధికి మిషన్ నుండి ఫ్లైట్ డేటా ఉపయోగపడుతుంది. మిషన్‌కు ముందు, విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్, లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్, ప్రొపల్షన్ కాంప్లెక్స్, సిఎస్ఐఆర్, నేషనల్ ఏరోస్పేస్ లేబొరేటరీస్ సహా పలు ఇస్రో కేంద్రాలలో బహుళ భూ పరీక్షలు జరిగాయి. ఇది అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల ప్రదర్శన కోసం ఖర్చుతో కూడుకున్న ఫ్లయింగ్ టెస్ట్ బెడ్‌గా ఉపయోగించబడేలా రూపొందించబడింది. ఇస్రో సౌండింగ్ రాకెట్ల కుటుంబంలో ఇది అత్యంత భారీ సౌండింగ్ రాకెట్.

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS
మంగళగిరి బ్రాంచ్, రిజిస్టర్డ్ కార్యాలయం : 29/1, డి.నెం.ఎఫ్-427 & 428, అంకమ్మ ప్లాజా, 1వ అంతస్తు, 8వ వార్డు, తెనాలి రోడ్డు. ఇ-మెయిల్ : mangalagiri@canfinhomes.com. ఫోన్ : 7625079244, ల్యాండ్‌లైన్ 08645-234589, CIN : L85110KA1987PLC008699.
స్వాధీనత ప్రకటన (రూల్ 8(1) (స్థిరాస్తి కొరకు))
తేదీ : 22.07.2024 ప్రదేశం : మంగళగిరి — సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఫారం జి
ఫ్యాషన్ ఇన్నోవేషన్స్ క్రాఫ్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానం
తేదీ : 23.07.2024 ప్రదేశం : ...

ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) (CIN:L36911RJ1996PLC011381)
అనుబంధం 4 (చూడండి రూల్ 8(1))స్వాధీనతా ప్రకటన
తేదీ : 23-07-2024, ప్రదేశం : ఉప్పులపాలెం — సం/- అధీకృత అధికారి, ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
నరసరావుపేట బ్రాంచ్, డి.నెం.12-13అ/3, గోదావరి హైట్స్, వినుకొండ రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522601. ఫోన్: 08647-231400, E-Mail: iob2969@iob.in
స్వాధీనత ప్రకటన (APPENDIX-IV) (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు))
తేదీ : 20-07-2024 ప్రదేశం : నరసరావుపేట — అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
నరసరావుపేట బ్రాంచ్, డి.నెం.12-13అ/3, గోదావరి హైట్స్, వినుకొండ రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522601. ఫోన్: 08647-231400, E-Mail: iob2969@iob.in
స్వాధీనత ప్రకటన (APPENDIX-IV) (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు))
తేదీ : 20-07-2024 ప్రదేశం : నరసరావుపేట — అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
నరసరావుపేట బ్రాంచ్, డి.నెం.12-13అ/3, గోదావరి హైట్స్, వినుకొండ రోడ్డు, నరసరావుపేట - 522601. ఫోన్: 08647-231400, E-Mail: iob2969@iob.in
డిమాండ్ నోటీసు
తేదీ : 22-07-2024, స్థలం : నరసరావుపేట — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

శాంతి నియామకంపైనే ఆరోపణలు

- విచారణ అనంతరం చర్యలు
- దేవాదాయశాఖ మంత్రి ఆనం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి నియామకంపైనే ఆరోపణలు ఉన్నాయని, వాటిపై విచారణ జరుగుతుందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. విచారణలో అక్రమాలు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. సోమవారం అసెంబ్లీ లాబీల్లో మంత్రి మీడియాతో చిట్‌చాట్ చేశారు. శాంతి నియామకం జరిగినప్పుడు ఐపిఎస్ అధికారి పిఎస్‌ఆర్ ఆంజనేయులు ఎపిపిఎస్‌సి లో కీలకంగా ఉన్నారని, ఒకవేళ నియామకంలో తప్పులు జరిగితే ఆయన కూడా బాధ్యులవుతారని అన్నారు. శాఖాపరమైన విచారణ ముగిసిన తరువాత ఆరోపణలు నేరుగా ఎపిపిఎస్‌సికి వివరణ కోరతామన్నారు. శాంతి విశాఖలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడు వివాదాస్పద చర్యలకు పాల్పడినట్లు ఫిర్యాదులు ఉన్నాయన్నారు. ప్రేమ సమాజం ఇతర భూముల విషయంలో ఆమెపై ఉన్న ఆరోపణలపైనా విచారణ జరుగుతుందన్నారు. విశాఖ భూదందాలో శాంతితోపాటు సుభాష్ పాత్ర ఉన్నట్లు వచ్చిన ఫిర్యాదులపైనా విచారణ చేస్తున్నామన్నారు. ఆధారాలు సేకరణ పూర్తయ్యాక అసెంబ్లీ ముందుంచుతామని మంత్రి వెల్లడించారు. పులిచింతల ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో 46 ఆలయాలు పునర్మిర్మాణం చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం రూ.36 కోట్ల పరిహారం నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆలయ నిర్మాణాలు జరిగితే నిధులు విడుదలవుతాయని తెలిపారు.

వైసిపి సభ్యులను అడ్డుకున్న పోలీసులు

- తీవ్రంగా స్పందించిన జగన్ • నల్ల కండువాలతో సభకు హాజరు
- 50రోజుల్లోనే అన్నిరంగాల్లో ప్రభుత్వం విఫలం: జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, తెలుగుదేశం ప్రభుత్వ హత్యారాజకీయాలను నిరసిస్తూ నల్లని కండువాలతో చేతిలో ప్లకార్డులు, పోస్టర్లతో శాసనసభ సమావేశాలకు హాజరయ్యేందుకు వస్తున్న వైసిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ గేట్‌వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ప్లకార్డులు, పోస్టర్లను సభలోకి అనుమతించేది లేదంటూ వారి చేతుల నుండి లాక్కొని చించి వేశారు. దీంతో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి శాసనసభా పక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోకి మమ్మల్ని వెళ్లకుండా అడ్డుకునే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, వైసిపి సభ్యులకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. తమను అడ్డుకున్న అధికారిని పేరుతో పిలుస్తూ జగన్‌మోహన్ రెడ్డి 'అధికారం ఈ ప్రభుత్వానికి శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలి..' అని అన్నారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎక్స్‌లో చేసిన పోస్టులోనూ ఈ విషయాన్ని జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తావించారు. 'కేవలం 50 రోజుల్లోనే ఈ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందింది. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఈ అరాచకపాలన వల్ల ప్రజల్లో భయోత్పాతం మొదలైంది. అందుకే ప్రభుత్వం వేసే ప్రతి అడుగులోనూ భయం కనబడుతోంది' అని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్రం ఒక ఏడాదిలో ఏడు నెలలు ఓట్ ఆన్ ఎక్కౌంట్ మీదే నడుస్తోందని విమర్శించారు.

అమరావతి నిర్మాణం ఎలా?

- గవర్నర్ విస్మరించిన కీలకాంశం
- ఏమి చేస్తామో చెప్పని ప్రభుత్వం
- మూడు రాజధానుల ప్రస్తావనతో ముగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అత్యంత కీలకమైన రాజధాని అమరావతి నగర నిర్మాణ అంశం గవర్నర్ ప్రసంగంలో విస్మరణకు గురైంది. ఉభయ సభల సభ్యుల నుద్దేశించి సోమవారం చేసిన ప్రసంగంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ రాజధానికి సంబంధించి గత ప్రభుత్వ చర్యలను ప్రస్తావించడానికే పరిమిత మైనారు. రానున్న రోజుల్లో రాజధాని నిర్మాణం ఎలా చేయనున్నారన్న అంశాన్ని ఆయన చెప్పలేదు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రాధాన్యతగా ప్రకటించారు. దీంతో అమరావతి అంశం చర్చనీయాంశం అవుతోంది. టిడిపి ప్రభు త్వం అధికారంలోకి రాగానే అమరావతి, పోలవరం రెండిటినీ ప్రాధాన్యతగా తీసుకుంటామని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఎ.పి. అంటే అమరావతి, పోలవరం అని ఆయన ప్రకటించారు. పోలవరం, అమరావతి పర్యటనలూ జరిపారు. దీంతో అమరావతి నిర్మాణం అంతో ఇంతో ముందుకు వెళుతుందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమైంది. తీరా అసెంబ్లీలో కీలకమైన గవర్నర్ ప్రసంగంలో దీన్ని పూర్తిగా విస్మరించారు. ప్రస్తుతం అమరావతికి నిర్మించాలంటే ఎంత కాదన్నా కనీసం రూ.30 వేల కోట్ల అవసరం ఉంటుంది. 10 సంవత్సరాల క్రితం మొత్తంగా రూ.45 వేల కోట్ల అంచనాలు రూపొందించగా రూ.9 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేశారు. గత ఐదేళ్లలో ఎక్కడికక్కల పనులు నిలిచి పోయాయి. 'మరోవైపు రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది. ఏమి చేయాలన్నా ఆలోలించాల్సిన పరిస్థితి వచ్చింది' అని గవర్నర్ తెలిపారు.

పోలవరం నిర్వాసితుల ప్రస్తావన లేదు...

పోలవరం ప్రాజెక్టు 2019 వరకూ 72 శాతం పూర్తి చేశామని గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. అదే సమయంలో 2024 వరకూ 22 శాతమే పునరావసం జరిగింది. గత టిడిపి ప్రభుత్వంతో పాటు, వైసిపి ప్రభుత్వం కూడా నిర్వాసితుల పట్ల అదే నిర్లక్ష్య వైఖరి అనుసరించింది. తాజాగా గవర్నర్ ప్రసంగంలోనూ అదే వైఖరి వ్యక్తమైంది.

అసెంబ్లీలో 2 బిల్లులు

గవర్నరును రాజమార్గంలో తీసుకొచ్చాం: స్పీకరు అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అసెంబ్లీలో ప్రభుత్వం తరపున రెండు బిల్లులు రానున్నాయని శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు చెప్పారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు బిల్లుతోపాటు వైద్య యూనివర్సిటీల పేరు మార్పు బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీ లోని ఆయన కార్యాలయంలో విలేకరులతో ఇష్టాగోష్టిగా సోమవారం మాట్లాడారు. రాష్ట్ర విభజన తరువాత అమరావతిలో ప్రారంభమైన సమావేశాల నుంచి గవర్నరును 7వ నెంబర్ ప్రవేశమార్గం ద్వారా తీసుకొచ్చి స్పీకరు కార్యాలయం నుంచి సభలోకి తీసుకెళ్లేవారు. ఈసారి 8వ నెంబరు ప్రవేశ మార్గం ద్వారా తీసుకొచ్చి సభ్యుల మధ్యలో నుంచి చైర్ వద్దకు తీసుకెళ్లారు. గవర్నరును రాజమార్గంలో తీసుకొచ్చామని అయ్యన్న పాత్రుడు ఈ సందర్భంగా చెప్పారు. ఈ నెల 26 వరకు సమావేశాలు జరుగుతాయని అన్నారు. బిల్లుల తోపాటు ప్రభుత్వం కొన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేయనుందని తెలిపారు. ఈసారి సుమారు 80 మంది కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని అన్నారు. వీరికి త్వరలో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. లోక్‌సభ స్పీకరుతో పాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు వంటి వారితో ఈ తరగతులు నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం డిప్యూటీ స్పీకరు లేరని, ఈ పదవి భర్తీ అయ్యే వరకు నలుగురు ప్యానల్ స్పీకర్లను నియమిస్తామని తెలిపారు. అమరావతిలో మంత్రులు, ఎమ్మెల్యేల నివాస భవనాలను 6 నెలల్లో పూర్తిచేయాలని సిఆర్‌డిఎ అధికారులను ఆదేశించానని గుర్తుచేశారు. అధికారులు మాత్రం 9 నెలల సమయం కావాలని కోరారని చెప్పారు.

స్వాధీనత ప్రకటన

ఈడల్వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

సిఐఎన్ : U67100MH2007PLC174759

రిటైల్ సెంట్రల్ & నమోదిత కార్యాలయం: ఈడల్వీస్ హౌస్, కార్యాలయం సిఎస్‌టి రోడ్, కలిన, ముంబాయి 400098

ఏదైతే ఇక్కడ పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (యాక్ట్), 2002 మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీత(లు), సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న బాకీపడిన మొత్తం తిరిగి చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఆ తరువాత, SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద క్రమంగా ట్రస్ట్ వివరాలలో దిగువ పేర్కొన్న ట్రస్టీగా దీని సామర్థ్యంలో సొంతంగా/వ్యవహరిస్తున్నదానిగా **ఈడల్వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**కు సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఫైనాన్షియల్ అసెట్స్‌ను కేటాయించారు. సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క షూస్‌లోకి ఇఎఆర్‌సి అడుగుపెట్టింది మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు వడ్డీలు ఆర్థిక ఆస్తులతో పాటు అంతర్లీన సెక్యూర్డ్ ఇంట్రస్ట్, హామీలు, తాకట్టుపెట్టినవి రుణగ్రహీత పొందే ఆర్థిక సహాయానికి సంబంధించి ఇఎఆర్‌సిలో ఇవ్వబడ్డాయి మరియు ఇఎఆర్‌సి అన్ని హక్కులను సురక్షిత రుణదాతగా ఉపయోగించుకుంటుంది.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీత(లు), సహ రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దిగువసంతకందారు అయిన **ఈడల్వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి పేర్కొన్న ప్రతి ఆస్తికి వ్యతిరేకంగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతని అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరుచుకున్నారు.

క్ర సం.	అసైనర్ పేరు	ట్రస్ట్ పేరు	లోన్ ఎకౌంట్ నంబరు	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనత తేది	స్వాధీనతా విధానం
1.	హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్	EARC TRUST SC 482	3318349	1) మెసెర్స్.మురళీధర్ క్యాటరర్స్ ("రుణగ్రహీత") 2. శ్రీ.ఎమ్.వి.వి.ఎన్.మురళీధర్ (సహ-రుణగ్రహీత) 3. శ్రీమతి. ముప్పిరిశెట్టి దుర్గా భవాని (సహ రుణగ్రహీత)	13.03.2024 & Rs. 13,12,650.67 as on 13.03.2024	16-07-2024	లాంఛనప్రాయ స్వాధీనత

ఆస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్ (520010), కృష్ణాజిల్లా, విజయవాడ, మొఘల్‌రాజపురం, సిఎస్ఐ చర్చి రోడ్డు, బండ్లదొడ్డి సెంటర్, పాత మూల్యాంకనం నం.24869ఎ, ప్రస్తుత మూల్యాంకనం నం.24816డి/2, ప్రస్తుత మున్సిపల్ వార్డు నం.27/4, మున్సిపల్ వార్డు నం.27/3, ఆర్.ఎస్.నం.17/1, ఆర్‌సిసి భవనం (జి+3 అంతస్తులు) మొత్తం ఆ బేరింగ్ ఇంటి నం.32-11/1 వద్ద విస్తీర్ణం 65 చ.గ.లు. లేదా 54.65 చ.మీ.లు. మరియు క్రింది విధమైన హద్దులు : ఆస్తి వివరాలు : 65 చ.గ.లు. **స్వతంత్ర భవనం సరిహద్దులు : తూర్పు:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **దక్షిణం :** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, **పడమర :** పరసా ఆదాం కుమారుల ఆస్తి, **ఉత్తరం :** మెట్లకేస్‌కు ప్రక్కనే మార్గం మరియు విక్రేతల ఆస్తి.

రుణగ్రహీతలు జాగ్రత్త ఏమనగా సెక్యూర్డ్ అసెట్స్ విడిపించుకొనుటకు, మీకు లభించిన సమయం మేరకు, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలు అహ్వానించడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలిచిన వారు క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ ఈడల్వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు మొత్తం చెల్లించి జరుపవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది: 23.07.2024

సం/- అధీకృత అధికారి
ఈడల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

Edelweiss Asset Reconstruction

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జైళ్ల శాఖ
టెండర్ నోటీసు

నం.పి మరియు ఎల్4/03/2024, తేది : 19.07.2024

2024-24 సంవత్సరం కొరకు రాష్ట్రంలోని అన్నీ జైళ్లలో "యూనిఫారం కిట్ ఆర్టికల్స్ అండ్ స్టేన్‌లెస్ స్టీల్ ఆర్టికల్స్" సరఫరా కొరకు 22.08.2024న మ.1 గం. వరకు స్టాంపుతో పాటు సీల్డ్ టెండర్లను ఆహ్వానించడమైనది. 21.08.2024, సా.5 గం. వరకు టెండర్ ఫారం తో షెడ్యూళ్లను పొందగలరు. కమిటీ మీటింగ్ 22.08.2024, మ.2 గం. జరుగును.

సం/- జైళ్ల మరియు దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి.

DIPRNo.13730/CL/ADVT/1/1/2021-22

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్
పవర్ సిస్టమ్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్
(శక్తి మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం)
బెంగళూరు: 560070
టెలిఫ్యాక్స్ నం.080-26713758, 9900097375,
ఇ-మెయిల్: E-mail: pstinpti.taining@gmail.com

ట్రాన్స్‌మిషన్ & డిస్ట్రిబ్యూషన్ లో 26 వారాల పిజిడిసి ప్రకటన (33వ బ్యాచ్)

"ట్రాన్స్‌మిషన్ & డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ (33వ బ్యాచ్:) లో 26 వారాల పిజిడిసి సెప్టెంబర్, 2024 నుండి ఎన్‌పిటిఐ (పిఎస్‌టిఐ), బెంగళూరు వద్ద ప్రారంభమగుతాయి. ఈ కోర్సు నిమిత్తం ఇఇ, ఇఇఇ & పవర్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేట్ ఇంజినీర్స్ అర్హత కలిగియుంటారు. ప్రాస్పెక్టస్ & దరఖాస్తు ఫారం ను మా వెబ్‌సైట్:www.nptibangalore.comనుండి డౌన్‌లోడ్‌చేసుకోవచ్చును.

దరఖాస్తు స్వీకరణ కొరకు చివరి తేది: 23.08.2024.

పవర్ సెక్టార్‌లో ఐదు దశముల సేవలు

CBC 34107/12/0010/2425

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

VISTAAR FINANCE

నమోదిత కార్యాలయం: ప్లాట్ నెం. 59 మరియు 60-23, 22వ క్రాస్, 29వ మెయిన్ బిటిఎమ్, 2వ స్టేజ్, బెంగళూరు-560076. www.vistaarfinance.com

అనుబంధం IV (రూల్ 8(1) చూచుట)

స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మెసర్స్ విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారైన దిగువ సంతకందారుడు,సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002, క్రింద మరియు యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) నిభంధనల ప్రకారం, 22-04-2024 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. **లోను ఎ/సి నెం.0291SBML00076** పిలువబడిన **రుణగ్రహీత(లు) శ్రీ/శ్రీమతి.మహమ్మద్ ఖలీల్ మరియు శ్రీ/శ్రీమతి. నీలోఫర్ సుల్తానా మహమ్మద్ మరియు బషీర్ మహమ్మద్,** నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి **రూ॥25,89,060.86/- (ఇరవై ఐదు లక్షల ఎనభై తొమ్మిది వేల అరవై రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) 19-04-2024** నాటికి పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని వాస్తవ చెల్లింపు భవిషత్తు వడ్డీ, ఇతర ఛార్జీలు మొదలైన వాటితో తిరిగి చెల్లించాలని నోటీసు జారీ చేయడమైంది.

రుణగ్రహీత(లు) మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 లోని సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి అందించిన అధికారాలను అధ్యయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తిని **20 జులై, 2024**న దిగువసంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నాడు.

రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు **19-04-2024** నాటికి **రూ॥25,89,060.86/- (ఇరవై ఐదు లక్షల ఎనభై తొమ్మిది వేల అరవై రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే)** మరియు దానిపిమ్మట వడ్డీ చెల్లించి జరుపవచ్చు.

రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

స్థిరాస్తి వివరణ: మచిలీపట్నం (ఆర్.ఓ) జిల్లా సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలోని బందరు (మచిలీపట్నం) గ్రామంలో డో.నం.4/789-5 వద్ద ఉన్న స్థిరాస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కొలిచే పరిధి 228 చ.గ.లు., 2052 చ.అ.లు. క్రింది విధంగా ఉన్న **సరిహద్దులు :** తూర్పు : రాజవీధి 36", దక్షిణం : ఎమ్‌డి హాజి దారి 62.6", పడమర : ఎమ్‌డి. హాజి దారి 36", ఉత్తరం : ఎమ్‌డి. మస్తాన్ ప్లాట్ నం.62.6".

తేది:20-07-2024
ప్రదేశం:మచిలీపట్నం

అధీకృత అధికారి
విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

అమెరికా అధ్యక్ష ఎన్నికలు
బైడెన్‌కు బదులుగా పోటీ చేసేదెవరు ?

కమలా హారిస్

మిఛెలె ఒబామా

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి ప్రస్తుత అధ్యక్షులు జో బైడెన్ తప్పుకోవడంతో డెమొక్రటిక్ పార్టీ కొత్త అభ్యర్థి ఎవరనే దానిపై చర్చలు జరుగుతున్నాయి. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై పోటీ చేసేందుకు ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కే అవకాశం లభిస్తుందని అంతర్జాతీయ మీడియా ఏక గొంతుకలో చెబుతోంది. బైడెన్ కూడా కమలా హారిస్‌కే మద్దతు పలకడంతో ఆమె బరిలోకి దిగుతారని అంతా భావిస్తు న్నారు. కమలా హారిస్ కోసం తాను పనిచేస్తానని బైడెన్ చెప్పారు. బైడెన్ వ్యాఖ్యలను అనుసరించి, అధ్యక్ష ఎన్నికల ప్రచారం కోసం నిధుల సేకరణ కోసం డెమొక్రటిక్ పార్టీ ఖాతా పేరును హారిస్ ఫర్ ప్రెసిడెంట్ అని కూడా మార్చారు. తొలి ఐదు గంటల్లోనే 4.67 మిలియన్ డాలర్లకు పైగా విరాళాలు వచ్చినట్లు సమాచారం. కమలా హారిస్ కూడా బైడెన్ తనను అధ్యక్ష అభ్యర్థిగా అంగీకరించినందుకు చాలా సంతోషంగా ఉందని, ట్రంప్‌ను, ఆయన ఎజెండాను ఓడించేందుకు డెమొక్రటిక్ పార్టీని, దేశాన్ని ఏకం చేయడం తన బాధ్యత అని ఇప్పటికే ప్రకటించారు. హిల్లరీ క్లింటన్, బిల్ క్లింటన్, ఎలిజబెత్ వారెన్, అలెగ్జాండ్రియా ఒకాసియో-కోర్టెజ్ సహా సీనియర్ నేతలు కూడా కమలా హారిస్‌కు తమ మద్దతు ప్రకటించారు. డెమొక్రటిక్ పార్టీ కొత్త అభ్యర్థి రేసులో కమలా హారిస్‌తో పాటు పెన్సిల్వేనియా గవర్నర్ జోష్ షాపిరో, నార్త్ కరోలినా గవర్నర్ రాయ్ కూపర్, మిచిగాన్ గవర్నర్ గ్రెట్చెన్ విట్మర్, కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్, అరిజోనా సెనేటర్ మార్క్ కెల్లీ ఉన్నారు. వీరికి ఉన్న అవకాశాలను కూడా కొట్టి వేయలేమని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు కమలా హారిస్ ట్రంప్‌ను ఓడించలేరని, కమలా హారిస్‌ను బలిపశువును చేయకూడదనే అభిప్రాయాలు కూడా పార్టీలో ఉన్నాయి. బైడెన్‌కు ప్రత్యామ్నాయ పేర్లలో ప్రముఖమైనది మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా భార్య మిచెల్ ఒబామా. ఓటర్లు ఎక్కువగా ఇష్టపడే అభ్యర్థి మిచెల్ అని ఇప్పటికే కొన్ని వార్తలు కూడా వచ్చాయి. గతంలో బైడెన్‌ను అధ్యక్ష అభ్యర్థిగా అంగీకరించిన బరాక్ ఒబామా.. కమలా హారిస్‌ను అంగీకరించకపోవడం కూడా గమనార్హం. కన్వెన్షన్ ద్వారానే నామినీని ఎన్నుకోవాలని బరాక్ ఒబామా అభిప్రాయపడ్డారు. మాజీ స్పీకర్ నాన్సీ పెలోసీ కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. బైడెన్‌ను రేసు నుండి తప్పించడంలో ఒబామా, నాన్సీ పెలోసీ ప్రధాన పాత్ర పోషించారని వార్తలు వస్తున్నాయి. మరోవైపు చర్చించే అభ్యర్థిని ఎన్నుకోవాలని కొంత మంది డెమోక్రటిక్ పార్టీ నాయకులు చెబుతున్నారు. 'అందరు నామినీలు తప్పనిసరిగా వినాలి, వారి ఎజెండాలను చర్చించాలి. ప్రజాస్వామ్యం డెమొక్రటిక్ పార్టీ యొక్క ప్రాథమిక సూత్రం. మనం దానిని ఆచరించకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించలేము' మరియాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆగస్టు 19న చికాగోలో జరిగే డెమోక్రటిక్ నేషనల్ కమిటీ సమావేశంలో అభ్యర్థిని ప్రకటిస్తారు. దేశ వ్యాప్తంగా 4,000 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. వీరిలో 3,800 మందికి పైగా ప్రతినిధులు బైడెన్‌కు అండగా నిలిచారు. అందువల్ల, బైడెన్ ఆమోదించిన కమలా హారిస్‌కు అభ్యర్థిత్వానికి మార్గం సులభం అవుతుంది. అధ్యక్షురాలిగా ఎన్నికైతే కమలా హారిస్ అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా, బరాక్ ఒబామా తర్వాత రెండో నల్లజాతి అధ్యక్షురాలిగా అవతరిస్తారు. దక్షిణాసియాకు చెందిన తొలి మహిళా అధ్యక్షురాలిగా కూడా కమల రికార్డు సృష్టించనున్నారు. బైడెన్‌ను ఓడించడం కంటే కమలను ఓడించడం సులభమని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడాన్ని కూడా మనం గుర్తు పెట్టుకోవాలి.

ఒపిఎస్ పునరుద్ధరణకు ఎటువంటి ప్రతిపాదనా లేదు

- కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి పాత పెన్షన్ స్కీమ్ (ఒపిఎస్) పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఎలాంటి ప్రతిపాదన లేదని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. ఒక ప్రశ్న కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

కేంద్రీయ విద్యాలయాలు, నవోదయాల్లో టీచింగ్, నాన్ టీచింగ్ ఖాళీలు 92,365

దేశంలోని కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాల్లో 92,365 టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2024 మార్చి 31 నాటికి కేంద్రీయ విద్యాలయాల్లో 6,653, నవోదయ విద్యాలయాల్లో 4,675 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2024 మార్చి 31 నాటికి కేంద్రీయ విద్యాలయాల్లో 56,783, నవోదయ విద్యాలయాల్లో 24,254 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

సెంట్రల్ వర్సిటీల్లో 2,648 టీచింగ్, 4,340 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీ

సెంట్రల్ యూనివర్సిటీల్లో 2,648 టీచింగ్, 4,340 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ మేరకు లోక్‌సభలో ఒక ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2024 ఏప్రిల్ ఒకటి నాటికి ఎస్‌సి 736, ఎస్‌టి 466, ఒబిసి 1,446 మొత్తం 2,648 రిజర్వ్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అలాగే 2024 ఏప్రిల్ ఒకటి నాటికి ఎస్‌సి 1,466, ఎస్‌టి 914, ఒబిసి 1,960 మొత్తం 4,340 రిజర్వు నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.

వ్యవసాయ పరికరాలపై జిఎస్‌టి తగ్గించాలనే వినతిపై కౌన్సిల్ నిర్ణయం తీసుకోలేదు

వ్యవసాయ పరికరాలపై జిఎస్‌టి రేటు తగ్గించాలనే వినతిపై జిఎస్‌టి కౌన్సిల్ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి అన్నారు. వ్యవసాయ పరికరాలపై జిఎస్‌టి తగ్గించాలని వినతి అందిందని అన్నారు. లోక్‌సభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రైతులు ఉపయోగించే ట్రాక్టర్లు, యంత్రాలు, ఇతర పరికరాలపై జిఎస్‌టి రేటు తగ్గించాలని వినతి అందిందని అన్నారు. అయితే జిఎస్‌టి కౌన్సిల్ ప్రతిపాదనల మేరకే జిఎస్‌టి రేటు మినహాయింపు ఉంటుందని తెలిపారు.

బీహార్‌కు ప్రత్యేక హోదా కుదరదు

బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వడం కుదరదని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పింది. సోమవారం లోక్‌సభలో కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రణాళిక సహాయం కోసం ప్రత్యేక హోదా గతంలో నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్ (ఎన్‌డిసి)తో కొన్ని రాష్ట్రాలకు మంజూ రు చేశారని తెలిపారు. కొండలు, కష్టతరమైన భూభాగం, తక్కువ జనాభా సాంద్రత, గిరిజన జనాభాలో గణనీయమైన వాటా, పొరుగు దేశాలతో సరిహద్దు రాష్ట్రాలు, ఆర్థిక, అవస్థాపన వెనుకబాటుతనం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్షీణత వంటి ఐదు అంశాలు ఆధారంగా ప్రత్యేక హోదా ఇస్తారని తెలిపారు. రాష్ట్రాల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి ఈ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ప్రత్యేక హోదా కోసం బీహార్ అభ్యర్థనను ఇంటర్-మినిస్టీరియల్ గ్రూప్ (ఐఎంజి) పరిగణించిందని, ఇది 2012 మార్చి 30న తన నివేదికను సమర్పించిందని తెలిపారు. బీహార్‌కు ప్రత్యేక హోదా అంశమే లేదని అన్నారు.

ఫారం నం. ఐఎన్ సి-26
(కంపెనీల (ఇన్ కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30 అనుసరించి)

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసును "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "తెలంగాణ రాష్ట్రం" కు మార్చుట కొరకు దినపత్రికలో ప్రచురించబడు ప్రకటన

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13(4) మరియు కంపెనీల (ఇన్ కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30(6)(ఎ) విషయంలో

మరియు

అశ్రియా ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో శ్రీ వర్ష హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్) (సిఐఎన్: U85500AP2006PTC049022) దీని రిజిస్టర్డు ఆఫీసు : డోర్ నం. 54-20-9/6, తిమ్మరుసు స్ట్రీట్, శ్రీనగర్ కాలనీ, విజయవాడ, ఆం.ప్ర. -520011 విషయంలో

ఇందుమూలంగా సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ దాని రిజిస్టర్డు ఆఫీసును "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "తెలంగాణ రాష్ట్రం"కి మార్చుటకు కంపెనీకి వీలుగా 8 జూలై, 2024న నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క నియమాలలో మార్పును ధృవీకరించాలని కోరుతూ కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 13 క్రింద రీజనల్ డైరెక్టర్, ఆగ్నేయ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంరారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500068, తెలంగాణకు కంపెనీ దరఖాస్తు చేయ ప్రతిపాదిస్తుంది.

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ఎవరైనా వ్యక్తికి ఏవేని ఆసక్తి కలిగియున్న వారు, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకు గల కారణాలు చూపుతూ, ఒక అఫిడవిట్ ద్వారా దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి, దాని రిజిస్టర్డు ఆఫీసుకు ఒక కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు (14) రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, ఆగ్నేయ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500068, తెలంగాణ వారికి వ్యక్తిగతంగా కానీ, మీ ప్రతినిధి ద్వారా కానీ లేదా రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును.

డోర్ నం. 54-20-9/6, తిమ్మరుసు వీధి, శ్రీనగర్ కాలనీ, విజయవాడ, ఆం.ప్ర. - 520011
అశ్రియ ఎడ్యుకేషనల్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్
(గతంలో శ్రీ వర్ష హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ గా పేరు గలది)

తరపున

తేది 23-07-2024
ప్రదేశం : విజయవాడ

సీమా బొప్పన
డైరెక్టర్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : విజయవాడ
డోర్ నెం. 54-15-18/6, యలమంచిలి కాంప్లెక్స్ (స్పెన్సర్స్) ఎదురుగా, విజయవాడ-520008. ఫోన్: 0866-2468600

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **కెనరా బ్యాంక్** వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** అనే ప్రాతిపదికన **విక్రయించబడునని** యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 14-08-2024, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ ఖాతా నెం. 209272434, తేది: 12-08-2024, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

కెనరా బ్యాంక్, చినఅవుటపల్లి బ్రాంచ్ (13368), ఫోన్: 08676-257264, 9440905164

1. ఋణగ్రహీత(లు): లేటు శ్రీ చొప్పర స్టాలిన్ మరియు చొప్పర స్టాలిన్ యొక్క చట్టపరమైన వారసులు.
బకాయి మొత్తం: 30.06.2024 తేదీ నాటికి రూ. 7,81,095/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, గన్నవరం గ్రామ పంచాయితీ మరియు గ్రామం, విజిటిఎమ్ ఉడాలో ఆర్.ఎస్.నెం. 385/6, 401/9, 402/11, విజయవాడ ఫైల్ నెం. C2/11727/08 మరియు ఆర్.ఎల్.పి.నెం. 172/2011, ప్లాన్ ప్రకారం ప్లాట్ నెంలు. 27, 28, 38, 39 నందు ఎ. 0.32 సెంట్లు లేదా 1546 చ॥గ॥ (సమీప డి.నెం. 8-198). హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు - 105.5 అ॥, దక్షిణం: 33 అ॥ వెడల్పు రోడ్డు - 132.0 అ॥, పడమర: 33 అ॥ వెడల్పు రోడ్డు - 105.5 అ॥, ఉత్తరం: ఇతరుల ఆస్తి - 132.0 అ॥. షెడ్యూల్-బి: పైన తెలిపిన ఎ-షెడ్యూల్ మొత్తం స్థలంలో అవిభాజ్యపు 45.25 చ॥గ॥ లేదా 37.83 చ॥మీ॥ ఉమ్మడి వాటాతో "ఎస్‌విఎస్ హోమ్స్" అపార్ట్‌మెంట్స్, 1వ అంతస్తులో 1050 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి (ఉమ్మడి ఏరియా మరియు కారు పార్కింగ్ కలుపుకొని) అసంపూర్తిగానున్న డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం. 205 అన్ని సౌకర్యాలతో (గమనిక: ప్రస్తుతం ఫ్లాట్ పూర్తి కాబడినది). హద్దులు: తూర్పు: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా, దక్షిణం: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా, పడమర: టొట్లాట్, ఉత్తరం: ఉమ్మడి వరండా.
రిజర్వుధర రూ. 24,31,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 2,43,100/-**

కెనరా బ్యాంక్, వీరుళ్లపాడు బ్రాంచ్ (13353), ఫోన్: 9440905146

2. ఋణగ్రహీత(లు): శ్రీ గరుగు బాల సూర్య ప్రకాష్, తండ్రి: జి. అప్పల చారి & శ్రీమతి గరుగు లక్ష్మీ కృష్ణ కుమారి, భర్త: గరుగు బాల సూర్యప్రకాష్. బకాయి మొత్తం: తేదీ 30.06.2024 నాటికి రూ. 5,14,683/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు :
కృష్ణా జిల్లా, కంచికచర్ల సబ్-రిజిస్ట్రీ, వీరుళ్లపాడు, వీరుళ్లపాడు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 116/2 నందు 186.8 చ॥గ॥ స్థలం మరియు అందులోనున్న ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: చావ వెంకటపతి యొక్క ఆస్తి - 51 లింకులు, దక్షిణం: పతిబండ్ల లక్ష్మీ తులసమ్మ యొక్క ఆస్తి -72 లింకులు, పడమర: బజార్, ఉత్తరం: పతిబండ్ల వెంకటపతి యొక్క ఆస్తి - 71 లింకులు.
రిజర్వుధర రూ. 8,64,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 86,400/-**

కెనరా బ్యాంక్, నాగార్జున నగర్ బ్రాంచ్ (6080), ఫోన్: 0866-2972827, 8333813827

3. ఋణగ్రహీత(లు): శ్రీమతి ఉక్కుసూరి వైదేహి పూర్ణ, భర్త: ఉక్కుసూరి రమేష్ బాబు మరియు ఉక్కుసూరి రమేష్ బాబు, తండ్రి: ఉక్కుసూరి వెంకటరత్నం. బకాయి మొత్తం: 30.06.2024 తేదీ నాటికి రూ. 53,77,060/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు :
షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, గన్నవరం మండలం, దావాజీగూడెం గ్రామం, బుద్ధవరం గ్రామ పంచాయితీ ఏరియా, బుద్ధవరం, ఆర్.ఎస్. నెం. 4/3బి లోని 5324.00 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 74.13 చ॥గ॥. హద్దులు: తూర్పు: గొంధి బాబు రాజేంద్రరావు, గొంధి రాజశేఖర్ మరియు దండమూడి పార్థసారధి ఆస్తి, దక్షిణం: గొంధి బాబు రాజేంద్రరావు ఆస్తి, పడమర: గొంధి బాబు రాజేంద్రరావు ఆస్తి, ఉత్తరం: పంచాయితీ రోడ్డు. షెడ్యూల్-బి: పైన తెలిపిన హద్దులలో ఎ-షెడ్యూల్ స్థలంనందు నిర్మించిన ఓపస్ గ్రీస్ అపార్ట్‌మెంట్, బ్లాక్-ఎ, 4వ అంతస్తులో ప్లింత్ ఏరియా 1883 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 పార్కింగ్ కలిగిన ఫ్లాట్ నెం. A-502 అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం.
రిజర్వుధర రూ. 30,34,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 3,03,400/-**

4. ఋణగ్రహీత(లు): శ్రీ తుమ్మల నరసయ్య, తండ్రి: టి పిచ్చయ్య మరియు శ్రీమతి తుమ్మల సైదమ్మ, భర్త: టి. నరసయ్య.
బకాయి మొత్తం: తేదీ 30.06.2024 నాటికి రూ.8,60,843/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు :
1వ ఐటమ్: కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ఏరియా, పెనమలూరు మండలం, కానూరు గ్రామం, ఆర్.ఎస్ నెం. 22/2 నందు మొత్తం 219.91 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 30 చ॥గ॥. హద్దులు: తూర్పు: పతిబండ్ల శ్రీనివాసబాబు ఆస్తి, దక్షిణం: నల్లని చాముండేశ్వరి ఆస్తి, పడమర: 33 అ॥ వెడల్పు పంచాయితీ రోడ్డు, ఉత్తరం: ఆత్మూరి మధులత ఆస్తి. ఈ హద్దులలో మొత్తం 219.91 చ॥గ॥ లేదా 183.86 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు వాటా 30 చ॥గ॥ లేదా 25.08 చ॥మీ॥. 2వ ఐటమ్: పైన తెలిపిన ఐటమ్ నెం.1 ఆస్తిలో నిర్మించిన అపార్ట్‌మెంట్ "సాయి మారుతీ రెసిడెన్సీ-3", గ్రౌండ్‌ఫ్లోర్‌లో 500 చ॥ అ॥ ప్లింత్ ఏరియా, 170 అ॥ ఉమ్మడి ఏరియా, 30 అ॥ పార్కింగ్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. జి.ఎఫ్-1. హద్దులు: తూర్పు: ఉమ్మడి ఏరియా, దక్షిణం: ఉమ్మడి ఏరియా, పడమర: పార్కింగ్ మరియు ఉమ్మడి ఏరియా, ఉత్తరం: ఉమ్మడి ఏరియా.
రిజర్వుధర రూ. 18,00,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 1,80,000/-**

కెనరా బ్యాంక్, కార్ల్‌మార్క్స్ రోడ్డు బ్రాంచ్ (13750), విజయవాడ. ఫోన్: 7382616743

5. ఋణగ్రహీత(లు): M/s. శ్రీ వర్ష ఎంటర్‌ప్రైజెస్ ప్రాతినిధ్యం వహిసుస్తున్న ప్రొప్రయిటర్ విజయలక్ష్మి రఘుపతుల.
బకాయి మొత్తం: 30.06.2024 తేదీ నాటికి రూ. 38,86,618.00/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గుణదల సబ్-రిజిస్ట్రీ, ప్రసాదంపాడు గ్రామపంచాయితీ, ప్రసాదంపాడు గ్రామం, ఆర్.ఎస్. నెం. 75/8 & 75/9, డోర్ నెం. 6-192 మొత్తం విస్తీర్ణం 435.95 చ॥గ॥ లేదా 364.51 చ॥మీ॥ లలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 27 చ॥గ॥ లేదా 22.57 చ॥మీ॥ విస్తీర్ణం స్థలం మరియు అందులోని ఇల్లు. హద్దులు:- తూర్పు: 15.0 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: మునునూరి రామకృష్ణ ఆస్తి, పడమర: రామచంద్రారావు ఆస్తి, ఉత్తరం: గూడవల్లి అరుణ ఆస్తి. షెడ్యూల్-బి: పైన తెలిపిన మొత్తం స్థలం నందు నిర్మించిన "సాయి టవర్స్", 1వ అంతస్తులో ప్లింత్ ఏరియా 732 చ॥అ॥ కలిగిన అసంపూర్తిగా నిర్మించిన ఫ్లాట్ నెం. FF-1 అన్ని సౌకర్యాలతో. హద్దులు: తూర్పు: బాల్కనీ, దక్షిణం: ఫ్లాట్ నెం.FF-5 ఆస్తి, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: మెట్లు మరియు ఉమ్మడి వరండా.
రిజర్వుధర రూ. 20,81,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 2,08,100/-**

కెనరా బ్యాంక్, విజయవాడ మధునగర్ బ్రాంచ్ (1620), ఫోన్: 8331015690

6. ఋణగ్రహీత(లు): శ్రీమతి శాంతి గొట్టిముక్కల, భర్త: శ్రీనివాసరావు.
బకాయి మొత్తం: 30.06.2024 తేదీ నాటికి రూ. 59,71,880.00/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఖర్చులు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఒ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లపాడు గ్రామం, సమీప డి.నెం. 3-73/2, డి.నెం 403/C, మొత్తం 470 చ॥గ॥ లేదా 392.96 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 23.5 చ॥గ॥ లేదా 19.64 చ॥మీ॥ వాటాతో "అభయ రెసిడెన్సీ", గ్రౌండ్‌ఫ్లోర్‌లోని 625 చ॥అ॥ ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) కలిగిన ఫ్లాట్ నెం. 101 శ్రీమతి శాంతి గొట్టిముక్కల పేరునగలదు. స్థలానికి హద్దులు: తూర్పు: 30.0 అ॥ వెడల్పు మున్సిపల్ రోడ్డు - 64.7 అ॥, దక్షిణం: దామచర్ల వీరాంజనేయులు ఆస్తి - 65.6 అ॥, పడమర: ముక్కా గురవారెడ్డి ఆస్తి - 64.7 అ॥, ఉత్తరం: దుగ్గెంపూడి పద్మావతి మరియు ఇతర ఆస్తి - 65.6 అ॥. ఫ్లాట్ నెం.101: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం.
రిజర్వుధర రూ. 18,12,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 1,81,000/-**

ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఒ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లపాడు గ్రామం, సమీప డి.నెం. 3-73/2, డి.నెం 403/C, మొత్తం 470 చ॥గ॥ లేదా 392.96 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 23.5 చ॥గ॥ లేదా 19.64 చ॥మీ॥ వాటాతో "అభయ రెసిడెన్సీ" గ్రౌండ్‌ఫ్లోర్‌లోని 625 చ॥అ॥ ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) కలిగిన ఫ్లాట్ నెం. 102 శ్రీమతి శాంతి గొట్టిముక్కల పేరునగలదు. స్థలానికి హద్దులు: తూర్పు: 30.0 అ॥ వెడల్పు మున్సిపల్ రోడ్డు - 64.7 అ॥, దక్షిణం: దామచర్ల వీరాంజనేయులు ఆస్తి - 65.6 అ॥, పడమర: ముక్కా గురవారెడ్డి ఆస్తి - 64.7 అ॥, ఉత్తరం: దుగ్గెంపూడి పద్మావతి మరియు ఇతర ఆస్తి - 65.6 అ॥. ఫ్లాట్ నెం.102: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం మరియు లిఫ్ట్, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం.
రిజర్వుధర రూ. 18,12,000/- | **ధరావత్తు సొమ్ము రూ. 1,81,000/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com.

తేది: 22.07.2024, ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

'నీట్' వివాదాస్పద ప్రశ్నపై సమీక్షకు నిపుణుల కమిటీ

- నేడు కమిటీ అభిప్రాయం తెలపాలని సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ : నీట్-యుజి 2024 మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన వివాదాస్పదమైన ప్రశ్నను సమీక్షించడం కోసం ముగ్గురు నిపుణులతో కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా ఐఐటి ఢిల్లీ డైరెక్టర్‌ను సుప్రీం కోర్టు సోమవారం ఆదేశించింది. ఆ ప్రశ్నకు సరైన సమాధానాలు చాలా వున్నాయని జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్‌కు ఎన్‌టిఎ తెలియజేసింది. అందువల్లే, దీనికి పరిష్కారంగా కొంతమంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపాలని ఎన్‌టిఎ నిర్ణయించింది. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న బెంచ్, మంగళవారం మధ్యాహ్నం 12గంటలకల్లా నిపుణుల కమిటీ ఏది సరైన సమాధానమో నిర్ణయించి, ఆ అభిప్రాయాన్ని తమ ముందుంచాల్సిందిగా ఆదేశించింది. నీట్ పరీక్ష నిర్వహణలో పేపర్ లీక్‌తో సహా అవకతవకలు, అక్రమాలు జరిగాయంటూ నమోదైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. కేంద్రాలు, నగరాల వారీగా ఫలితాలను ప్రచురించాల్సిందిగా ఎన్‌టిఎను ఇంతకుముందు ఆదేశించింది.

ఇక ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో ప్రభుత్వోద్యోగులు

- 58 ఏళ్ల నాటి నిషేధాన్ని ఎత్తేసిన కేంద్రం

న్యూఢిల్లీ : ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో ప్రభుత్వోద్యోగులు భాగస్వాములు కావడంపై దీర్ఘకాలంగా అమలులో ఉన్న నిషేధాన్ని నరేంద్రమోడీ ప్రభుత్వం సోమవారం ఎత్తివేసింది. 1966 నవంబర్ 30, 1970 జూలై 25, 1980 అక్టోబర్ 28 తేదీల్లో ఇచ్చిన ఆదేశాల్లో ఉన్న ఆర్‌ఎస్‌ఎస్ ప్రస్తావనను తొలగించాలని నిర్ణయించామని ప్రభుత్వం ఓ ఉత్తర్వులో తెలియజేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయం రాజకీయ ప్రకంపనలకు దారితీసింది. 58 సంవత్సరాల క్రితం ఇందిరాగాంధీ ప్రభుత్వం జారీ చేసిన రాజ్యాంగవిరుద్ధ ఆదేశాలను మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకున్నదని బిజెపి నేత అమిత్ మాల్వియా ధ్రువీకరించారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ దీనిపై వివరణ ఇస్తూ 'గాంధీజీ హత్యానంతరం 1948 ఫిబ్రవరిలో సర్దార్ పటేల్ ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధం విధించారు. సత్ప్రవర్తనతో మెలగుతానని ఆర్‌ఎస్‌ఎస్ హామీ ఇవ్వడంతో ఆ నిషేధాన్ని ఎత్తివేశారు. ఆ తర్వాత కూడా ఆర్‌ఎస్‌ఎస్ నాగపూర్‌లో ఎన్నడూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించలేదు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో ప్రభుత్వోద్యోగులు పాల్గొనడంపై 1966లో నిషేధం విధించడం సరైన చర్యే. వాజ్‌పేయి హయాంలో కూడా నిషేధం కొనసాగింది. ఇప్పుడు దానిని ఎత్తివేశారు' అని ఎక్స్‌లో తెలిపారు.

రక్షణ ప్రభుత్వ రంగం సంస్థల్లో 3,173 పోస్టులు ఖాళీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని ఎనిమిది రక్షణ శాఖ ప్రభుత్వ రంగం సంస్థ (పిఎస్‌యు)లో 3,173 ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ అన్నారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 3,173 పోస్టుల్లో 1,787 పోస్టులు ఎగ్జిక్యూటివ్, 1,386 పోస్టులు నాన్ ఎగ్జిక్యూటివ్ ఖాళీగా ఉన్నాయని తెలిపారు. హెచ్‌ఎఎల్‌లో 45 ఎగ్జిక్యూటివ్, 447 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బిఇఎంఎల్‌లో 1,492 ఎగ్జిక్యూటివ్, 428 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. బిడిఎల్‌లో 63 ఎగ్జిక్యూటివ్, 07 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, ఎండిఎస్‌ఎల్‌లో 55 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, ఎండిఎస్‌ఎల్‌లో 19 ఎగ్జిక్యూటివ్, 234 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, జిఎస్‌ఎల్‌లో 61 ఎగ్జిక్యూటివ్, 115 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, హెచ్‌ఎస్‌ఎల్‌లో 45 ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

నీట్ పేపర్ లీక్‌పై దద్దరిల్లిన పార్లమెంటు

- ప్రతిపక్షాల నినాదాల హోరు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తొలిరోజే నీట్ పేపర్ లీక్ అంశంపై పార్లమెంటు దద్దరిల్లింది. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ నీట్ పేపర్ లీక్‌తో పాటు యుజిసి నెట్, సియుసెట్ వంటి అనేక పరీక్షల అవకతవకలపై కేంద్రాన్ని ప్రశ్నించారు. దీనికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమాధానం ఇచ్చినప్పుడు ప్రతిపక్షాలు నినాదాల హోరెత్తించాయి. సోమవారం లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నీట్ 2024 ప్రశ్నాపత్రాల లీకేజ్ మన విద్యా వ్యవస్థలో సమస్యలకు సంబంధించి తీవ్ర సమస్య అని, నీట్ ఒక్కటే కాకుండా అన్ని కీలక పరీక్షల్లో ఇదే తంతు జరుగుతోందని విమర్శించారు. పరీక్ష విధానంలో తప్పులు జరిగాయని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి సమస్యను అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పనితీరు సమీక్షించుకోవడం మాని ప్రతి ఒక్కరినీ నిందిస్తున్నారని అన్నారు. దేశంలోని విద్యార్థులంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. అసలేం జరుగుతుందనేది కూడా మంత్రికి అర్థం కావడం లేదని తనకు అనిపిస్తున్నదని అన్నారు. మన పరీక్షల వ్యవస్థ లోపభూయిష్టంగా తయారైందనే ఆందోళన దేశవ్యాప్తంగా నెలకొందని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ అంతా మోసపూరితమని లక్షలాది విద్యార్థులు భావిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మీరు సంపన్నులైతే డబ్బు చెల్లించి దేశ పరీక్షల వ్యవస్థను కొనుగోలు చేయొచ్చని విద్యార్థులు నమ్ముతున్నారని చెప్పారు. విద్యార్థుల్లో నెలకొన్న భావనే విపక్షం కూడా కలిగి ఉందని రాహుల్ వివరించారు. ఈ వ్యవహారంపై ఒక రోజంతా చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ తమకు పూర్తి అవగాహన ఉందని, అనవసరంగా ఈ అంశంపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, తనకు సభలో రాహుల్ సర్టిఫికెట్ అవసరం లేదని, ప్రజలు తమపై విశ్వాసంతో అధికారం అప్పగించారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రకటన దురదృష్టకరమని అన్నారు. రిమోట్‌గా ప్రభుత్వాన్ని నడిపే వారు ప్రకటనలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. వ్యవస్థను మెరుగుపరచడానికి సూచనలు ఇస్తే బాగుంటుందన్నారు. తన పర్యవేక్షణలో ఎక్కడా ప్రశ్నాపత్రాలు లీక్ కాలేదని అన్నారు. గత ఏడేళ్ల కాలంలో పేపర్ లీక్ జరిగిన దాఖలాలు లేవని, ఎన్‌టిఎ ఇప్పటి వరకు 240 పరీక్షలను విజయవంతంగా నిర్వహించిందని అన్నారు. ప్రస్తుతం నీట్ లీకేజ్ వ్యవహారంపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోందని పేర్కొన్నారు.

నీట్ వివాదాన్ని చక్కదిద్దేందుకు మీరేం చర్యలు తీసుకున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నించగా.. గట్టిగా అరిచినంత మాత్రాన అసత్యం నిజం కాబోదని అన్నారు. దేశ పరీక్షల వ్యవస్థ సవ్యంగా లేదని ప్రతిపక్ష నేత చేపట్టడం ఖండించాల్సిన విషయమని మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. ఎస్‌పి అధినేత అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ పేపర్ లీక్‌ల విషయంలో ఈ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కొన్ని సెంటర్లలో 2 వేల మందికిపైగా విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంతకాలం విద్యార్థులకు న్యాయం దక్కదని కాంగ్రెస్ ఎంపి మాణిక్యం ఠాగూర్ పేర్కొన్నారు. గత ఏడేళ్లలో 70 సార్లు పేపర్ లీక్ అయిందని, నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. పార్లమెంటు ఆవరణలో రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పందించి ఉండాల్సింది. ఆయన సుప్రీంకోర్టు, ప్రధాని మోడీ గురించి మాట్లాడారు. అయితే దీనిపై ఏం చేస్తున్నారో చెప్పలేకపోయారు. నీట్ చాలా గొప్పది. యువతకు సంబంధించిన ముఖ్యమైన సమస్యపై మేము ఎప్పటినుండో పార్లమెంటులో చర్చించాలని కోరుతున్నాం. ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉంటాం' అని అన్నారు.

సభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాహుల్ గాంధీ

పార్లమెంటు సమయం వృథా : ప్రధాని మోడీ

నిరంతరం ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూ వచ్చిన ప్రధాని మోడీ, సోమవారం పార్లమెంటు ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ అదే విమర్శలు చేశారు. పార్లమెంటు విలువైన సమయాన్ని ప్రతిపక్షాలు వృథా చేస్తున్నాయని విమర్శించారు. 'నేను బరువెక్కిన హృదయంతో చెబుతున్నా, కొందరు ఎంపిలు, ఇతరులను తమ నియోజకవర్గ సమస్యలపై సభలో మాట్లాడే సమయం ఇవ్వకుండా చేస్తున్నారు. రాజకీయ విభేదాలను పక్కనబెట్టి నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనాలి. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని రాజ్యాంగ విరుద్ధంగా నిశ్శబ్దం చేసేందుకు ప్రయత్నించారు' అని మోడీ అన్నారు. '60 ఏళ్ల తరువాత వరుసగా మూడు సార్లు ఓ పార్టీ అధికారంలోకి రావడం ఇదే తొలిసారి. మూడోసారి అధికారం చేపట్టాక తొలి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం' అని మోడీ వ్యాఖ్యానించారు. 'సుపరిపాలనకు ఈ బడ్జెట్ ముఖ్యమైనది. రాబోయే 5 ఏళ్లకు ఇది దిశానిర్దేశం చేస్తుంది. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి బలమైన పునాది అవుతుంది. గత మూడేళ్లలో దేశం 8 శాతం ఆర్థిక వృద్ధిని సాధించింది. దేశంలో పెట్టుబడిదారులకు సానుకూల వాతావరణం ఉంది. అందుకు తగినట్లు వేల సంఖ్యలో కంపెనీలు భారత్‌కు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నాయి' అని మోడీ పేర్కొన్నారు.

నేడు కేంద్ర బడ్జెట్

- ఎపి వైపు చూసేనా?
- ఆంధ్ర ప్రజల ఆశలు నెరవేరేనా?

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో మంగళవారం బడ్జెట్ ప్రవేశపెడతారు. ఈ బడ్జెట్‌పై లోక్‌సభలో 20 గంటలపాటు చర్చిస్తారు. ఈ చర్చల్లో అన్ని పార్టీల ప్రతినిధులు పాల్గొంటారు. ఈ బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఆశలు పెట్టుకుంది. కేంద్ర ప్రభుత్వం ఈసారైనా తమ వైపు చూస్తుందని గంపెడు ఆశలతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కలిసి కూటమిగా పోటీ చేసి, భారీ విజయాన్ని సాధించాయి. కేంద్రంలో బిజెపికి పూర్తిస్థాయి మెజార్టీ రాకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌లోని టిడిపి, బీహార్‌లోని జెడియు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషిస్తున్నాయి. టిడిపి మద్దతు ఇవ్వకపోతే కేంద్రంలోని ప్రభుత్వం కూలిపోయే ప్రమాదం ఉంది. మరి రాష్ట్రానికి నిధులిచ్చి బిజెపి చంద్రబాబుకు సహకరిస్తుందా? లేదా? అనే చర్చలు రాష్ట్రంలో జరుగుతున్నాయి. ఇప్పటికే రెండు సార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సహా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సహా అరడజనకు పైగా కేంద్ర మంత్రులతో సమావేశం అయ్యారు. కేంద్ర హోంమంత్రితో ఏకంగా రెండు సార్లు సమావేశమయ్యారు. బడ్జెట్‌లో తమ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇవ్వాలని, విభజన అంశాల అమలుకు ఆర్థిక మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌పైనే టిడిపి ఆశలు పెట్టుకుంది. కేంద్ర బడ్జెట్‌లో ఎపికి ఆశించిన స్థాయిలో మద్దతు వస్తే ఫర్వాలేదు. రాకపోతే చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు, బిజెపికి టిడిపి మద్దతు ఇవ్వడం వంటివి రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా వ్యర్థమవుతాయి.

గత బడ్జెట్‌కూ... ఓటాన్ అకౌంట్‌కూ తగ్గిన కేటాయింపులు

ఎపిలో వైజాగ్ స్టీల్ ప్లాంట్, విశాఖ పోర్టుకు కేటాయింపులు తగ్గించారు. గతంలో కేటాయించిన అరకొర నిధుల్లోనే, ఈ ఏడాది ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్‌లో కోత విధించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు 2023-24 బడ్జెట్‌లో రూ.683 కోట్లు కేటాయిస్తే, 2024-25 బడ్జెట్‌లో రూ.620 కోట్లు కేటాయించారు. అంటే వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు రూ.63 కోట్లు కోత విధించారు. విశాఖ పోర్టు ట్రస్ట్‌కు 2023-24 బడ్జెట్‌లో రూ.276 కోట్లు కేటాయిస్తే, 2024-25 బడ్జెట్‌లో రూ.150 కోట్లు కేటాయించారు. అంటే వైజాగ్ పోర్టుకు రూ.126 కోట్లు కోత విధించారు. వైజాగ్ పెట్రోలియం యూనివర్సిటీకి గత బడ్జెట్‌లో రూ.168 కోట్లు కేటాయించి, సవరించిన అంచనాల్లో రూ.90 కోట్లకు కుదించారు. సెంట్రల్ యూనివర్సిటీకి గత బడ్జెట్‌లో రూ.112.08 కోట్లు కేటాయించగా, ఓటాన్ అకౌంట్‌లో కేటాయింపులేమీలేవు. గిరిజన యూనివర్సిటీకి కూడా గత బడ్జెట్‌లో రూ.40.67 కోట్లు కేటాయించగా, ఈసారి ఏమీ కేటాయించలేదు. కేంద్ర విద్యా సంస్థలు ఐఐటి, ఐఐఎం, ఎన్ఐటి, ఐఐఎస్ఇఆర్, ట్రిపుల్ ఐటి, ఎయిమ్స్ వంటి వాటికి కేటాయింపులు చేయలేదు. విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కు పరిశ్రమ, దుగ్గిరాజపట్నం పోర్టు, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం వంటి వాటికి మొండి చెయ్యే మిగిలింది. వైజాగ్, విజయవాడ మెట్రోలకు సంబంధించి బడ్జెట్‌లో ఊసేలేదు. వెనుకబడిన జిల్లాల నిధుల గురించి కనీస ప్రస్తావనే లేదు.

మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో కీలక రికార్డులు దగ్ధం

(మొదటిపేజీ తరువాయి)

అని వ్యాఖ్యానించారు.

రంగంలోకి పలు దర్యాప్తు బృందాలు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, సిఐడి, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు రంగంలోకి దిగాయి. విచారణ మొదలు పెట్టాయి. కార్యాలయంలోని సిసి కెమెరా పుటేజీని స్వాధీనం చేసుకున్నాయి. ఆదివారం అయినప్పటికీ రాత్రి 10.30 గంటల వరకు విధుల్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ (కంప్యూటర్ ఆపరేటర్) గౌతమ్ తేజను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారుమదనపల్లె ఆర్‌డిఒ, తహశీల్దార్, ఉద్యోగుల ఫోన్లను అధికారులు సీజ్ చేశారు.

పెద్దిరెడ్డిపైనే అనుమానం... సత్యప్రసాద్

ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పెద్దిరెడ్డి, స్థానిక వైసిపి నేతలపైనే అనుమానం ఉందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. చుక్కల భూములు, నిషేధిత భూములకు సంబంధించి పెద్దిరెడ్డి అవినీతిని కప్పిపుచ్చేందుకే దీనికి తెగించి ఉంటారని ఆయన అన్నారు.

మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రశ్నించిన తర్వాతే ఈ ఘటన చోటుచేసుకుందన్నారు.

యాక్సిడెంట్ కాదు.. ఇన్సిడెంట్ : డిజిపి ద్వారకా తిరుమలరావు

మదనపల్లె సబ్ కలెక్టరేట్‌లో జరిగిన ఘటన యాక్సిడెంట్ కాదని, ఇన్సిడెంట్‌గా అనిపిస్తోందని డిజిపి ద్వారకా తిరుమలరావు అన్నారు. అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మూడు గంటల పాటు పరిశీలించిన తర్వాత అది యాక్సిడెంట్ కాదు.. ఇన్సిడెంట్‌గా భావిస్తున్నామని చెప్పారు. ఘటన సమాచారం ఆర్‌డిఒకు తెలిసినా కలెక్టర్‌కు సమాచారం ఇవ్వలేదన్నారు.

ఘటన విషయం తెలుసుకున్న సిఐ కూడా ఎస్‌పి, డిఎస్‌పిలకు సమాచారం ఇవ్వలేదన్నారు. షార్ట్ సర్క్యూట్ జరిగేందుకు అవకాశమే లేదని విచారణలో తేలిందన్నారు. ఇక్కడ వోల్టేజ్ తేడాలు లేవని విద్యుత్ శాఖాధికారులు చెబుతున్నారని, ఇదే విషయాన్ని ఫోరెన్సిక్ వాళ్లు కూడా చెప్పారని తెలిపారు. సబ్ కలెక్టరేట్ కిటికీ బయట అగ్గిపుల్లలు కనిపించాయన్నారు. కార్యాలయం బయట కూడా కొన్ని ఫైళ్లు కాలిపోయి ఉన్నాయని తెలిపారు. . కేసును సిఐడికి బదిలీ చేసే అంశంపై మంగళవారం లేదా బుధవారం నిర్ణయం తీసుకుంటామన్నారు.

పెరుగుతున్న ముంపు

(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరిక కొనసాగుతోంది. అర్ధరాత్రికి 2వ ప్రమాద హెచ్చరిక దాటి ప్రవాహం ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. బ్యారేజీ 175 గేట్లను పైకిలేపి 12.13 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. వ్యవసాయ అవసరాల నిమిత్తం తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు 2,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యామ్ వద్ద 33 మీటర్లకు నీటిమట్టం చేరింది. దీంతో, దాదాపు 11 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను వరద నీరు చుట్టుముట్టింది.

పొంగిపొర్లుతున్న ఉప నదులు

అల్లూరి జిల్లాలోని విఆర్.పురం, కూనవరం, చింతూరు, ఎటపాక మండలాలు జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి, శబరి నదులకుతోడు ఉప నదులు, వాగులు పొంగి ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. బాధితులు కొంతమంది సమీపంలోని గుట్టలపైకి, మరికొందరు పునరావాస కేంద్రాల్లోకి వెళ్లి తలదాచుకున్నారు. చింతూరులో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పర్యటించి శబరి ఒడ్డున ఉన్న కుటుంబాలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు లాంచీలు, నాటు పడవలు సిద్ధం చేశామని తెలిపారు. కొయ్యూరు మండలం మంప పంచాయతీ పరిధి పైడిపణుకులు గ్రామంలో చెరువుకు గండి పడింది. నడింపాలెం పంచాయతీ కంపరేగుల వద్ద కొండవాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. చింతూరు మండలం కొమ్మూరు గ్రామంలోని వరద బాధితులను సిపిఎం నాయకులు పరామర్శించారు. ప్రమాదకర వాగులను దాటుకుంటూ పార్టీ ఎఎస్‌ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావు తదితరులు ముందుకెళ్లారు.

25 గ్రామాలకు నిలిచిన రాకపోకలు

కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను వరద నీరు చుట్టుముట్టింది. దీంతో, గొమ్ముగూడెం, రాపాకగొమ్మి, కౌండిన్యముక్తి, లచ్చిగూడెం, చాకరపల్లి, కుక్కునూరు ఎ-బ్లాక్ తదితర గ్రామాల ప్రజలను రావికుంట, కివ్వాక, మర్రిపాడు పునరావాస కాలనీలకు అధికారులు తరలించారు. రుద్రంకోట, కొయిదా తదితర గ్రామాల వారు కొండలపైకి చేరుతున్నారు. గుండేటి వాగు పొంగడంతో దాచారం-కుక్కునూరు మధ్యగల గుండేటి వాగుపై కాజ్‌వే కొట్టుకుపోయింది. గోదావరి వరద ముంచెత్తడంతో దాచారం, నెమలి పేట, సీతారామపురం, అరవపల్లి వంటి 14 గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. ముత్యాలంపాడు-వింజరం మధ్యగల పాల వాగుపై కాజ్‌వే, సీతారామనగరం-వేలేరు మధ్య ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరడంతో 11 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.

భయం గుప్పిట్లో లంకగ్రామాలు

గోదావరి ఉధృతి పెరగడంతో లంక గ్రామాల ప్రజలు భయం గుప్పిట్లో జీవిస్తున్నారు. ప్రస్తుతం గోదావరి వరద లంకలను తాకుతోంది. బ్యారేజీ ఎగువన ఉన్న సీతానగరం మండలంలో బొబ్బిల్లంక, ములకల్లంక, రాజమండ్రిలోని గోదావరి పాయల మధ్య ఉన్న బ్రిడ్జిలంకలకు రాకపోకలు స్తంభించాయి. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలంలో కనకాయిలంక కాజ్‌వే, అయినవిల్లి మండలంలో ఎదురుబిడిం కాజ్‌వేల పైనుంచి అడుగు ఎత్తులో వరద నీరు ప్రవహిస్తుంది. పల్లపులంక, అయినవిల్లిలంక, శానిపల్లిలంక, పొట్టిలంక, ఆలమూరు మండలంలో బడుగువానిలంకల్లోకి వరదనీరు చేరింది. మరో రెండు లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే 20 లంక గ్రామాలు పూర్తిగా ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ఎప్పటికప్పుడు వరద ప్రవాహాన్ని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సంబంధిత జిల్లాల యంత్రాంగానికి విపత్తుల సంస్థ సూచనలు చేసింది. అత్యవసర సహాయం కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 1070, 112, 1800 425 0101ను సంప్రదించాలని సూచించింది.

అల్లూరి జిల్లా చింతూరు మండలం కొమ్మూరులోని బాధితులను పరామర్శించేందుకు వాగును దాటుతున్న సిపిఎం నాయకులు

భీమవరానికి పొంచి ఉన్న ముప్పు!

పశ్చిమగోదావరి జిల్లాలోని ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు భారీగా వస్తుండడంతో ఎర్ర కాలువ, యనమదుర్రు డ్రెయిన్, గోస్తనీ ఉగ్రరూపం దాల్చాయి. యనమదుర్రు డ్రెయిన్ మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. ఈ డ్రెయిన్ నీటిమట్టం మరో నాలుగు అడుగులు పెరిగితే భీమవరం పట్టణానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. యలమంచిలి మండలం కనకాయలంక కాజ్‌వే వరద నీటితో మునిగింది. దీంతో ,అక్కడి ప్రజలు పడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. పాలకోడేరు మండలం మోగల్లు గ్రామ శివార్లలో గోస్తనీకి వరద నీరు పోటెత్తడంతో గండిపడింది. గ్రామస్తులు, రైతులు రాత్రికి రాత్రే అక్కడికి చేరుకుని మట్టి, ఇసుక బస్తాలతో అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. గుత్తులవారిపాలెం ఆయకట్టుతోపాటు వంతెన సమీపాన రోడ్డు అవతలివైపు ఉన్న ఆయకట్టులో సుమారు 600 ఎకరాలు ముంపు బారిన పడ్డాయి. కలెక్టర్ జోక్యంతో అధికారులు సుమారు 500 ఇసుక, మట్టి బస్తాలతో గండిని పూడ్చినా పరిస్థితి ఇంకా అదుపులోకి రాలేదు. తడికలు, కర్రలతో అడ్డుకట్ట వేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. వరద నీరు మోగల్లు విద్యుత్ సబ్‌స్టేషన్‌ను చుట్టుముట్టింది. కార్యాలయంలోకి వరద నీరు చేరింది. సామగ్రితోపాటు ట్రాన్స్‌ఫార్మర్లను వేరేచోటకు తరలించారు. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. డెల్టాలోని ఆచంట, పెనుగొండ, యలమంచిలి, నరసాపురం మండలాల్లోని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

తమ గ్రామం ముంపునకు గురవడంతో గుట్టలపైకి సామగ్రితో వెళ్తున్న చింతూరు మండలం వీరాపురం గిరిజన మహిళలు

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో 1.85 లక్షల ఎకరాల్లోపైగా ముంపు

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో 1.85 లక్షల ఎకరాల్లో వరి నాట్లు, నారు మడులు ముంపు బారిన పడ్డాయి. తాళ్లపూడిలో కొవ్వాడ కాలువ, నిడదవోలులో ఎర్ర కాలువలు ఉప్పొంగాయి. తూర్పుగోదావరి జిల్లాలో 1.30 లక్షల ఎకరాల్లో వరి నారు మళ్లు నీట మునిగాయి. 226 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్టు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. 18 వేల మందికిపైగా రైతులు బాధితులయ్యారు. ఏలూరు జిల్లాల్లో 52,411 ఎకరాల్లో నాట్లు నీట మునగ్గా, 2,962 ఎకరాల్లో నారుమడులు ముంపుబారిన పడ్డాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 38,641 ఎకరాల్లో వరి నాట్లు, 2,480 ఎకరాల్లో నారు మడులు ముంపుబారిన పడగా, ఏలూరు జిల్లాలో 13,762 ఎకరాల్లో నాట్లు, 482 ఎకరాల్లో నారుమడులు నీటిలో నానుతున్నాయి. దాదాపు 34 వేల మంది రైతులు బాధితులయ్యారు.

కనీస చెల్లింపులూ కష్టమే

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. మూడు రాజధానుల ఏకపక్ష ప్రకటన, సిఆర్‌డిఎ పరిధిని తగ్గించడం వంటివి రాజధాని పురోగతిని అడ్డుకున్నాయని తెలిపారు. ఇది పెట్టుబడి వృద్ధి అవకాశాల నష్టంతోపాటు సుమారు ఏడు లక్షల ఉద్యోగాల నష్టానికి, రెండు లక్షల కోట్ల సంపద నష్టానికి దారితీసిందని వివరించారు. ఖనిజాలు, భూమి, గనుల దోపిడీ గత ఐదేళ్లలో పెద్దఎత్తున జరిగిందని పేర్కొన్నారు. రీసర్వే, భూహక్కుచట్టం ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా దెబ్బతీశాయని తెలిపారు. 1.75 లక్షల ఎకరాల్లో రూ.35,576 కోట్ల నష్టం వాటిల్లిందని చెప్పారు. పర్యావరణానికి నష్టం వాటిల్లిందని, ఎర్ర చందనం విక్రయాల వల్ల పెద్దఎత్తున ప్రభుత్వం ఆదాయం కోల్పోయిందని వివరించారు. విశాఖలో రుషికొండను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. శాంతిభద్రతల యంత్రాంగం ధ్వంసమైందని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, మహిళలు, చిన్నారులు, అమయాక ప్రజలపై దాడులు జరిగాయని వివరించారు. చట్టపరమైన పాలనను కొనసాగించగలదనే ప్రభుత్వం సామర్థ్యంపై ప్రజలకు నమ్మకం పోయిందని తెలిపారు. మద్యంలో విచ్చలవిడిగా బ్రాండు తీసుకొచ్చారని, నాణ్యం లేని మద్యాన్ని సరఫరా చేశారని పేర్కొన్నారు. పెద్దఎత్తున రుణాలు తీసుకుని ప్రభుత్వానికి మళ్లించుకోవడంతో కార్పొరేషన్లు ఇబ్బందుల్లో పడ్డాయని తెలిపారు.

ఎమ్మెల్యేలు సంతోషించే స్థితిలో లేరు

సాధారణ ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమైన విషయమని, అయితే ఇప్పుడు భిన్నమైన, క్లిష్టతరమైన పరిస్థితుల్లో కలుస్తున్నామని వివరించారు. బహుశా దేశంలో మొదటిసారిగా ఎపి అసెంబ్లీలో సభ్యులు సంతోషించే స్థితిలో లేరని అన్నారు. ప్రజల ఆకాంక్షను తక్షణమే నెరవేర్చే మార్గాన్ని కలిగిలేరని, దీన్ని దృష్టిలో ఉంచుకుని అర్థవంతమైన చర్చల తరువాత బడ్జెట్‌కు వెళ్లాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పరిపాలన గాడిలో పెట్టడం సవాలేనని అన్నారు. అప్పులు కూడా మరొక సవాలుగా మారాయని చెప్పారు. ఈ నేపథ్యంలో సంక్షోభాన్ని అధిగమించేందుకు మేధావులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

తక్షణమే ఆపండి!

(మొదటిపేజీ తరువాయి)

యజమానులు, తదితరులకు తాము విక్రయించే ఆహార పదార్థాలను ప్రదర్శించే స్వేచ్ఛ ఉందని, అంతేగానీ వాటి యజమానులు, ఉద్యోగులను వారి పేర్లు, కులం, మతపరమైన గుర్తింపు వంటి విషయాలను ప్రదర్శించాలని పోలీసులు బలవంతం చేయకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. కన్వర్ యాత్రికులకు పరిశుభ్రమైన, ఆహార ప్రాధాన్యతలకు అనుగుణంగా శాకాహార ఆహారాన్ని అందించడానికి అధికారులకు అనుమతి ఉందని, అంతేగానీ చట్టం మద్దతు లేకుండా స్వేచ్ఛను అణగదొక్కే ఉత్తర్వుల ద్వారా మున్సిపల్ అధికారుల అధికారాన్ని పోలీసులు లాక్కోలేరని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులు ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో కూడా ప్రభావం చూపిస్తున్నాయని, కాబట్టి, వెంటనే న్యాయపరమైన జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. గతవారంలో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ తరుపున సీనియర్ న్యాయవాది సియు సింగ్, విద్యావేత్త అపూర్వానంద ఝా, కాలమిస్ట్ అకార్ పటేల్, టిఎంసి ఎంపి మహువా మొయిత్రా, మరికొందరు వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఉత్తర్వులు దేశం లౌకిక స్వభావాన్ని ప్రభావితం చేశాయని, రాజ్యాంగ పీఠికలో పొందుపర్చిన లౌకిక విలువలను ఉల్లంఘించాయని, సమానత్వం - గౌరవంగా జీవించే హక్కులను ఉల్లంఘించాయని పిటిషనర్లు వాదించారు. అలాగే ఈ ఉత్తర్వులు కన్వర్ యాత్ర మార్గంలో దుకాణాల్లో పనిచేసే ఉద్యోగులను బలవంతంగా తొలగించడానికి దారితీస్తాయని తెలిపారు. జీవనోపాధి, వ్యాపారం, వర్తకం ద్వారా సంపాదించుకునేందుకు గల ప్రాథమిక హక్కును ఈ ఉత్తర్వులు ఉల్లంఘించాయన్నారు. ఇలాంటి ఉత్తర్వులు 'అస్పృశ్యత'ను చట్టబద్ధం చేశాయని సీనియర్ న్యాయవాది హుజీఫా అహ్మదీ విమర్శించారు.

స్వాగతించిన సిపిఎం

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు జారీచేసిన విద్వేష ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిషేధించడాన్ని సిపిఎం స్వాగతించింది. ఆ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మతపరమైన విభజన సృష్టించే మనువాదీ ఉత్తర్వులను సుప్రీంకోర్టు నిషేధించడాన్ని స్వాగతిస్తున్నామని సిపిఎం ఒక ప్రకటనలో తెలిపింది. ఆహార పదార్థాల పేర్లు ప్రదర్శించాలి కానీ, యజమానుల పేర్లు కాదని సిపిఎం పేర్కొంది.

వృద్ధి రేటు నేల చూపులు

(మొదటిపేజీ తరువాయి)

లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సంవత్సరంలో వసూళ్లు 3.7 శాతం పెరిగి 124 బిలియన్ డాలర్లకు చేరతాయని, వచ్చే ఏడాది 4 శాతం పెరిగి 129 బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా వేసింది. ఆటోమొబైల్ రంగంలో ప్రభుత్వం ప్రకటించిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల కారణంగా రూ.67,690 కోట్ల మేరకు పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయని, వీటిలో రూ.14,000 కోట్ల పెట్టుబడులు కార్యరూపం దాల్చాయని తెలిపింది.

దీనిని నిలుపుకోవాలంటే దేశీయంగా కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నొక్కి చెప్పింది. 2021-22 నుంచి ప్రైవేటు పెట్టుబడులు కూడా పెరగడం మొదలైందని తెలిపింది. కొన్ని ఆహార వస్తువుల ధరలు అధికంగా ఉన్నప్పటికీ మొత్తంమీద ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందని చెప్పింది.

దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా, స్థిరంగా ఉన్నప్పటికీ దేశీయంగా అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు నాగేశ్వరన్ చెప్పారు. ఆయన ఆధ్వర్యంలోనే ఆర్థిక సర్వే రూపొందింది. వాణిజ్యం, పెట్టుబడులు, వాతావరణం వంటి కీలక అంతర్జాతీయ అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకోవడం చాలా కష్టంగా మారిందని ఆయన వాఖ్యానించారు. కృత్రిమ మేథస్సు (ఎఐ)ని ప్రవేశపెట్టడం, ఇంధన భద్రత, ఇంధన పరివర్తనను సంతులనం చేసుకోవాల్సిన అవసరం రావడం మన ముందున్న సవాళ్లని అన్నారు.

వ్యవసాయ రంగంలో సంస్కరణలు తప్పనిసరి
సిఇఎ అనంత నాగేశ్వరన్

దేశ వ్యవసాయ రంగంలో అత్యవసరంగా సంస్కరణలు తీసుకురావాలని ఆర్థిక సర్వే పిలుపిచ్చింది. ఈ రంగంలోని వ్యవస్థాగత అంశాలు దేశ సర్వతోముఖ ఆర్థికాభివృద్ధి పంథాను దెబ్బతీసే అవకాశం వుందని హెచ్చరించింది. వ్యవసాయ రంగంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం వుందని ముఖ్య ఆర్థిక సలహాదారు (సిఇఎ) వి.అనంత నాగేశ్వరన్ పేర్కొన్నారు. భారతదేశ వ్యవసాయ రంగం సంక్షోభంలో లేదని, కానీ వ్యవస్థాగతంగా తీవ్రమైన పరివర్తన జరగాల్సిన అవసరం వుందని అన్నారు. రాబోయే కాలంలో వాతావరణ మార్పులు, నీటి సంక్షోభమనేది చాలా కీలక పాత్ర పోషించనున్నాయని అందువల్ల ఈ రంగంపై సవివరణమైన చర్చలు అవసరమని అన్నారు. మన ఎంఎస్‌పి విధానాలతో వైవిధ్యభరితమైన పంటలను ప్రోత్సాహించాల్సిన అవసరం వుందన్నారు. రైతులకు ప్రస్తుత ప్రభుత్వ సబ్సిడీలు, మద్దతు చర్యలు కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతమున్న విధానాలను పున:మదింపు చేయాలని సర్వే పేర్కొంది.

కృత్రిమ మేధతో ఉద్యోగాలకు దెబ్బ

కృత్రిమ మేధ (ఎఐ)తో ఉద్యోగాలపై తీవ్రమైన ప్రభావం పడనుందని ఆర్థిక సర్వే హెచ్చరించింది. ఎఐ వల్ల ఉత్పాదకత పెరగనున్నప్పటికీ భవిష్యత్తులో ఉద్యోగాల సంఖ్యకు భారీగా ఎసరు పెట్టనుందని హెచ్చరించింది.

'ఎఐ ప్రభావం అనేక రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల మీద పడనుందని అంచనా. రాబోయే రోజుల్లో ఎఐ ప్రతి రంగంలోనూ పెను మార్పులను తీసుకురానుంది. ఒక్క భారత్‌పైనే కాదు. ప్రపంచ దేశాలపైనా దీని ప్రభావం వుంటుంది. దీంతో ఆర్థిక వ్యవస్థలో కూడా భారీ మార్పులు సంభవించే అవకాశం ఉంది. కస్టమర్ సర్వీస్, టీచింగ్, యాంకరింగ్ వంటి రంగాల్లో దీని ప్రభావం చాలా వుంటుంది. కాబట్టి ఈ రంగాల్లో రాబోయే రోజుల్లో ఉద్యోగావకాశాలు తగ్గవచ్చునని, ఈ నేపథ్యంలో ఉద్యోగార్థులు తప్పకుండా ఎఐ నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి.' అని ఆర్థిక సర్వే పేర్కొంది.

అహారోత్పత్తుల ధరలు రెట్టింపు

గడిచిన రెండేళ్లలో అహారోత్పత్తుల ధరలు రెట్టింపు అయ్యాయని మోడీ సర్కార్ అంగీకరించింది. '2021-22లో వినియోగదారులు అహారోత్పత్తుల ద్రవ్యోల్బణం సూచీ (సిఎఫ్‌పిఐ) 3.8 శాతంగా ఉండగా.. 2022-23లో 6.6 శాతానికి, 2023-24 నాటికి 7.5 శాతానికి ఎగిసింది. రెండేళ్లలోనే 97 శాతం ద్రవ్యోల్బణం పెరిగింది.' అని ఆర్థిక సర్వే 2024 వెల్లడించింది. గతేడాది టమాటా ధరలు, ఉల్లి ధరలు మాత్రమే కాకుండా పప్పు ధాన్యాల ధరలు చుక్కలనంటిన విషయం తెలిసిందే. వాతావరణంలో ఏర్పాడిన మార్పులు, రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గడం, పంట నష్టం వంటివి ఆహార ధరలు పెరగటానికి ప్రధాన కారణాలని ఆర్థిక సర్వే వెల్లడించింది. ఉల్లి ధరలు పెరగడానికి గత కోత సీజన్‌లో వర్షాలు, విత్తడంలో జాప్యం మాత్రమే కాకుండా ఇతర దేశాలు తీసుకున్న వాణిజ్య సంబంధిత చర్యలు కూడా కారణమని తెలుస్తోంది. తక్కువ ఉత్పత్తి కారణంగా పప్పుధాన్యాల ధరలు పెరిగాయని సర్వే పేర్కొంది.

మీకోసం

మొక్కజొన్న గింజలను అరగంటపాటు డీప్‌ఫ్రిజ్‌లో పెట్టి, తీశాక వేయిస్తే పాప్‌కార్న్ పెద్ద సైజులో వస్తుంది.

జీవన సౌరభం

అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఉండకూడదు. అవకాశాలను కల్పించుకొని లక్ష్యాన్ని సాధించుకోవాలి.

నా ఊహ నిజం కాకపోతే బాగుండు..

'భవిష్యత్తులో చాలా జరగొచ్చు. విద్య బడిలో కాకుండా సెల్ ఫోన్లకే పరిమితం అవ్వచ్చు. రోబో టీచర్లు రావచ్చు. ప్రకృతి నాశనమవ్వొచ్చు. పక్షులు కనబడకపోవచ్చు. మనుషులకు బద్ధకం పెరగవచ్చు. ప్లాస్టిక్ వాడకం బాగా పెరగవచ్చు. మనుషుల మధ్య ప్రేమాభిమానాలు తగ్గిపోవచ్చు. పిల్లలు తొక్కుడు బిళ్ళ, దాగుడుమూతలు వంటి ఆటలను మరిచిపోయి ఫోన్లో ఆటలకే పరిమితం అవ్వొచ్చు. కాలుష్యం పెరిగిపోవచ్చు. మనుషులలో మంచితనం తగ్గిపోవచ్చు.

ఈ మధ్యకాలంలో ఇంట్లో వంట చేసుకోకుండా ఫోన్ల ద్వారా ఇంటికే తెప్పించుకుంటున్నారు. రాబోయే కాలంలో అసలు ఇంట్లో వంట గది కూడా ఉండకపోవచ్చు. ఇప్పటిలాగా ఏదీ భవిష్యత్తులో ఉండదు. అంతా ఫోన్లోనే. పిల్లలు బడిలో కాకుండా ఫోన్లో చదువుకుంటారు. సొంతంగా రాయటం చెప్పటం వంటివి పోయి, ఫోన్లో చూసి రాయటం ఫోన్లో చూసి చెప్పటం వంటివి జరగవచ్చు.

పిల్లలు కబడ్డీ, ఖోఖో వంటి ఆటలు వదిలేసి ఫోన్లో ఫ్రీ ఫైర్, పబ్జి వంటి ఆటలకు అలవాటు పడిపోవచ్చు. మనం పుస్తకాలు చదవాలంటే మన పాఠశాలలో ఉన్న గ్రంథాలయానికి వెళ్తాం. కానీ భవిష్యత్తులో పుస్తకాలు చదవాలంటే కొన్ని మైళ్ళ దూరం వెళ్లి చదివే పరిస్థితి రావొచ్చు. అమ్మో నా ఊహ ఎంత భయంకరంగా ఉంది. ఇవన్నీ నిజం కాకపోతే బాగుండు. కానీ భవిష్యత్తులో ఇలా ఎన్నో జరగవచ్చు. వాటిలో కొన్నింటినైనా అరికట్టడానికి ప్రయత్నిద్దాం. ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే పుస్తకాలను జాగ్రత్తగా భద్రపరుచుదాం. భవిష్యత్తులో మన తర్వాత తరాలకు ఉపయోగపడతాయి. ఆలస్యం చేయకుండా ఇంట్లో ఉన్న కథల పుస్తకాలను గ్రంథాలయానికి ఇవ్వండి.

- ఆర్. సంజన,
8వ తరగతి,
అరవింద హైస్కూలు,
కుంచనపల్లి,
గుంటూరు జిల్లా.

తేడాలు గుర్తించండి

పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో 12 తేడాలు ఉన్నాయి. కనిపెట్టండి చూద్దాం.



నేను గీసిన బొమ్మ



మోక్ష,
8వ తరగతి,
సంస్కార్‌స్కూల్, హైదరాబాద్.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడి: chinnaarips@gmail.com

అభివృద్ధి పేరుతో విధ్వంసమా ?

'మనుషులు ఇప్పుడు సుఖంగా ఉండటానికి సదుపాయాలు సమకూర్చుకోవటం మంచిదే! అయితే, అది తరతరాలను కాపాడుకుంటూ వస్తున్న పర్యావరణాన్ని, ప్రకృతిని దెబ్బతీసేదిగా ఉండకూడదు' అంటున్నారు ప్రముఖ పాత్రికేయురాలు, నిర్వాసిత ప్రాంతాల పరిశీలకురాలు డాక్టర్ ఆర్.ఉమామహేశ్వరి. ఇప్పుడు జరుగుతున్న అనేక ప్రకృతి విధ్వంసాలకు అభివృద్ధి పేరిట చేపడుతున్న చర్యలే కారణమని ఆమె పేర్కొన్నారు. ప్రాజెక్టుల పేరిట ఆదివాసీలను, వారి బతుకు తెరువును నాశనం చేయడం సరైంది కాదని అన్నారు. ఉమామహేశ్వరి పదిహేనేళ్ల క్రితం పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, అక్కడి ప్రజల మనోగతాన్ని ప్రతిబింబిస్తూ అనేక కథనాలు రాశారు. 'గోదావరి వచ్చినప్పుడు ... ప్రజలు చెప్పిన నది చరిత్ర' పేరిట ఒక పుస్తకాన్ని కూడా వెలువరించారు. ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొనటానికి విజయవాడ వచ్చిన ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ఆ విషయాలు ఆమె మాటల్లోనే ...

ఆర్.ఉమామహేశ్వరి

'నాకు చిన్నప్పటి నుంచి ప్రకృతి అంటే చాలా ఇష్టం. పక్షులు, జంతువులు, చెట్లు అంటే ఎంతో ప్రేమ. నేను హైదరాబాదులో ఆంగ్ల పత్రికలో పనిచేస్తున్నప్పుడు- గోదావరి బేసిన్ మీద, ఇంటిగ్రేటెడ్ వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ మీద కృషి చేస్తున్న ఒక సంస్థ డైలాగ్ బులిటెన్ (మ్యాగజైన్)ను ప్రారంభించింది. ఆ ప్రాజెక్టుకు కమ్యూనికేషన్ కోఆర్డినేటర్‌గా, ఎడిటర్‌గా పనిచేశాను. అప్పుడే చర్చల్లోకి వచ్చిన దేవాదుల ఎత్తిపోతల పథకం గురించి అధ్యయనం చేద్దామని ఆ ప్రాంతాలకు వెళ్లాను. గుట్టల గంగారం గ్రామం వెళ్లినప్పుడు ముత్తు రామారావు అనే వ్యక్తితో మాట్లాడాను. అతడి నోటి వెంట 'గోదావరి వచ్చింది' అనే మాట విన్నాను. ప్రజలు గోదావరికి వరదలు రావటాన్ని ఒక ఉత్పాతంగా కాక, ఒక విశేషంగా చూస్తారని అతడి మాటల్లో వినిపించింది. ఆ ఒక్కమాటా నాలో చాలా ఆలోచనలు రేకెత్తించింది. ప్రకృతిలో మమేకమైన మనుషులు నదులను, కొండలను, చెట్లను చేమలను చూసే దృష్టి బయటివారి కన్నా భిన్నంగా ఉంటుందని అర్థమైంది.

సరిగ్గా అప్పుడే పోలవరం ప్రాజెక్టుకి వ్యతిరేకంగా ఆందోళనలు ప్రారంభమయ్యాయి. 2005లో నేను పనిచేస్తున్న సంస్థకు రాజీనామా చేసి, పూర్తిగా పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలపై దృష్టి పెట్టాను. 2006 నుంచి 2016 వరకు పదేళ్ల పాటు పోలవరం ప్రాజెక్టు వల్ల నష్టపోయే ప్రజల గురించి ఎన్నో కథనాలు రాశాను. ముంపు సమయంలో బయటి నుంచి ఎవరూ వెళ్లని గ్రామాలకు వెళ్లాను. అక్కడి ప్రజలు ఎంతో ప్రేమతో, ఆవేదనతో తమ బాధలను నాతో పంచుకున్నారు. ఇప్పటికీ వాళ్ల ప్రేమాభిమానాలను మరిచిపోలేను.

2009 - 2010లో పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతస్థాయిలో జరిగింది. ఆ ప్రాజెక్టు వల్ల అక్కడి ప్రజలు ఏం నష్టపోతున్నారు? ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు? అన్నది బయటి ప్రపంచానికి తెలియాలని నావంతుగా ప్రయత్నించాను. గ్రామాల్లో పర్యటించి సుమారు మూడు వందల మందితో ఇంటర్వ్యూలు చేశాను. వాటి ఆధారంగా వ్యాసాలు రాశాను. అప్పట్లో కొంతమంది మిత్రులు ... ఈ విషయాలన్నింటితో ఒక పుస్తకం తెస్తే మంచిదని సలహా ఇచ్చారు. ప్రజలతో జరిపిన సంభాషణలు, ఇతర సమాచారం నా దగ్గర సిద్ధంగా ఉండడంతో- అవన్నీ కలిపి పుస్తకం రూపొందించాను. ఆకార్ పబ్లికేషన్స్ వాళ్లు ఆరు నెలల్లోనే బుక్ ప్రింట్ చేశారు. 'వెన్ గోదావరి కమ్స్ ..' పేరిట ఇంగ్లీషులో వచ్చిన ఆ పుస్తకాన్ని తెలుగులో 'గోదావరి వచ్చినప్పుడు.. ప్రజలు చెప్పిన నదీ చరిత్ర'గా టంకశాల అశోక్ అనువదించారు.

ప్రాంతాలు మారొచ్చు కానీ, ప్రజల బాధలు ఎక్కడైనా ఒకేలా ఉంటాయి. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేస్తున్న విధ్వంసం ప్రజలను ఆదరువు కోల్పోయేవారుగా మార్చేస్తోంది. నేనిప్పుడు హిమచల్ ప్రదేశ్‌లో ఉంటున్నాను. అక్కడి పాంగిడ్యామ్ ప్రాజెక్టు పరిధి బాధితుల ఇక్కట్లు కూడా పోలవరం నిర్వాసితుల మాదిరిగానే ఉన్నాయి. ఆ డ్యామ్ నిర్మించేటప్పుడు.. భూమి, ఆవాసం కోల్పోయిన ప్రజలకు నష్టపరిహారం ఇవ్వలేదు. దీంతో వారు ఇప్పటికీ పరిహారం కోసం అర్జీలు పెట్టుకుంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి! కోల్పోయిన వారి పట్ల మన ప్రభుత్వాల శ్రద్ధ ఇలా ఉండడం దారుణం. రాష్ట్రాలు వేరైనా.. బాధితులందరిదీ ఒకటే కథ, వ్యథ!

హిమాచల్‌ప్రదేశ్‌లో నాలుగు లేన్ల రోడ్ల కోసం ఊళ్లకి ఊళ్లు ఖాళీ చేయించారు. పెద్ద పెద్ద రోడ్లు, ఫ్లైవోవర్లూ నిర్మించారు. ఇవన్నీ ఎవరి కోసం? టూరిస్టుల కోసం. 'ఓహో .. ఎంత బాగున్నాయి' అని అనుకోవడం కోసం. నిజానికి కొన్నేళ్ల క్రితం ఆ ప్రాంతంలో కొద్ది భూమిలో సాగు చేసుకొని బతికిన కుటుంబాలు ఇప్పుడు నిర్వాసితమై, ఆదరవు కోల్పోయారు. 'డబ్బులు ఎంత వచ్చినా కొన్నాళ్లకు ఖర్చయిపోతాయి. అదే భూమి ఉంటే ఎన్ని తరాలకైనా ఇంత తిండి పెడుతుంది' అని ఒక నిర్వాసిత మహిళ చెప్పిన మాట నాకింకా గుర్తుంది. ప్రభుత్వాలకు ఆ విషయం ఎందుకు అర్థం కాదో మరి!

ఆ ప్రాంతంలో కొండల్ని మిషన్లతో పగలగొట్టి ఆ స్థానంలో రోడ్లు వేస్తున్నారు. నదుల్ని ప్రకృతిసిద్ధంగా పారనీయకుండా ఎక్కడికక్కడ వాటిపై ప్రాజెక్టులు కడుతున్నారు. నదుల్ని, నదుల సహజ మార్గాలను కుదిస్తున్నారు. ఇలాంటి అనాలోచిత చర్యల వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయి.

ప్రాజెక్టుల వల్ల లాభం, నష్టం రెండూ ఉంటాయి. అయితే, దేని పాలు ఎక్కువ అనేది చూడాలి. విచ్చలవిడిగా పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతూ అభివృద్ధి అని చెప్పటం సరికాదు. ప్రాజెక్టుల వల్ల స్థానిక ప్రజలు ఏం కోల్పోయారో.. వారినే అడిగితే మనకు తెలుస్తుంది. వారి నుంచి భూమి తీసుకుంటారు. తిరిగి భూమిని ఇవ్వరు. ఇళ్ల స్థానంలో ఇళ్లు కట్టి ఇవ్వరు. పరిహారం ఇచ్చినా కొద్ది మొత్తంలోనే ముట్టజెబుతారు. ఆదివాసీల పట్ల మరీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం సేకరించిన భూమిలో రైతులకు మళ్లీ కొంత వాటా దక్కుతుంది. అభివృద్ధిలో లబ్ధి కొంత వారికీ వర్తిస్తుంది. కానీ, పోలవరం నిర్వాసితుల వ్యథ వేరు. వారు అన్నీ కోల్పోతారు. కానీ, సరైన పునరావాసం కల్పించటానికి కూడా పాలకులు సరైన చర్యలు తీసుకోవటం లేదు. ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన శ్వేతపత్రంలో నిర్వాసితుల ప్రస్తావన లేనే లేదు. పాలకులకు ఆదివాసులు, దళితులు అంటే చిన్నచూపు అని దీనినిబట్టి అర్థమవుతుంది.

పెద్ద పెద్ద ప్రాజెక్టుల వల్ల పర్యావరణానికి పెద్దఎత్తున నష్టం కలుగుతుంది. భూమ్మీద మనుషులు ఉండడానికి ఎంత హక్కు ఉందో.. పక్షులకు, జంతువులకు చెట్లకు, నదులకు, కొండలకు అన్నింటికీ స్థానం ఉంది. వాటిని అభివృద్ధి పేరిట విధ్వంసం చేస్తే.. ప్రకృతి ప్రకోపాలకు గురికావాల్సి ఉంటుంది. మనకు ఏది ఎంత అవసరమో అంతవరకే తీసుకోవాలి. అత్యాశకు పోకూడదు. భవిష్యత్ తరాల కోసం మనం వనరుల్ని కాపాడుకోవాలి. ఈ స్పృహతో మన దేశంలో పర్యావరణ ఉద్యమాలు ఇంకా రావాలి. పాలకుల అభివృద్ధి నమూనాలోనే విధ్వంసం ఉంది. అది పోవాలి!"

సంభాషణ : సరికొండ భవాని

ఆగస్టు 15 విడుదలకు పోటాపోటీ

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదలయ్యే సినిమాల సంఖ్య పెరుగుతోంది. తొలుత ఇదే తేదీన అల్లు అర్జున్- సుకుమార్ 'పుష్ప 2 ది రూల్' సినిమా విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే రీ షూట్స్ కారణంగా ఈ సినిమా డిసెంబర్ 6కి వాయిదా పడింది. దీంతో చిన్న, మీడియం రేంజ్ బడ్జెట్ సినిమాలు ఆగస్టు విడుదలకు పోటీ పడుతున్నాయి. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటిస్తున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్'. 2019లో ఇచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' మూవీకి ఇది సీక్వెల్. సంజయ్‌దత్ విలన్‌గా నటిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' మూవీ ఆగస్టు 15న విడుదల కానుంది. అలాగే నివేదా థామస్, ప్రియదర్శి ముఖ్యపాత్రల్లో నటిస్తున్న '35 ఇది చిన్న కథ కాదు' మూవీ కూడా అదే తేదీన విడుదల అవుతోంది. 'మ్యాడ్' సినిమాతో తెరంగ్రేటం చేసిన ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్ హీరోగా వస్తున్న రెండో సినిమా 'ఆయ్' కూడా అదే రోజున విడుదల అవుతోంది. తాజాగా ఈ లిస్టులోకి 'మిస్టర్ బచ్చన్' మూవీ కూడా వచ్చి చేరింది. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రవితేజ హీరోగా నటిస్తున్న సినిమా రూపుదిద్దుకుంది. బాక్సాఫీసు వద్ద రామ్, రవితేజ ఇద్దరూ పోటీపడటం ఇది రెండోసారి. 2021లో రామ్ పోతినేని 'రెడ్' మూవీ, రవితేజ 'క్రాక్' మూవీ కూడా సంక్రాంతికే విడుదలై హిట్టుగానూ బ్లాక్ బస్టర్‌గా నిలిచాయి. కోలీవుడ్‌లో విక్రమ్ హీరోగా తెరకెక్కిన 'తంగలాన్' మూవీ కూడా ఆగస్టు 15నే విడుదలవుతోంది. మాళవిక మోహనన్ ముఖ్యపాత్రలో నటించారు. ఆగస్టు 15న ఇండిపెండెన్స్ డే సెలవు రోజు. ఆ తర్వాత శుక్ర, శని, ఆదివారాలు. సోమవారం రాఖీ పండుగ కావటంతో నిర్మాతలు సినిమాల విడుదలకు మొగ్గుచూపుతున్నారు.

ప్రమోషన్స్‌లో 'రాయన్'

కోలీవుడ్ హీరో ధనుశ్ హీరోగా నటించిన చిత్రం 'రాయన్'. ఆయన హీరోగా నటించిన 50 చిత్రమిది. ఈ సినిమాకు ఆయనే దర్శకత్వం వహించారు. ఈనెల 26న విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ను చిత్రబృందం చేపట్టింది. హైదరాబాద్‌లో నిర్వహించిన 'రాయన్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో ధనుశ్, మరో హీరో సందీప్ కిషన్ మాట్లాడారు. ధనుశ్ మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి మల్టీస్టారర్ చేయాలనివుందన్నారు. దక్షిణాది చలనచిత్ర పరిశ్రమలో ఎంతో ప్రాచుర్యం పొందిన నటుడు ధనుష్ అని సందీప్‌కిషన్ కొనియాడారు. ఎస్‌జె సూర్య, ప్రకాష్‌రాజ్, సెల్వ రాఘవన్, కాళిదాస్, జయరామ్, దసరా విజయన్, అపర్ణ బాలమురళీ, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు. సన్ పిక్చర్స్ పతాకంపై నిర్మిస్తున్న ఈ సినిమాకు ఎఆర్ రెహమాన్ సంగీతాన్ని అందించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చిత్రబృందం అంతా హాజరయ్యింది.

నవంబరులో తెలుగు సినీ తారల క్రికెట్ మ్యాచ్

తెలుగు సినీ సెలబ్రిటీస్ త్వరలో క్రికెట్ మ్యాచ్ ఆడబోతున్నారు. టిసిఏ నిర్వహిస్తున్న ఈ సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్ సీజన్ 2ని నవంబర్‌లో జరగనుంది. 'ద రాయల్ చిల్డ్రన్స్ హాస్పిటల్ మెల్బోర్న్'కి చారిటీ కోసం ఈ క్రికెట్ మ్యాచ్ ఆడుతున్నారు. ఈ సందర్భంగా పోస్టర్ లాంచ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ పోస్టర్ లాంచ్ కార్యక్రమంలో ఆర్గనైజర్ సాయి, శ్రీకాంత్, తరుణ్, అశ్విన్ బాబు, సుశాంత్, ఆది సాయికుమార్, సామ్రాట్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్, ఆర్టిస్ట్ భూపాల్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ 'టి సి ఏ 2006లో స్థాపించారు. చాలా దేశాల్లో క్రికెట్ మ్యాచ్లు జరిగాయి. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో సీజన్ 1 ఆడాము. ఆర్గనైజర్ సాయి ఒక చారిటీ కోసం ఈ క్రికెట్ కార్నివాల్‌ని నిర్వహిస్తున్నారు. నవంబర్ 15, 16 జరిగే ఈ ఈవెంట్ సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. తరుణ్ మాట్లాడుతూ 'ఇప్పటివరకు ఆడిన ఏ చారిటీ మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ప్రతి మ్యాచ్ గెలుస్తూనే ఉన్నాం. నవంబర్‌లో జరిగే ఈవెంట్‌కి సెప్టెంబర్‌లో కర్టెన్ రైజర్ కార్యక్రమం ఉంటుంది' అని తెలిపారు.



ఆహాలో 'బాలు గాని టాకీస్'

ఓటీటీ వేదిక ఆహాలో తాజాగా 'బాలు గాని టాకీస్' సినిమా విడుదలవుతోంది. ఈ సినిమాకి విశ్వనాథన్ ప్రతాప్ దర్శకత్వం వహిస్తున్నారు. శివ రామ చంద్రవరపు, శరణ్య శర్మ హీరో హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే ఈ చిత్రంలో హీరో పేరు బాలు అని. అతడికి థియేటర్ ఉన్నట్లు అలాగే బాలకృష్ణకు వీరాభిమాని అని తెలుస్తోంది. ఈ సినిమాను శ్రీనిధి సాగర్, పి రూపక్ ప్రణవ్ తేజ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రఘు కుంచె, సుధాకర్ రెడ్డి, వంశీ నెక్కంటి, సురేష్ పూజారి, శేఖర్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

సరికొత్తగా 'ఆపరేషన్ రావణ్' : వెంకటసత్య

'మన ఆలోచనలే మన శత్రువులు అనేది పురాణాల్లోనే ఉంది. సాధారణంగా సినిమాల్లో విలన్స్ భూ ఆక్రమణలు, డ్రగ్స్ అమ్మకం వంటి తప్పుడు పనులు, దౌర్జన్యం చేస్తుంటారు. ఇవన్నీ ఆ విలన్స్ యొక్క యాక్టివిటీస్. కానీ మేము ఆ పనులకు కారణమైన ఆలోచనలను విజువల్‌గా చూపిస్తున్నాం. ఒక మనిషి తప్పు చేసినా, ఒప్పు చేసినా దానికి ఆ ఆలోచనే కారణం. మనం ఏ పనిచేసినా ఆ పనికి ముందు ఆలోచనల్లో సంఘర్షణ జరుగుతుంది. చేద్దామా? వద్దా? అనేది. అలాంటి ఆలోచనలకు తెర రూపమివ్వాలనే ప్రయత్నంలో భాగంగా ఈ సినిమా రూపొందించాను. రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న సినిమా 'ఆపరేషన్ రావణ్'. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ బాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ నెల 26న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆయన చిత్రం విశేషాలను వివరించారు.

అగ్రస్థానంపై హర్మన్‌ప్రీత్ సేన చూపు

- **నేడు నేపాల్ మహిళలతో చివరి లీగ్ మ్యాచ్**
- **రాత్రి 7.00గం॥లకు**

దంబుల్లా(శ్రీలంక): ఆసియాకప్ మహిళల క్రికెట్‌లో భారతజట్టు గ్రూప్ లీగ్‌లో చివరి మ్యాచ్‌కు సిద్ధమైంది. పాకిస్తాన్, యుఎఇలపై నెగ్గిన హర్మన్‌ప్రీత సేన.. మంగళవారం నేపాల్‌తో చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లోనూ భారత్ గెలిస్తే గ్రూప్-ఎలో టాప్ బెర్త్ ఖాయం కానుంది. మరోవైపు ఇదే గ్రూప్‌లో ఉన్న పాకిస్తాన్, నేపాల్ జట్లు కూడా ఒక్కో మ్యాచ్‌లో గెలిచి 2వ స్థానంపై కన్నేశాయి. పాకిస్తాన్ జట్టు భారత్ చేతిలో ఓడినా.. నేపాల్‌పై గెలిచి సెమీస్ బెర్త్ రేసులో ఉంది. ఆసియాకప్‌లో భారత మహిళల జట్టుకు తిరుగులేదు. ఈ టైటిల్‌ను ఏకంగా ఏడుసార్లు చేజిక్కించుకొని ఒకసారి రన్నరప్‌తో సరిపుచ్చు కుంది. ఈసారి ఆడిన రెండు మ్యాచుల్లోనూ హర్మన్‌ప్రీత్ సేన అద్భుత విజయాలతో ఆకట్టుకుంది. గ్రూప్-ఎలోనే నేడు పాకిస్తాన్-యుఎఇ జట్ల మధ్య చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది.

సెమీస్‌కు శ్రీలంక, బంగ్లాదేశ్

గ్రూప్-బి నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు సెమీస్‌కు చేరాయి. మలేషియా మహిళలతో సోమవారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు 114 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత శ్రీలంక మహిళల 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 184పరుగులు చేయగా.. ఛేదనలో మలేషియా మహిళల 19.5 ఓవర్లలో 40పరుగులకే పరిమితమయ్యారు. దీంతో గ్రూప్-బిలో శ్రీలంక జట్టు 4పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది. మరో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు ఏడు వికెట్ల తేడాతో థాయ్‌లాండ్ మహిళలను చిత్తుచేశారు. థాయ్‌లాండ్ 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 96 పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని బంగ్లాదేశ్ జట్టు 17.3ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 100పరుగులు చేసి గెలిచింది.

జట్లు(అంచనా)..

ఇండియా: హర్మన్‌ప్రీత్(కెప్టెన్), హేమలత, రోడ్రిగ్స్, మంధాన, షెఫాలీ, దీప్తి, రీచా ఘోష్(వికెట్ కీపర్), మేఘ్నా సింగ్, పూజ వస్త్రాకర్, రేణుక, సజన.

నేపాల్: ఇందు బర్మా(కెప్టెన్), డోలీ, ఖడ్కీ, జోషీ, రాజిమతి, రుబినా, కాజల్(వికెట్ కీపర్), కబిత, కృతిక, షబ్నమ్. రోమా.

ఛార్లీ రికార్డు బౌలింగ్

డుండీ(స్కాట్లాండ్): ఐసిసి వన్డే ప్రపంచకప్ క్రికెట్ లీగ్‌లో స్కాట్లాండ్ బౌలర్ ఛార్లీ కాసెల్ రికార్డు బౌలింగ్ నమోదు చేశాడు. ఒమన్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఛార్లీ కాసెల్(7/21) అరంగేట్రం వన్డేలోనే దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబడా రికార్డును బ్రేక్ చేశాడు. అరంగేట్రం వన్డేలోనే తొలి బంతికే తొలి వికెట్ కూల్చిన బౌలర్‌గానూ రికార్డుపుటల్లోకెక్కాడు. 2015లో బంగ్లాదేశ్‌పై దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబడా(6/16) అరంగేట్రం వన్డేలో ఈ రికార్డు నెలకొల్పగా తాజాగా ఆ రికార్డును ఛార్లీ బ్రద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఒమన్ జట్టు 21.4ఓవర్లలో 91పరుగులకే ఆలౌట్ కాగా.. స్కాట్లాండ్ జట్టు 17.2ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

టి20 ప్రపంచకప్ నష్టంపై త్రిసభ్య కమిటీ : ఐసిసి

దుబాయ్: అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్ నిర్వహణతో అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) అదనంగా రూ.100కోట్ల నష్టం వాటిల్లింది. దీంతో ఐసిసి అదనపు ఖర్చుపై సమీక్ష కోసం త్రిసభ్య కమిటీని సోమవారం ఏర్పాటు చేసింది. న్యూజిలాండ్ మాజీ ఆటగాడు రోజర్ ట్వోసే, కామెంటేటర్ లాసన్ నాయుడు, ఐసిసి ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఖవాజాలతో కూడిన కమిటీని ఐసిసి నియమించింది. ఈ కమిటీ వరల్డ్ కప్ మ్యాచ్‌ల నిర్వహణ, టికెట్ల అమ్మకాలు, టోర్నీ జరపడంలో అవకతవకలు వంటి విషయాలపై అధ్యయనం చేయనుంది.

హ్యాట్రిక్ పతకంపై సింధు గురి

- **26నుంచి పారిస్ ఒలింపిక్స్**

PARIS 2024

పారిస్ ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ విభాగంలో పివి సింధుపైనే ఆశలు నెలకొన్నాయి. వరుసగా మూడో ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న సింధు.. హ్యాట్రిక్ పతకంపై గురి పెట్టింది. 2016 రియో ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన సింధు.. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం కైవసం చేసుకుంది. ఈ క్రమంలో 2024 పారిస్ ఒలింపిక్స్‌లో పతకం సాధిస్తే.. మూడు ఒలింపిక్స్‌లోనూ పతకాలు సాధించిన తొలి షట్లర్‌గా రికార్డు పుటల్లోకెక్కనుంది. జులై 27నుంచి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఏడాదిగా ఫామ్‌లేమితో బాధపడుతున్న సింధు కీలక ఒలింపిక్స్‌లో పతకంతో మళ్లీ పూర్వ వైభవాన్ని సాధించాలని ఆశిస్తోంది. అలాగే మహిళల డబుల్స్‌లో తానీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప, పురుషుల డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జోడీలతోపాటు పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ ఒలింపిక్స్ బరిలో ఉన్న సంగతి తెలిసిందే.

టిటిలో మనికపైనే ఆశలు

పారిస్ ఒలింపిక్స్ టేబుల్ టెన్నిస్(టిటి) జట్టులో మనిక బత్రా కీలకపాత్ర పోషించనుంది. టోక్యో ఒలింపిక్స్ వ్యక్తిగత విభాగంలో పతకం సాధించలేకపోయిన బత్రా.. ఈసారి టీం జట్టులో చోటు దక్కించుకుంది. ఈ ఏడాది మేలో జరిగిన డబ్ల్యుటిటి సౌదీ స్మాష్‌లో ప్రపంచ 2వ ర్యాంకర్, చైనాకు చెందిన వాంగ్ మన్యును, జర్మనీకి చెందిన ప్రపంచ 14వ ర్యాంకర్ నినా మిట్టెల్‌హామ్‌లను ఓడించి భారత టిటి జట్టు క్వార్టర్‌ఫైనల్‌కు చేరడంలో కీలకపాత్ర పోషించింది. సోమవారం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో చేసిన తప్పిదాన్ని సరిచేసుకుంటానని, జట్టు పతకం సాధించేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని వెల్లడించింది. గత ఒలింపిక్స్‌లో ప్రతి గేమ్‌ను సీరియస్‌గా తీసుకోని కారణంగా పతకాన్ని చేజార్చుకున్నట్లు, ఆ ఒలింపిక్స్ ప్రదర్శన నుండి గుణపాఠం నేర్చుకున్నానని, ఆ తప్పులను పునరావృతం చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. ఈ ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే తన ముందున్న లక్ష్యమని పేర్కొంది. వరుసగా రెండో ఒలింపిక్స్‌లో పాల్గొంటున్న మనిక... భారత టిటి జట్టులో కీలకం కానుంది. భారత టిటి జట్టు 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంలో కీలకపాత్ర పోషించింది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో బత్రాతోపాటు శరత్ కమల్, శ్రీజ ఆకుల, సాథియాన్ తదితరులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

-స్పోర్ట్స్ డెస్క్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68